ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 05 జూలై 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 107 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## తెలంగాణ నిఘా విభాగాలకు నిధులు కేటాయించండి

కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు రేవంత్ వినతి




## బొగ్గు బ్లాకులు సింగరేణికే

# కేటాయించాలి

-హైదరాబాద్‌కు ఐటీఐఆర్‌ను పునరుద్ధరించాలి..
-తెలంగాణకు 25లక్షల ఇళ్లు మంజూరు చేయండి..
-రక్షణ శాఖ భూములు 2,450 ఎకరాలు కేటాయించండి..
-విభజన చట్టంలో పేర్కొన్న అంశాలను నెరవేర్చాలి..
-ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

ఢిల్లీ: సింగరేణి పరిధిలోని బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలని, ప్రస్తుతం వేలంలో పెట్టిన శ్రావణపల్లి బొగ్గు బ్లాక్‌ను వేలం జాబితా నుంచి తొలగించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ రంగంలో ఉన్న సింగరేణి కాలరీస్ కంపెనీ (ఎస్‌సీసీఎల్)లో తెలంగాణ ప్రభుత్వానికి 51శాతం, కేంద్ర ప్రభుత్వానికి





41శాతం వాటాలున్నట్లు ప్రధానమంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. గనులు, ఖనిజాభివృద్ధి నియంత్రణ చట్టంలోని (ఎంఎండీఆర్) సెక్షన్ 11ఏ/17 (ఏ) (2) ప్రకారం వేలం జాబితా నుంచి శ్రావణపల్లి గనిని తొలగించాలని, అదే సెక్షన్ ప్రకారం గోదావరి లోయ బొగ్గు నిల్వల క్షేత్రం పరిధిలోని కోయగూడెం, సత్తుపల్లి బ్లాక్ 3 గనులనూ సింగరేణికే కేటాయించాలని ప్రధానమంత్రి మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. రాష్ట్రంలోని విద్యుదుత్పత్తి కేంద్రాల అవసరాలు తీర్చేందుకు ఈ గనుల కేటాయింపు కీలకమైనందున, సింగరేణికే వాటిని కేటాయించాలని ప్రధానమంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

## ఫ్రీ బస్సు వల్ల రూ.2500

# కోట్ల నష్టం

టీజీఎస్ ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీ.శ్రీనివాస్ రావు



**హైదరాబాద్, జులై 4 (అక్షరం న్యూస్)**
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండో రోజే.. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వల్ల ఆర్టీసీ బస్సుల్లో ఆక్యుపెన్సీ 100 శాతానికి పెరిగిందని.. రికార్డు స్థాయిలో రోజుకు 20 లక్షల మంది ప్రయాణికులు ఆర్టీసీ ద్వారా ప్రయాణాలు సాగిస్తున్నట్టుగా చెప్తున్నారు. కాగా.. ఇందులో 70 శాతం మంది మహిళలే కావటం గమనార్హం.
అయితే, ఈ పథకంపై టీజీఎస్ ఆర్టీసీ డిపార్ట్ మెంట్‌కు చెందిన వాళ్లే విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ పథకం వల్ల 6 నెలల్లో సంస్థకు 2500 కోట్లు

## గెలుపోటములకు అతీతంగా కృషి కొనసాగించడమే

# మన కర్తవ్యం

మాజీ సీఎం కేసీఆర్



**హైదరాబాద్, జులై 4 (అక్షరం న్యూస్)**
ఖమ్మం, మహబూబాబాద్, వేములవాడ, నర్సాపూర్, ఇబ్రహీంపట్నం తదితర ప్రాంతాల నుంచి తనను కలిసేందుకు వచ్చిన నాయకులు, కార్యకర్తలతో ఎర్రవెల్లిలోని వ్యవసాయక్షేత్రంలో కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అన్నివర్గాలను కడుపులోపెట్టుకొని తెలంగాణను సకలం బాగుచేస్తున్న కేసీఆర్ పాలన పోతదనుకోలేదని, జరిగిన పొరపాటుకు తెలంగాణ సమాజం బాధపడుతున్నదని కార్యకర్తలు, అభిమానులు పేర్కొన్నారు. తిరిగి కేసీఆర్ ముఖమంత్రి కావాలని, జై సీఎం.. జై కేసీఆర్.. జై తెలంగాణ నినాదాలతో తమ మద్దతు ప్రకటించారు. అనంతరం కేసీఆర్ మాట్లాడుతూ 'అబ్‌కీ బార్ కిసాన్ సర్కార్' నినాదంతో దేశంలో

## బ్రిటన్‌లో సార్వత్రిక ఎన్నికల పోలింగ్.

### తేలనున్న సునాక్ భవితవ్యం

బ్రిటన్ లో సార్వత్రిక ఎన్నికల సమరం మొదలైంది. ఈరోజు (జూలై 4న) ప్రధాని పదవి కోసం ఓటింగ్ జరుగుతోంది.
దేశవ్యాప్తంగా మొత్తం 650 ఎంపీ స్థానాలకు ఎన్నికలు జరగుతున్నాయి. ఏ పార్టీ అయినా మెజారిటీ సాధించాలంటే 326 సీట్లు అవసరం ఉంటుంది. ఈ ఎన్నికల్లో రిషి సునాక్ నేతృత్వంలోని అధికార కన్జర్వేటివ్ పార్టీ , కెయిర్ స్టార్మర్ ఆధ్వర్యంలోని లేబర్ పార్టీ మధ్య ప్రధాన పోటీ నెలకొంది. మొత్తం 46.5 మిలియన్ల మంది ఓటర్లు






రాజ్యసభ సభ్యత్వానికి కేశవరావు

## రాజీనామా



**హైదరాబాద్, జులై 4 (అక్షరం న్యూస్)**
రాజ్యసభ సభ్యత్వానికి కే కేశవరావు గురువారం రాజీనామా సమర్పించారు. ఈ మేరకు ఆయన రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్‌కు రాజీనామా అందజేశారు. బీఆర్ఎస్ పార్టీ ఆయనను రాజ్యసభకు పంపిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమయంలో బుధవారం కేకే కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## కెకె రాజీనామాను స్వాగతించిన కేటీఆర్

### ఎమ్మెల్యేల సంగతేంటి అని ప్రశ్న

**హైదరాబాద్, జులై 4 (అక్షరం న్యూస్)**
తమ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన కే కేశవరావు తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయడాన్ని స్వాగతిస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అయితే బీఆర్ఎస్ టిక్కెట్‌పై పోటీ చేసి కాంగ్రెస్‌లో చేరిన పలువురు ఎమ్మెల్యేల సంగతి ఏమిటి? అని ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.
గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ టిక్కెట్‌పై గెలిచిన దాదాపు అరడజను మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించారన్నారు. కేకే రాజీనామా చేయడం స్వాగతించదగ్గదేనని మరి ఎమ్మెల్యేల



## తొలిసారి ఫోన్ ట్యాపింగ్ కేసుపై స్పందించిన తెలంగాణ సర్కార్..



విస్తరణ దిశగా సింగరేణి

## అడుగులు

రాజస్థాన్‌లో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రయత్నాలు..



# బొగ్గు బ్లాకులు సింగరేణికే కేటాయించాలి



ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆయన నివాసంలో గురువారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిశారు. బొగ్గు గనుల కేటాయింపు, ఐటీఐఆర్ పునరుద్ధరణ, రక్షణ భూముల కేటాయింపు, రాష్ట్ర పునర్విభజన చట్టంలోని అంశాలపై ప్రధానమంత్రితో ముఖ్యమంత్రి చర్చించారు. ప్రధానమంత్రి నివాసానికి మధ్యాహ్నం 12.30 గంటలకు చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుమారు గంటసేపు రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై ప్రధానమంత్రితో చర్చించారు. ప్రధానమంత్రితో ముఖ్యమంత్రి భేటీలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొన్నారు.

2010 సంవత్సరంలో నాటి యూపీఏ ప్రభుత్వం హైదరాబాద్, బెంగళూరు నగరాలకు సమాచార సాంకేతిక పెట్టుబడుల ప్రాంతం (ఐటీఐఆర్) మంజూరు చేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఐటీ రంగంలో నూతన కంపెనీలు, డెవలపర్లను ప్రోత్సహించేందుకు వీలుగా తెలంగాణ ప్రభుత్వం 3 క్లస్టర్లలో అందుకు అవసరమైన భూమిని గుర్తించిందన్నారు. 2014 తర్వాత ఐటీఐఆర్ ముందుకు సాగలేదని, హైదరాబాద్‌కు ఐటీఐఆర్ పునరుద్ధరించాలని పీఎంను సీఎం కోరారు.

కోచ్ ఫ్యాక్టరీ

ప్రతి రాష్ట్రంలో ఒక ఐఐఎం స్థాపించాలని కేంద్ర ప్రభుత్వం విధాన నిర్ణయంగా తీసుకున్నా ఇప్పటివరకు తెలంగాణకు ఐఐఎం మంజూరు కాలేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దృష్టికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. వెంటనే హైదరాబాద్‌లో ఐఐఎం మంజూరు చేయాలని, ఇందుకోసం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ క్యాంపస్‌లో సరిపడా భూమి అందుబాటులో ఉందని తెలిపారు. సెంట్రల్ యూనివర్సిటీలో కాకుండా మరెక్కడైనా ఐఐఎం ఏర్పాటు చేస్తామన్నా ప్రత్యామ్నాయంగా భూ కేటాయింపునకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్ర పునర్విభజన సమయంలో కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీకి కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయాన్ని ప్రధానమంత్రి మోదీకి ముఖ్యమంత్రి గుర్తు చేశారు. కోచ్ తయారీ కేంద్రానికి బదులు కాజీపేటలో పీరియాడికల్ ఓవరోలింగ్ వర్క్ షాప్ ఏర్పాటు చేస్తున్నట్లు 2023 జులైలో రైల్వే మంత్రిత్వ శాఖ ప్రకటించిందని తెలిపారు. దేశంలోని ఇతర ప్రాంతాలకు కోచ్ ఫ్యాక్టరీలు మంజూరు చేసిన రైల్వే శాఖ కాజీపేటలో మాత్రం రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం సాధ్యం కాదని ప్రకటించడం సరికాదన్నారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ మంజూరు చేయాలని ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేశారు.

# గెలుపోటములకు అతీతంగా కృషి కొనసాగించడమే మన కర్తవ్యం

రైతు రాజ్యం తెచ్చుకోవాలని బీఆర్ఎస్‌తో కలిసి అడుగులేస్తూ ముందుకు కదిలిన మహారాష్ట్ర తదితర రాష్ట్రాల ప్రజలు మొన్నటి తెలంగాణ ఎన్నికల ఫలితాలతో తీవ్ర ఆవేదన చెందారన్నారు. కేసీఆర్ పాలన లేకపోవడంతో తెలంగాణ రైతుల కంటే మహారాష్ట్రతోపాటు దేశ రైతాంగమే తీవ్రంగా నష్టపోయిందని ఇటీవల తనను కలిసిన మహారాష్ట్ర నేతలు అన్నారని చెప్పారు.

తెలంగాణలో బీఆర్ఎస్ ఓటమితో రైతు రాజ్యాన్ని అందించగల దమ్మున్న కేసీఆర్ దార్శనిక నాయకత్వాన్ని దేశం కోల్పోయిందని వారు బాధపడ్డారని తెలిపారు. నల్ల చట్టాలను తెచ్చి తమ జీవితాలను, తాము నమ్ముకున్న వ్యవసాయ రంగాన్ని ఆగం చేయాలని చూసిన గత బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఢిల్లీ వీధుల్లో దేశ రైతాంగం శాంతియుత పోరాటం చేసిన సంగతిని కేసీఆర్ గుర్తుచేశారు. రైతుల మీద లాఠీఛార్జీ, కాల్పులు జరిపి 700 మంది రైతుల మరణానికి నాటి బీజేపీ సర్కార్ కారణమైందన్నారు.

**అధైర్యపడొద్దు..**

దేశ రైతాంగ బాధలను తీర్చేందుకు నడుం కట్టిన బీఆర్ఎస్ కిసాన్ సర్కార్ నినాదంతో మహారాష్ట్ర నుంచి ఒక లైన్ తీసుకొని ముందుకు సాగిందని కేసీఆర్ వివరించారు. ఈ క్రమంలో మహారాష్ట్ర ప్రజల నుంచి అపూర్వస్పందన కానవచ్చిందన్నారు. తెలంగాణతో పాటు దేశ రైతాంగ ప్రగతికోసం బయలుదేరిన నేపథ్యంలో తెలంగాణ ప్రజల నిర్ణయం ఇతర రాష్ట్రాల రైతాంగాన్ని నిరుత్సాహపరిచిందని తెలిపారు. అయినా, ఏమాత్రం అధైర్యపడొద్దని కార్యకర్తలకు కేసీఆర్ భరోసా ఇచ్చారు.

ప్రజాస్వామ్యంలో ప్రజలదే అంతిమ నిర్ణయమని స్పష్టం చేశారు. 'ప్రజాస్వామ్యంలో అధికారం శాశ్వతం కాదు. ప్రతిపక్ష పాత్ర కూడా శాశ్వతం కాదు. మనకు ప్రజాతీర్పే శిరోధార్యం. వారు ఎలాంటి పాత్రను అప్పగిస్తే దాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తించాలి. అధికారం కోల్పోయామని బాధపడడం సరియైన రాజకీయ నాయకుని లక్షణం కాదు. ప్రజాసంక్షేమం కోసం కొనసాగే నిరంతర ప్రక్రియనే రాజకీయం. దానికి గెలుపు ఓటములతో సంబంధం ఉండదు. ప్రజల్లో కలిసివుంటూ వారి సమస్యలమీద నిరంతరం పోరాడుతూ వారి అభిమానాన్ని సాధించాలి' అని కేసీఆర్ పునరుద్ఘటించారు.

రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే



గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగించిన సాగు, తాగునీరు, నిరంతర విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్, సీఎంఆర్ఎఫ్ తదితర అనేక పథకాలను కూడా నేటి కాంగ్రెస్ కొనసాగించకపోవడంతో తెలంగాణ సమాజం తీవ్రంగా నష్టపోతున్నదని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, తెలంగాణ సంపూర్ణ అభివృద్ధి సాధించడమే బీఆర్ఎస్ అంతిమలక్ష్యమని కేసీఆర్ స్పష్టం చేశారు.

### విస్తరణ దిశగా సింగరేణి

# అడుగులు

సింగరేణి సంస్థ వ్యాపార విస్తరణ దిశగా అడుగులు వేస్తున్నది. ఇందులో భాగంగా రాజస్థాన్‌లో సోలార్ పార్క్‌లో సంస్థ మెగా సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నది. ఇందుకోసం సంస్థ సీఎండీ ఎన్ బలరామ్ గురువారం రాజస్థాన్ రాజధాని జైపూర్ లో విద్యుత్ విభాగ ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఆయనతోపాటు డైరెక్టర్ (ఈ అండ్ ఎం) సత్యనారాయణ రావు, జీఎం (సోలార్) జానకీరామ్, చీఫ్ ఆఫ్ పవర్ విశ్వనాథరాజు ఉన్నారు. మొదట ఆయన రాజస్థాన్ రాష్ట్ర ఇంధన శాఖ అడిషనల్ చీఫ్ సెక్రటరీ, ట్రాన్స్‌కో సీఎండడీ అలోక్‌ను కలిశారు. సింగరేణి ఆధ్వర్యంలో ప్లాంట్ ఏర్పాటుకు ముందుకువస్తే రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు.

అనంతరం రాజస్థాన్ జెన్కో సీఎండీ దేవేంద్ర శ్రింగి, రాజస్థాన్ రెన్యువబుల్ ఎనర్జీ కార్పొరేషన్ లిమిటెడ్ ఎండీ నథ్‌మల్ డైడెల్, రాజస్థాన్ డిస్కమ్స్ చైర్మన్ భాను ప్రకాశ్ ఏటూరును కలిసి ప్లాంట్ ఏర్పాటు, పూర్తయిన తర్వాత విద్యుత్ కొనుగోలు తదితర అంశాలపై కూలంకశంగా చర్చించారు. సింగరేణి సంస్థ ఇప్పటికే 235 మెగావాట్ల సామర్థ్యం గల ప్లాంట్లను సింగరేణి వ్యాప్తంగా ఏర్పాటు చేసి విజయవంతంగా నిర్వహిస్తుందని, వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా తెలంగాణ రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడా సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలన్న యోచనతో ఉన్నట్లు సంస్థ చైర్మన్ బలరామ్ వివరించారు. రాజస్థాన్‌లోని సోలార్ పార్కులో మెగా ప్లాంట్ ఏర్పాటుకు గల అవకాశాలపై



చర్చించారు. సోలార్ పార్కులో సింగరేణి సోలార్ ప్లాంట్‌కు అనుకూలమైన స్థలాన్ని పరిశీలించిన తర్వాత పూర్తి ప్రతిపాదనలతో మరోసారి సమావేశం అవుతామని వివరించారు. రాజస్థాన్‌లో మెగా సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేస్తే సింగరేణి ఆర్థిక పరిపుష్టికి దోహదపడుతుందని బలరామ్ తెలిపారు.

# తొలిసారి ఫోన్ ట్యాపింగ్ కేసుపై స్పందించిన తెలంగాణ సర్కార్..

తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసుపై ఇన్నాళ్లూ మీడియాలో వార్తలు రావడం తప్ప ఏనాడూ పెదవి విప్పని తెలంగాణ ప్రభుత్వం తొలిసారి ఈ విషయంలో స్పందించింది. ఈ కేసులో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా దర్యాప్తు చేస్తున్నామని, తప్పించుకు తిరుగుతున్న నిందితులు సహా ఒక్కర్ని కూడా వదలబోమని హెచ్చరించింది. ప్రజాస్వామ్య వ్యవస్థ మూలాలను దెబ్బతీసేలా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని, దీని ప్రభావం సమాజంపై తీవ్రంగా ఉందని ఆవేదన వ్యక్తంచేసింది.

కేసు దర్యాప్తు విషయంలో ఎలాంటి పక్షపాతం లేకుండా చట్టానికి లోబడి, సీనియర్ పోలీసు అధికారులు సహా నేరంలో బాధ్యులైన ఏ ఒక్కరినీ విడిచిపెట్టే ప్రసక్తే లేదని తేల్చి చెప్పింది. ఇప్పటికే చార్జ్‌షీట్ దాఖలు చేశామని, వెలుగులోకి వస్తున్న కొత్త అంశాలపై ఆధారాలు సేకరించేందుకు, తదుపరి దర్యాప్తు కొనసాగించేందుకు ట్రయల్ కోర్టు అనుమతి తీసుకున్నట్టు ప్రభుత్వం తెలిపింది.




కాగా, ఈ కేసు తదుపరి విచారణ ఈనెల 23న జరగనుంది. ఈ కేసులో హైకోర్టులో కౌంటర్ దాఖలు చేసిన ప్రభుత్వం.. ఫోన్ ట్యాపింగ్ బాధితుల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు పొంగులేటి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, హైకోర్టు జడ్జి శరత్ తదితరుల పేర్లు ఉన్నట్టు పేర్కొంది. మరోవైపు, ఇదే కేసుపై కేంద్ర ప్రభుత్వం కూడా స్పందించింది. ఫోన్ ట్యాపింగ్ కేసుపై రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తు చేస్తోందని, వివరాలు పరిశీలించాక స్పందిస్తామని కేంద్రం కూడా అఫిడవిట్ దాఖలు చేసింది.

## ఫ్రీ బస్సు వల్ల రూ.2500

# కోట్ల నష్టం

నష్టం వాటిల్లిందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదంటూ టీజీఎస్ ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీ.శ్రీనివాస్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు.

హైదరాబాద్‌లో సుందరయ్య కళానిలయంలో ఫెడరేషన్ రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడిన శ్రీనివాస్ రావు% ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంతో సంస్థకు ఆరు నెలలుగా రోజుకు సుమారు రూ.15 కోట్ల చొప్పున నష్టం వాటిల్లుతోందన్నారు. ఈ ఫ్రీ బస్సు పథకం వల్ల ఆర్టీసీకి 6 నెలల్లో రూ.2,500 కోట్ల నష్టం వాటిల్లిందని ఆరోపించారు కాగా.. కాంగ్రెస్ ప్రభుత్వం టీజీఎస్‌ఆర్టీసీకి ఫ్రీ బస్సు పథకానికి సంబంధించిన డబ్బుల్లో ఒక్క రూపాయి ఇవ్వలేదని శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. అయితే.. బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణానికి సంబంధించి దాదాపు రూ. 2500 కోట్ల నిధులను సంస్థకు రేవంత్ రెడ్డి సర్కారు తక్షణం చెల్లించాలని టీజీఎస్ ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీ.శ్రీనివాస్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శ్రీనివాస్ రావు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి.

# బ్రిటన్‌లో సార్వత్రిక ఎన్నికల పోలింగ్.

ఈ ఎన్నికల్లో పాల్గొని తదుపరి ప్రధానిని ఎన్నుకోనున్నారు. ఈ ఎన్నికల కోసం 40 వేల పోలింగ్ బూత్‌లను అధికారులు ఏర్పాటు చేశారు. బ్రిటన్‌లోని స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 7 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఓటింగ్ కొనసాగనుంది.

గత 14 ఏళ్లుగా బ్రిటన్‌లో కన్జర్వేటివ్ పార్టీ అధికారంలో ఉంది. రెండేళ్ల క్రితం ఆ దేశ ప్రధానిగా భారత సంతతికి చెందిన రిషి సునాక్ బాధ్యతలు చేపట్టి చరిత్ర సృష్టించారు. అయితే, ప్రధానిగా సునాక్ తీసుకున్న నిర్ణయాలపై సొంత పార్టీ నేతల నుంచే విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని హోదాలో తొలిసారి ఎన్నికల బరిలో దిగుతున్న సునాక్‌కు ఈ ఎన్నికలు సవాల్‌గా మారాయి. ఈ ఎన్నికల్లో అధికార కన్జర్వేటివ్ పార్టీ కి ఓటమి ఖాయమంటూ అత్యధిక ఒపీనియన్ పోల్స్ అంచనా వేస్తున్నాయి. ఈ ఎన్నికల్లో విపక్ష లేబర్ పార్టీ మెరుగైన ఫలితాలు సాధిస్తుందని అంచనాలు వెలువడుతున్నాయి. కాగా, 2019లో జరిగిన బ్రిటన్ సార్వత్రిక ఎన్నికల్లో కన్జర్వేటివ్ పార్టీ ఘన విజయం సాధించింది. 365 సీట్లు గెలుచుకుంది. ప్రతిపక్ష లేబర్ పార్టీ 202 సీట్లకే పరిమితమైంది. ఇక ఈ ఎన్నికల్లో గెలుపెవరిదన్నది త్వరలోనే తేలిపోనుంది.

## కెకె రాజీనామాను స్వాగతించిన కేటీఆర్

సంగతి ఏమిటని ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని నిలబెడదామని రాహుల్ గాంధీ చెబుతున్నారని కానీ ఇలా రాజ్యాంగాన్ని నిలబెడతారా? అని నిలదీశారు.సార్వత్రిక ఎన్నికల సమయంలో ఫిరాయింపులకు అవకాశం లేకుండా పదో షెడ్యూల్‌ను సవరిస్తామని రాహుల్ గాంధీ, కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. మరి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించకుండా మీరు దేశానికి ఏం సందేశం ఇస్తున్నట్లు? ఈ దేశం మిమ్మల్ని ఎలా విశ్వసిస్తుంది? అని ప్రశ్నించారు. మీరు చెప్పినట్లుగా ఇది 'న్యాయ పత్రం' ఎలా అవుతుందో చెప్పాలన్నారు.

### రాజ్యసభ సభ్యత్వానికి కేశవరావు

# రాజీనామా

ఆయన పార్టీ మారడంతో రాజీనామా చేశారు. కేశవరావును బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాజ్యసభకు నామినేట్ చేశారు. 2020 సెప్టెంబర్‌లో కేకే రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణం చేశారు. మరో రెండేళ్ల పదవీకాలం ఉండగానే రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆయన గత ఏప్రిల్‌లో పార్టీ మారిన విషయం తెలిసిందే. నిన్న జాతీయ అధ్యక్షుడి సమక్షంలో పార్టీ చేరి.. తాజాగా రాజ్యసభకు రాజీనామా చేశారు.

## తెలంగాణ నిఘా విభాగాలకు నిధులు కేటాయించండి

ఢిల్లీ: రాష్ట్ర స్థాయి అత్యున్నత నిఘా విభాగాలైన తెలంగాణ యాంటీ నార్కొటిక్స్ బ్యూరో (టీజీ న్యాబ్), తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీ సీఎస్‌బీ) ఆధునీకరణకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర హోం శాఖ మంత్రిని ఆయన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం కలిశారు. సుమారు గంటపాటు కొనసాగిన భేటీలో వివిధ అంశాలను కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. భేటీలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. డ్రగ్స్ మరియు సైబర్ నేరాల నియంత్రణతో పాటు అరికట్టడానికి కావల్సిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరికరాల కొనుగోలు కోసం టీజీ న్యాబ్‌కు రూ.88 కోట్లు, టీజీ సీఎస్‌బీకి రూ.90 కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రి అమిత్ షాను ముఖ్యమంత్రి కోరారు. ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఐపీఎస్ క్యాడర్ సమీక్ష చేయడం తప్పనిసరని, తెలంగాణకు సంబంధించి 2016లో మొదటి సారి సమీక్ష నిర్వహించారని, నాటి నుంచి సమీక్ష చేయనుందున వెంటనే సమీక్ష చేయాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణకు 61 ఐపీఎస్ పోస్టులు కేటాయించారని, కొత్త రాష్ట్ర అవసరాలకు ఐపీఎస్‌లు సరిపోనందున, తెలంగాణకు అదనంగా మరో 29 ఐపీఎస్ పోస్టులు కేటాయించాలని విజప్తి చేశారు.

తెలంగాణ సరిహద్దు రాష్ట్రాలైన ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రల్లో వామపక్ష తీవ్రవాదానికి వ్యతిరేకంగా పెద్ద సంఖ్యలో సెక్యూరిటీ ఫోర్స్ క్యాంపులు ఏర్పాటు చేసిన విషయాన్ని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ఆదిలాబాద్, మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో కూడా ఇదే విధమైన క్యాంపులను ఏర్పాటు చేయడానికి అవకాశం ఉందన్నారు. వామపక్ష తీవ్రవాద ప్రభావిత జిల్లాలుగా గతంలో ఉండి తొలగించిన మూడు జిల్లాలను ఎస్ఆర్ఈ కింద (భద్రతాపరమైన వ్యయం, చెల్లింపులు) తిరిగి కొనసాగించాలని కోరారు. సరిహద్దు రాష్ట్రాలతో విశాలమైన సరిహద్దు ఉండటంతో తెలంగాణ భద్రతపైన మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందని కేంద్ర హోం శాఖ మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ రాష్ట్రంలో వామపక్ష తీవ్రవాదాన్ని అణిచి వేసేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కొండవాయి గ్రామం, ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆలుబాక గ్రామ పరిధిలో సీఆర్పీఎఫ్ జేటీఎఫ్ క్యాంపులు ఏర్పాటు చేయాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ, ఛత్తీస్ గఢ్ సరిహద్దుల్లోని కర్రె గుట్టల కొండల్లో ఉన్న అనుకూలతను ఆసరాగా చేసుకొని సీపీఐ మావోయిస్టు కమిటీ ఒక ప్రత్యేక దళాన్ని ఏర్పాటు చేసి తమ ప్రాబ్యల విస్తరణకు ప్రయత్నిస్తోందని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మావోయిస్టు ప్రత్యేక దళం కదలికల నియంత్రణతో పాటు నిర్మూలనకు జేటీఎఫ్ క్యాంపులు ఉపయోగపడతాయని తెలిపారు. ఎస్పీవోలకు చెల్లించాల్సిన నిధుల్లో కేంద్రం వాటా 60 శాతం నాలుగేళ్ల నుంచి పెండింగ్ లో ఉందని, ఆ మొత్తం రూ.18.31 కోట్లు విడుదల చేయాలని కోరారు. మావోయిస్టుల నియంత్రణ కోసం ఏర్పాటు చేసిన ఎస్పీవోల్లో మాజీ సైనికులు, మాజీ పోలీసులను మాత్రమే చేర్చుకోవాలనే నిబంధన సమాచారం చేరవేతకు ఇబ్బందిగా ఉందన్నారు. 1065 మందిని ఎస్పీవోల్లో చేర్చుకోవడానికి నిబంధనలు సడలించాలని కోరారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో మాజీ సైనికులు, మాజీ పోలీసులు అందుబాటులో లేరని కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు.

పునర్విభజన చట్టం

దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పునర్విభజన సమస్యల పరిష్కారానికి సహకరించాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. షెడ్యూల్ 9లోని (చట్టంలోని 53, 68, 71 సెక్షన్ల ప్రకారం) ప్రభుత్వ భవనాలు, కార్పొరేషన్ల పంపిణీ, షెడ్యూల్ పదిలోని సంస్థల వివాదం (చట్టంలోని 75 సెక్షన్ ప్రకారం) సామరస్యపూర్వకంగా పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. పునర్విభజన చట్టంలో ఎక్కడా ప్రస్తావించని ఆస్తులు,సంస్థలను ఆంధ్రప్రదేశ్ క్లెయిమ్ చేసుకుంటున్నందున, అందులో తెలంగాణకు న్యాయం జరిగేలా చొరవ చూపాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.

# బంద్ విజయవంతం

-ఎస్ ఎఫ్ ఐ - పిడి ఎస్ యు భద్రాచలం డివిజన్ కమిటీ.
-అసమర్థత ఎన్ టి ఏ ను రద్దు చేయాలి
-కేంద్ర విద్యా శాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలి
-ప్రధానమంత్రి బహిరంగంగా క్షమాపణలు చెప్పాలి
-నీట్, నెట్ అవకతవకలపై సుప్రీంకోర్టు జడ్జితో న్యాయ విచారణ జరిపించాలి.



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ జులై 4 /అక్షరం న్యూస్ :**
విద్యారంగ సమస్యల పరిష్కారానికై జరిగే జూలై 4వ తేదీన దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ కు పిలుపునివ్వడం జరిగింది అందులో భాగంగానే భద్రాచలం పట్టణంలో ఉన్న ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలు సంపూర్ణ బంద్ విజయవంతం జరిగింది వారు తెలియజేశారు.. ఈ సందర్భంగా, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు యస్ . భూపేందర్, పిడిఎస్యు డివిజన్ కార్యదర్శి శివప్రసాద్ విద్యాసంస్థల బంద్ నేపథ్యం గురించి మాట్లాడుతూ.. పీహెచ్డీ అడ్మిషన్ల కోసం ఇటీవల ఆమోదించిన తప్పనిసరి నెట్ స్కోర్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని ,ఇటీవల ఎన్ టి ఏ విడుదల చేసిన నెట్, నీట్ ఫలితాలపై అవకతవకలు జరిగాయని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఎన్ టి ఏ తక్షణమే రద్దు చేయాలని, నీటు, నెట్ అవకతవకలపై సుప్రీంకోర్టు జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని నీటి పరీక్ష తిరిగి నిర్వహించాలని, నీట్ పరీక్ష పేపర్ల లీక్ పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని, కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షల నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని. మెడికల్ సీట్ల భర్తీ ప్రవేశాలు రాష్ట్రాలకు వదిలేయాలని నీటి పరీక్ష అవకతవకలకు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని ప్రధానమంత్రి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని పెండింగ్లో ఉన్న 7000 కోట్ల రూపాయల స్కాలర్షిప్స్ ,ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని వారు కోరారు ,

**శ్రీ చైతన్య విద్యాసంస్థపై చర్యలు తీసుకోవాలి**

దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బందుకు వామపక్ష ,అఖిలపక్ష విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చిన సందర్భంలో భద్రాచలం పట్టణంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలు బందుకు సంపూర్ణ సహాయ సహకారాలు అందించినప్పటికిని చర్ల రోడ్ లో ఉన్నటువంటి శ్రీ చైతన్య విద్యా సంస్థ బంద్ ప్రకటించకపోవడమే కాకుండా విద్యార్థి సంఘాలు వెళ్లి బంద్ చేయాలని అడిగిన సందర్భంలో అక్కడ ఉన్న ప్రిన్సిపాల్ విద్యార్థి సంఘ నాయకులపై ఇష్టానుసారంగా మాట్లాడుతూ దౌర్జన్యానికి పాల్పడారని అలాగే శ్రీ చైతన్య విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. శ్రీ చైతన్య స్కూల్ నందు విచ్చలవిడిగా ఫీజులు దండుకోవడమే కాకుండా విద్యను వ్యాపారం చేస్తూ... పుస్తకాలు, నోట్స్ లు ,టై, బెల్టు , ఇతర స్టేషనరీ అంత మా స్కూల్లోనే కొనాలి అని నిబంధన పెట్టడం జరిగింది విద్య హక్కు చట్టాన్ని తుంగలో తొక్కుతూ అధికారులను కూడా శాసించే స్థాయికి శ్రీ చైతన్య విద్యా సంస్థ యాజమాన్యాలు ఉన్నాయని భద్రాచలం ఏజెన్సీ ప్రాంతం అయినప్పటికిని ఇక్కడ ఉన్న చట్టాలను కూడా లెక్కచేయకుండా విద్య వ్యాపారం చేస్తున్నారని వారు తెలియజేశారు తక్షణమే శ్రీ చైతన్య విద్యాసంస్థపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనియెడల దశల వారి పోరాటాలు శ్రీ చైతన్య విద్యాసంస్థలపై నిర్వహిస్తామని వారన్నారు.విద్యాసంస్థల బంద్ కు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు సంపూర్ణ సహకారం అందించారని వారు తెలియజేశారు. ఈ బందుకు సహకరించిన విద్యార్థిని విద్యార్థులకు విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ ప్రైవేటు యాజమాన్యాలకు విద్యార్థి సంఘ నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో రవీంద్ర, చందు వర్ధన్,, సురేష్, నాగకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు**




**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జులై 4 /అక్షరం న్యూస్ :**
ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు కోరారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భద్రాచలం పట్టణంలోని కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ఆయన చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలతోపాటు సంక్షేమ పథకాలన్నీటిని ప్రజలకు చేరే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. త్వరలోనే అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు నూతన పింఛన్లతో పాటు ఇందిరమ్మ ఇళ్ల పథకాలను కూడా ప్రారంభించబోతున్నామని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయ డి టి ఆర్ ఐ నరసింహారావు తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు రత్నం రమాకాంత్ కొండిశెట్టి కృష్ణమూర్తి భీమవరపు వెంకటరెడ్డి రాజీవ్ పెద్దినేని శ్రీను చేగోడీ శ్రీనివాసరావు విజయ్ నాగేంద్ర తో పాటు కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు పాల్గొన్నారు

## రాష్ట్ర మంత్రి తుమ్మలను కలిసిన ఐదు గ్రామ పంచాయతీల ప్రజలు



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ జులై 4 /అక్షరం న్యూస్ :**
ఈ నెల 6 వ తేదీనరెండు తెలుగు రాష్ట్రల ముఖ్యమంత్రుల భేటీ సందర్భంగా భద్రాచలం పట్టణంలో అంతర్భాగంగా ఉండి ఏపీలో విలీనం అయినఐదు గ్రామ పంచాయతీలుయటపాక,కన్నాయిగూడెం, గుండాల,పురుషోత్తపట్నం,పిచ్చుకలపాడు గ్రామ పంచాయతీలను తెలంగాణలోకలపాలని కోరుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఐదు గ్రామ పంచాయతీల ప్రజలు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా గత పది సంవత్సరాలుగా పోలవరం ముంపులో లేకపోయినా,ప్యాకేజీజాబితాలో లేకపోయినాఆంధ్రాలో వుండి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రితుమ్మల స్పందిస్తూ తనకు భద్రాచలంపై పూర్తి అవగాహన ఉందని అన్నారు.భద్రాచలం పై భాగంలో వున్న ఐదు గ్రామ పంచాయతీలు తెలంగాణకు తిరిగి ఇచ్చే విధంగా ఏపీ సీఎంచంద్రబాబు నాయుడుతో చర్చలు జరుపుతామని అన్నారు.రెండు రాష్ట్రల సీఎంల సమావేశంలో ఐదు గ్రామ పంచాయతీల అంశంపైమాట్లాడతామని అన్నారు.త్వరలోనే ఐదు గ్రామ పంచాయతీలు తెలంగాణలో కలుస్తాయని అన్నారు.అదే విధంగా ఐదు గ్రామ పంచాయతీలకు చెందిన రైతుల రుణాలను మాఫీ చేయాలని మంత్రికి వినతిపత్రం ఇచ్చారు.ఈకార్యక్రమంలో ఎస్.ఏ.రసూల్,యశోద రాంబాబు,తోటకూర రవి శంకర్,మువ్వా శ్రీనివాస్, ఎస్.ఏ.సమీర్ గోడేటి రవికుమార్,మువ్వా రాము, పెద్దినేని వెంకటేశ్వర్లు,అనుగోజు మురళి, గోసుల వీరాజు, పసుపులేటి రాంబాబు, బండారి వీరభద్రం, బేతి పాపారావు,సూరిశెట్టి సత్యనారాయణ రెడ్డిబోయిన సాయిబాబు జెట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శిగా చిటిమెల్ల అరుణ నియామకం



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జూలై 4/అక్షరం న్యూస్:**
కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళాప్రధాన కార్యదర్శిగా చిటిమెల్ల అరుణను నియమి స్తూ టిపిసిసి మహిళా అధ్యక్షురాలు సునీ త రావు ఆదేశాలు జారీ చేశారుగురువారం కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అ ధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి రవి ప్రసాద్ ఆ మెకు నియామక పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సోనియాగాంధీ రాహుల్ గాంధీ మల్లికార్జున ఖర్గే రేవంత్ రె డ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కి కృషి చేస్తానని తెలిపారు తన నియామ కానికి సహకరించిన ప్రభుత్వ సలహాదా రుడు మొహమ్మద్ అలీ షబ్బీర్ కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కైలాస్ శ్రీని వాస్ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కు ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు

## రెండు బైకులు ఢీ ఒకరి మృతి



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జూలై 14/అక్షరం న్యూస్:**
ఎల్లారెడ్డి మండలం కొట్టాల్ గ్రామ గేటు వద్దఎల్లారెడ్డి కామారెడ్డి ప్రధాన రహదారిపై గురువారం రోడ్డు ప్రమాదంలో సురేష్ అనే యువకుడు అక్కడికక్కడే మృ తి చెందాడు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారంలింగంపేట మండలం ఎక్కపల్లి గ్రా మానికి చెందిన బాలముల్ల సురేష్ (30) తన బైక్ పై వెళు తుండగా ఎదురు ఎదురు గా రెండు బైకులు ఢీకొన్న సంఘటనలో సు రేష్ కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.ఘటన స్థ లానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కే సు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు

## ఘనంగా మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి

**భద్రాద్రి కొత్తగూడెం / భద్రాచలం/ జులై 4/ అక్షరం న్యూస్ :**
మన్యం వీరుడు, ఆదివాసి హక్కుల కోసం పోరాడిన విప్లవ వీరుడు, రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించిన స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా అంబేద్కర్ సెంటర్లోని ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించిన భద్రాచలం ఆదివాసి సమితి( బి ఏ ఎస్). ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష కార్యదర్శులు పూనెం కృష్ణ దొర, అడ్వకేట్ పాయం రవి వర్మ, సీనియర్ నాయకులు మరియు ముఖ్య సలహాదారులు కుంజా ధర్మా , పూనెం వీరభద్రం, జాతీయ ఆదివాసి తెగల సమన్వయకర్త సోయం కన్నా రాజు, భద్రాచలం మాజీ ఎంపీపీ గొంది బాలయ్య, న్యాయవాది పరిసిరి శ్రీనివాసరావు, సభ్యులు ఇరప శ్రీను, పూనెం ముత్తయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.



## దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో ప్రజా పోరాటాలు కొనసాగించాలి

**సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి**



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ జులై 4 /అక్షరం న్యూస్ :**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొట్ట తొలి అమరవీరుడు అమరజీవి కామ్రేడ్ దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో ప్రజా పోరాటాలు కొనసాగించాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి పిలుపునిచ్చారు. దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు బి.జె.ఎల్.పి దాసు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గడ్డం స్వామి మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టులు సాగించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో రజాకారుల సైన్యాన్ని ఎదురొడ్డి తన ప్రాణాలు అర్పించిన మొట్టమొదటి అమరవీరుడు అమర జీవి కామ్రేడ్ దొడ్డి కొమరయ్య అని అన్నారు. ఆయన వీరమరణం తెలంగాణ వ్యాప్తంగా అగ్ని కణమై రగిలిందని , భూస్వాములు గడిలను బద్దలు కొట్టి లక్షల ఎకరాలు భూ పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. నాటి పోరాట ఫలితమే నేడు భూ సంస్కరణల చట్టం అమలుకులోకి వచ్చిందని అన్నారు. రానున్న కాలంలో అమర జీవి కామ్రేడ్ దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో విస్తృతంగా వర్గ పోరాటాలు, ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు నకిరికంటి. నాగరాజు,జి లక్ష్మీకాంత్, సీనియర్ నాయకులు మురళీకృష్ణ, ముత్తయ్య, కొనసారవి, మడకం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓదెల మండల ప్రత్యేక అధికారిగా ప్రవీణ్‌కుమార్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ



**ఓదెల/ పెద్దపల్లి జులై -04 (అక్షరం న్యూస్ )**
జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ కుమార్ రెడ్డిని ఓదెల మండల ప్రత్యేక అధికారిగా నియమించారు ఈ నేపథ్యంలో గురువారం మండల పరిషత్ కార్యాలయంలో భాద్యతలను స్వికరించారు అనంతరం మండల అభివృద్ధి కార్యాలయ సిబ్బంది, అధికారులు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం స్పెషల్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రాదేశిక నియోజకవర్గం కాలపరిమితి ముగిసినందున గ్రామ పంచాయతీ రాజ్ చట్ట ప్రకారం మండలానికి జిల్లా స్థాయి అధికారులను ఇన్చార్జిలుగా నియమించడం జరిగిందని పై అధికారుల ఆదేశాలతో బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు మండలంలో పెండింగ్లో ఉన్న సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ఎలాంటి సమస్య తలెత్తిన తమ దృష్టికి తీసుకురావాలని దాని వెంటనే పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీ తిరుపతి పంచాయతీరాజ్ శాఖ ఏ ఈ సమ్మిరెడ్డి సూపర్డెంట్ శ్రీధర్ స్టెనో హరిప్రసాద్ వెంకటేశ్వర్లు ఈజీఎస్ ఈసీ శ్వేత తో పాటు ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పరికపల్లి వెంకటలక్ష్మి ప్రధమ వర్ధంతి కిఘన నివాళులర్పించిన..వైరా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్



**ఖమ్మం/ వైరా జూలై 4 (అక్షరంన్యూస్)**
కొణిజర్ల మండలం పెద్దమునగాల గ్రామ మాజీ సర్పంచ్ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీనివాస్ రావు మాతృమూర్తి వెంకటలక్ష్మి ప్రథమ వర్ధంతి సభలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించిన వైరా మాజీ మార్కెట్ గుమ్మ రోశయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలు బంద్ విజయవంతం

## మార్క సతీష్ గౌడ్



**ఓదెల/ పెద్దపల్లి జులై 04(అక్షరం న్యూస్)**
ఎన్ ఎస్ యు ఐ మరియు ఐక్య విద్యార్థి కార్యాచరణ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పాఠశాలలు బందు పిలుపు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఎన్ఎస్ఈఐ పెద్దపల్లి జిల్లా నాయకులు మార్గ సతీష్ గౌడ్ పాఠశాలలో పాఠశాలలు బందులో పాల్గొనాలని తెలిపి పాఠశాలలను బంద్ చేయించారు అనంతరం సతీష్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నీటి పరీక్ష రద్దుచేసి విద్యార్థులకు న్యాయం చేయాలని అలాగే నష్టపోయిన విద్యార్థులకు నష్టపరిహారం చెల్లించాలని నీటి పరీక్షను మళ్లీ నిర్వహించాలని ఎన్ టి ఏ ను రద్దుచేసి పేపర్ లీకేజ్ కి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకొని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా నీటి పరీక్ష నిర్వహణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పజెప్పాలని అన్నారు ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి సునీల్ కుమార్ మాటేటి సందీప్ విద్యార్థులు పాల్గొన్నారు



# ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమంలో బిజెపి రామగుండం ఇన్చార్జ్ కందుల సంధ్యారాణి






**జ్యోతి నగర్ జులై 4 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

స్థానిక 48వ డివిజన్ అడ్డగుంటపల్లి బిజెపి బూత్ అధ్యక్షుడు మేర్గ శ్రీనివాస్ ఆధ్వర్యంలో లిఏక్ పేడ్ మా కే నామ్లి కార్యక్రమంలో భాగంగా గురువారం తల్లి పేరుతో చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించారు. శ్యామ ప్రసాద్ ముఖర్జీలి జయంతి ఉత్సవాలలో భాగంగా దేశ ప్రధాని పిలుపు మేరకి రామగుండం నియోజకవర్గంలోని ప్రతీ బూత్ లో బూత్ అధ్యక్షులు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం బిజేపి ఇంచార్జ్ లికందుల సంధ్యారాణిలి హాజరై, వారి చేతుల మీదుగా మొక్కలను నాటారు. అనంతరం డివిజన్ ప్రజలకు మొక్కలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించడానికి కారకులైన బారతీయ జనసంఘ వ్యవస్థాపకులు శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి, వర్దంతి ఉత్సవాలలో భాగంగా దేశ ప్రధాని ఏక్ పేడ్ మాకే నాం కార్యక్రమానికి పిలువుని ఇవ్వడం జరిగిందని అన్నారు. వారి పిలుపు మేరకి తల్లి పేరు మీద మొక్కలు నాటడానికి ప్రతీ ఒక్క బిజేపి కార్యకర్త ముందుకి రావడం జరుగుతుందని ఆన్నారు. శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి జీవితాన్ని బిజేపి లోని ప్రతీ కార్యకర్త ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ప్రతి ఇంట్లో తల్లితండ్రుల పేరుమీద చెట్లను నాటాలని ప్రతి గడపగడపకు చెట్లను పంపిణీ చేశారు. పర్యావరణ హితం కోసం ప్రతీ ఒక్కరూ ఒక్క మొక్కని నాటి భవిష్యత్ తరాలకి కాలుష్య రహిత సమాజాన్ని అందిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోడూరు రమేష్, క్యాతం వెంకటరమణ, పెద్దపల్లి రవీందర్, మహావాది రామన్న, సులువ లక్ష్మీ నర్సయ్య, అందే రాజ్ కుమార్, గంధం అజయ్, అపర్ణ, రాజేశ్వరి, బస్తి పెద్దలు తిప్పర్తి స్వామి, శ్రీరాములు, తిరుపతి, మల్లేష్, భూమయ్య, మహిళలు మేరుగు మంజుల, మేకల రంజిత, రాజేశ్వరి, అనూష, ట్రైలర్ రంజిత, సావిత్రి, లతా, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం విభజన సమస్యలను పరిష్కరించండి

**భద్రాద్రి ప్రాంత పరిరక్షణ సమితి చైర్మన్ బూసిరెడ్డి శంకర్ రెడ్డి**



**భద్రాద్రి కొత్తగూడెం జులై 04 (అక్షరం న్యూస్)**

రాష్ట్ర విభజన తర్వాత రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కలుస్తున్న సందర్భాన్ని భద్రాద్రి ప్రాంత పరిరక్షణ సమితి తరపున స్వాగతిస్తూ, అభినందిస్తునట్లు భద్రాద్రి ప్రాంత పరిరక్షణ సమితి చైర్మన్ బూసిరెడ్డి శంకర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర విభజన తర్వాత భద్రాద్రి ప్రాంతం అభివృద్ధిలో అధ:పాతాళంలోకి వెళ్లిపోయిందని ఆవేదన చెందారు. గోదావరి నది వరదలకు ప్రతి సంవత్సరం కుదేలవుతూ ఉందని, భద్రాచల పట్టణంతో పాటు భద్రాచలానికి ఇరువైపులా ఉన్న బూర్గంపహాడ్, సంజీవరెడ్డిపాలెం నాగినేనిప్రోలురెడ్డిపాలెం, సారపాక తాళ్లగొమ్మూరు, మోతే, ఇరవెండి గ్రామాలు ప్రతి ఏటా వరద ముంపుకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాచలం వైపు కరకట్టని కాస్త విస్తరించి భద్రాచలం పట్టణాన్ని కాపాడడానికి ప్రయత్నిస్తున్నారు సంతోషం. బూర్గంపహాడ్ సారపాక వైపున కరకట్ట నిర్మించడం లేదు. పోలవరం ప్రాజెక్టులో ముంపుకు గురవుతున్న రైతులకు ఇవ్వాల్సిన ఆర్ఓఆర్ ప్యాకేజీ కూడా బూర్గంపహాడ్, సంజీవరెడ్డిపాలెం, నాగినేనిప్రోలురెడ్డిపాలెం, సారపాక, మోతే, తాళ్ళగొమ్మూరు ఇరవెండి తదితర గ్రామ రైతులకు ఇప్పటివరకు ఇవ్వనేలేదన్నారు. భద్రాచలం క్షేత్ర అనుబంధ ఆలయమైన పర్ణశాలకు వెళ్లాలంటే భద్రాచలం దాటిన తర్వాత ఆంధ్రలోకి వెళ్లిన ఎటపాక, కన్నాయిగూడెం గ్రామాలను దాటి వెళ్లాల్సి వస్తోందని, పర్ణశాల నుండి భద్రాచలం రావాలంటే ఆంధ్రాలోకి వెళ్లిన కన్నాయిగూడెం, ఎటపాక గ్రామాలు దాటి భద్రాచలంలో ప్రవేశించాల్సి వస్తోందన్నారు. భద్రాచలం ప్రాంతాన్ని ముక్కలు చేసి ఏడు మండలాలు ఆంధ్రలో కలిపి భద్రాచలం పట్టణాన్ని మాత్రమే తెలంగాణలో ఉంచడం మొండంలేని తలకాయ లాగా తయారైపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు.

మరోవైపు దేవస్థానంలో అమ్మవారి నగలు దొంగతనాలు చోరీలు జరుగుతున్నాయని పత్రికలు ఘోషించినా పట్టించుకునే నాధుడే లేడని ఆవేదన చెందారు. సాక్షాత్తు శ్రీరామచంద్రుని పేరును శ్రీరామనారాయణ గా మార్చి కల్యాణం జరిపి స్తున్నారని అన్నారు. శ్రీసీతా రామచంద్రుల వశిష్ట గౌతమస గోత్రాలతో జరిపించవలసిన శ్రీసీతారా ములకళ్యాణం నుశ్రీలక్ష్మీనారాయణుల గోత్రాలతో శ్రీలక్ష్మీనారాయణ కళ్యాణంగా జరిపిస్తున్నారన్నారు. జరుగుతున్న దైవాపచారాన్ని గత ప్రభుత్వం అధినేత ఏనాడు పట్టించుకోలేదని మీరైనా పట్టించుకుని శ్రీసీతారాములకళ్యాణం శ్రీసీతారామచంద్రుల గోత్ర ప్రవరలతో సజావుగా జరిగేటట్లు చూడాలని భద్రాద్రి ప్రాంత పరిరక్షణ సమితి తరపున కోరుకుంటున్నామన్నారు. ఈ విషయాలన్నింటినీ పరిగణలోకి తీసుకుని, భద్రాచలం ప్రాంతాన్ని తిరిగి పూర్వ వైభవాన్ని, పునరభివృద్ధి చేయాలంటే ఆంధ్రప్రదేశ్ లోకి వెళ్ళిన ఏడు మండలాలను తిరిగి భద్రాచలంలో కలిపి, పైన పేర్కొనబడిన పనులన్నింటినీ చేసి, భద్రాచలాన్ని జిల్లా కేంద్రంగా చేస్తే తప్ప ఈ ప్రాంతం అభివృద్ధి కాదన్నారు. ఆంధ్రప్రదేశ్ లోకి వెళ్ళిన ఏడు మండలాలను తిరిగి భద్రాచలంలోనైనా కలపండి, లేదా భద్రాచలం ప్రాంతాన్ని ఆంధ్రప్రదేశ్ కైనా అప్పజెప్పండని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.

## నీట్ విద్యార్థులకు వెంటనే న్యాయం చెయ్యాలి..

**వామపక్ష విద్యార్థి, యువజన సంఘాలు**






**ఖమ్మం/ వైరా జులై 4 (అక్షరంన్యూస్)**

వైరా టౌన్ కేంద్రంలో వామపక్ష విద్యార్థి యువజన సంఘాలు ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ,ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో గవర్నమెంట్ జూనియర్ కళాశాల నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రావణ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ డివిజన్ ప్రెసిడెంట్ రాకేష్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా నాయకులు నాని ప్రేమ్, పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విద్యార్థి యువజన పట్ల ఉక్కు పాదం మోపే విధంగా మోడీ చేస్తున్నారని, జూన్ 14న విడుదల కావలసిన నీట్ ఫలితాలు అర్ధాంతరంగా పార్లమెంట్ ఫలితాల రోజే విడుదల చేయటం, బిజెపి పాలిత ప్రాంతాలలో మరియు బిజెపి ఎంపీల యూనివర్సిటీలలో 720 కి 720 మార్కులు రావడం, మరియు మార్కులు వచ్చిన పిల్లల తల్లిదండ్రులే మేము 30 లక్షలు కట్టామని చెప్పడం ఇంత బహిరంగంగా కనబడుతున్నా సరే ప్రధానమంత్రి మోడీ నోరు మేధపకపోవడం దురదృష్టకరమనే అన్నారు, పార్లమెంట్లో ప్రతిపక్షాలు వినిపిస్తున్న సరే మోడీ మాత్రం మీరు చేసేది మతోన్మాదం మోడీ మాత్రం మీరు చేసేది హిందూ ధర్మానికి వ్యతిరేకమంటూ దేశంలో ప్రజల దృష్టిని మార్చే విధంగా మాట్లాడారు ఇక్కడ కావాల్సింది నీట్ విద్యార్థులకు న్యాయమే తప్ప మతాలు కాదని అన్నారు ఆరో తారీకు జరిగే కౌన్సిలింగ్ వెంటనే ఆపాలని ఎనిమిదో తారీకు సుప్రీంకోర్టు ఇచ్చే జడ్జిమెంట్ తరువాత చేసుకోవాలని సుప్రీంకోర్టు జడ్జితో ఒక ప్రత్యేకమైనటువంటి కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు లేని ఎడల కేంద్ర మంత్రుల ఇండ్లను ముట్టడిస్తామని, ఈ కేంద్ర మంత్రులని బయట తిరగనియ్యమని, విద్యార్థి యువకుల సంఘటితం చేసి నీటి విద్యార్థులకు న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని అన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, ప్రవీణ్, సతీష్, రమేష్, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

## యువత మద్యానికి డ్రగ్స్ అలవాటు పడి జీవితాలను కోల్పోవద్దు ఎస్సై జి అశోక్ రెడ్డి

**ఓదెల/ పెద్దపల్లి జులై 04(అక్షరం న్యూస్)**

ప్రజల రక్షణ పోలీసుల బాధ్యత అని ఎస్సై జి అశోక్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు ఈ నేపథ్యంలో పలు ఆర్థిక నేరాలపై కొత్త చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై జి అశోక్ రెడ్డి మాట్లాడుతూ యువత మద్యానికి డ్రగ్స్ కు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు అదేవిధంగా చట్ట వ్యతిరేక చర్యలు తీసుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని అన్నారు మీ మీ గ్రామాలలో కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని లేదా సమస్యలు ఉంటే 100 డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు అదేవిధంగా సైబర్ నేరాల మోసగాళ్ల ఫోన్ కాల్స్ మెసేజ్లు వాట్సఅప్ కాల్స్ లకు స్పందించవద్దని సూచించారు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్స్ వెహికల్ డాక్యుమెంట్స్ కంపల్సరీ ఉండాలని అదేవిధంగా కాలనీలో మరియు గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ కెమెరాలు మార్చుకోవాలని అన్నారు ఈ విషయంలో పోలీసుల సహాయ సహకారాలు ఉంటుందని భద్ర భద్రతపరమైన శాఖలలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు మైనర్ బాలికల పై లైంగిక వేధింపులు పాల్పడితే చట్టపరమైన శిక్షలు తప్పవని ఎస్సై జి అశోక్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు



## కురుమ యువజన సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు



**చొప్పదండి/ కరీంనగర్, జులై 04 (అక్షరం న్యూస్ )**

భూమి కోసం, భుక్తి కోసం, వేట్టి చాకురి విముక్తి కోసం విరోచితంగా పోరాడిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు తొలి అమరుడు దొడ్డి కొమురయ్య కురుమ 78వ వర్ధంతి సందర్భంగా వారికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కురుమ యువజన సంఘ అధ్యక్షులు జిట్ట కుమార్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య జీవిత చరిత్ర పాఠ్యపుస్తకాల్లో ప్రచురించి నేటి సమాజానికి తెలియాల్సిన అవసరం ఎంతో ఉంది అని చెప్పారు. అలాగే దొడ్డి కొమురయ్య విగ్రహాలను ప్రతి గ్రామం, మండలం, జిల్లా హెడ్ క్వార్టర్ లో ఆవిష్కరించి వారి చరిత్రను సమజానికి తెలిసేలా చెప్పాలని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో కురుమ యువజన ఉపాధ్యక్షులు నిట్టు మునేష్, పెద్ది సంపత్, రాజన్నల రాజు, గుంటి రాజశేఖర్ గుంటి మల్లయ్య, వెంకటి, రాజన్నల తిరుపతి, నిట్టు శ్రీనివాస్, జాతరగొండ శ్రీనివాస్, బండారి అనిల్,జిట్ట నాగార్జున, రాజేశం, సతీష్, బీరయ్య,కచ్చు నరేష్, శేఖర్ కురుమ సంఘం పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున హాజరయ్యి ఘన నివాళి అర్పించారు

## నీట్ పరీక్ష విధానాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థి యువజన సంఘాల విద్యాసంస్థల బంద్...




**ఖమ్మం/ తల్లాడ జూలై 4 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండలంలో నీట్ పరీక్ష విధానాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థి యువజన సంఘాల విద్యాసంస్థల బంద్ విజయవంతం చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు సత్తెనపల్లి నరేష్ మాట్లాడుతూ నీట్ పరీక్ష విధానాన్ని పరీక్ష పేపర్లు లీకేజ్ వ్యవహారాన్ని కేంద్ర ప్రభుత్వం దీనికి సంబంధించిన దోషులను కఠినంగా శిక్షించాలని డివైఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది. అంతేకాకుండా 23 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన విషయాన్ని ప్రధాని నరేంద్ర మోడీ కానీ కేంద్రంలో విద్యాశాఖ మంత్రి గాని కనీసం వారికి అసలు ఈ వ్యవహారమే జరిగినట్లుగా వారు వ్యవహరిస్తున్న శైలి భావి భారత పౌరులైన విద్యార్థుల పట్ల విద్యా వ్యవస్థ పట్ల కేంద్రంలో బిజెపి ఎటువంటి నిబద్ధత ఉన్నదనేది మనం ఒకసారి అర్థం చేసుకోవాలి వెంటనే దీనిపై ప్రధాని స్పందించాలి నీట్ అభ్యర్థులందరికీ మరల పరీక్ష నిర్వహించి వారికి న్యాయం చేయాలని దీనిపై సమగ్ర విచారణ జరిపించి ఈ పరీక్ష పేపర్లో లీకేజ్ కి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు ఎస్ కార్తీక్, రామకృష్ణ, శివ, ప్రసాద్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు షాదీ ముబారక్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే పోచారం

**జుక్కల్ జూలై 4 (అక్షరం న్యూస్):**



షాదీ ముబారక్ పథకంలో మంజూరైన 5 చెక్కులను బాన్సువాడ పట్టణానికి చెందిన లబ్ధిదారులకు గురువారం రోజున అందజేసిన మాజీ శాసనసభ సభాపతి,బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, ఆర్డిఓ రమేశ్ రాథోడ్, తాహాశిల్దార్ వరప్రసాద్, స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

## అధికారుల ఆదేశాలను బేఖాతర్ చేసిన పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి



**భద్రాద్రి కొత్తగూడెం జులై 04 (అక్షరం న్యూస్)**

భద్రాద్రి జిల్లా లోని ప్రైవేటు పాఠశాలలో ప్రభుత్వ ఆదేశాలను సైతం ఖాతరు చేయకుండా పుస్తకాలని, స్కూల్ యూనిఫాంలను చట్ట వ్యతిరేకంగా, అధిక రేట్లకి నిర్దాక్షిణ్యంగా విక్రయిస్తున్న ప్రైవేటు స్కూల్ యాజమాన్యాల పై విద్యాహక్కు చట్టం 2009 ను అనుసరించి తగు చర్యలు తీసుకోవాలని అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ ని జిల్లా విద్య శాఖ అధికారులను కోరారు. వారు అందజేసిన ఫిర్యాదులో విద్యార్థులు దేశ వెన్నెముకకులు, విద్యా వ్యవస్థ ఈ దేశానికి పునాది బాట, తల్లిదండ్రులు ఎన్నో వ్యయ ప్రయాసలతో తమ జీవితం కన్నా తమ పిల్లల భవిష్యత్తు ముఖ్యమని తమ కడుపులు మాడ్చుకొని సైతం పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చదివిస్తుంటే ఈ ప్రైవేటు విద్యా సంస్థలు డబ్బులనే ప్రామాణికంగా తీసుకొని, కార్పొరేట్ విద్యా సంస్థలుగా ఎదుగుతున్నాయే తప్పా ప్రామాణికమైన విద్యను విద్యార్థులకి అందించట్లేదు అనేది వాస్తవమని ఆరోపించారు. రుద్రంపూర్ లోని సెయింట్ జోసఫ్ హై స్కూల్ లో నిర్భయంగా ఇష్టారీతిన అధిక ధరలకు బుక్స్, యూనిఫామ్ లను, తదితర వస్తువులను ఎటువంటి రసీదు లేకుండా, జీఎస్టీ పన్ను కట్టకుండా అటు ప్రభుత్వాన్ని ఇటు తల్లి తండ్రులని మోసం చేయడమే కాకుండా... నిజాయితీ నేర్పించాల్సిన పాఠశాలలు ఎలా మోసం చేయాలో విద్యార్థులకి ఈ విధంగా నేర్పిస్తున్నాయి అనేది తీవ్ర పరిణామం గా భావించాలని పేర్కొన్నారు. తల్లితండ్రులు తమ పిల్లలకి ఐఏఎస్, ఐపిఎస్, ఐఆర్ఎస్ లాంటి పొజిషన్ లో చూడాలి అనుకొని ఇలాంటి ప్రైవేటు స్కూల్లలో చద్ధివిస్తుంటే

స్కూల్ యాజమాన్యాలు మాత్రం విద్యార్థులకి 10వ తరగతిలో చూసి చదవడం మరియు వ్రాయడం నేర్పిస్తూ... బట్టి పట్టి చదివిస్తున్నాయి 10వ తరగతిలో పాస్ కావడమే గొప్పగా భావిస్తున్న విద్యా సంస్థలు విద్యార్ధులను, తల్లితండ్రులను , దేశ భవిష్యత్తును అంధకారంలోకి తొసెస్తున్నాయని ఆవేదన చెందారు. పాఠశాలలో ఫీజులు కట్టడమే భారమైన ఈ రోజుల్లో ఇలా బుక్స్, బట్టలు అని అధిక ధరలకు అమ్ముకుంటు, ప్రభుత్వ ఆదేశాల్ని విద్యా హక్కు చట్టాన్ని బాలల హక్కులను చట్టాన్ని పట్టించుకోకుండా అడ్డ దారిలో డబ్బులు వసూలు చేయడం తప్పని అన్నారుఈ పాఠశాలపై శాఖాపరమైన చర్యలు తీసుకొవాలని డిమాండ్ చేశారు. ప్రతీ విద్యా సంస్థలను సందర్శించి, నోట్ బూక్స్ ని పరిశీలించి ... స్కూల్ పేరుతో ఉన్న నోట్స్ బుక్స్ కనపడితే ఆ ఆ స్కూళ్లపై కూడా విద్యా హక్కు చట్టం 2009 ను అనుసరించి సీగ్రమే చర్యలు తీసుకొని, తల్లితండ్రుల కష్టాన్ని, విద్యార్థుల భవిష్యత్తును కాపడవలసిందిగా జిల్లా కలెక్టర్ ని విద్యా శాఖ అధికారిని కోరుతూ విద్యాశాఖ సూపర్ఇండెంట్ కి వినతి పత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మానవహక్కుల సంఘము అధ్యక్షులు ముత్తవరపు జానకిరామ్, గోండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్య నారాయణ, బాధిత తల్లితండ్రులు పాల్గొన్నారు.

## ధరణి దరఖాస్తులు పరిష్కరించటంలో తహాశీల్దార్లు వేగం పెంచాలి.

**లంచాలు తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటా.**

**వనపర్తి జులై 4 (అక్షరం న్యూస్)**

ధరణి దరఖాస్తులను పరిష్కరించడంలో తాసిల్దార్లు వేగం పెంచాలని, అధికారులు లంచాలు తీసుకోవడం వంటి దుశ్చర్యలకు దూరంగా ఉండాలి అని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. దరణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించటంలో తహశీల్దార్లు వేగం పెంచాలని రోజుకు కనీసం 15 దరఖాస్తులు పరిష్కరించి దస్త్రాలు తనకు పంపించాలని ఆదేశించారు. గురువారం ఉదయం వనపర్తి కలెక్టర్ గా అదనపు బాధ్యతలు స్వీకరించిన అనంతరం కాన్ఫరెన్స్ హాల్లో తహశీల్దార్లు, ఆర్డీఓ తో ధరణి దరఖాస్తుల పరిష్కారం పై వెబ్ ఎక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది లంచాలు తీసుకోవడం వంటి దుశ్చర్యలకు పాల్పడవద్దని ఇలాంటివి తన దృష్టికి వస్తే కఠినంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రాష్ట్రంలో అధికారులు వరుసగా ఏ.సి. బి. దాడుల్లో పట్టుబడటం పై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వనపర్తి జిల్లాలో ఏ ఒక్క అధికారి లంచం తీసుకోవడం. లేదా ప్రజలను ఇబ్బంది పెట్టడం వంటి దుశ్చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు. దానివల్ల లంచం తీసుకునే ఉద్యోగి జైలు కు వెళ్ళడమే కాకుండా వారి కుటుంబం వీధిన పడుతుందన్నారు. ధరణి దరఖాస్తులు పరిష్కరించటంలో వేగం పెంచాలని పెండింగ్ మ్యూటేశన్, సక్సేశన్, పాస్ బుక్ లో కరెక్షన్, కోర్టు కేసు సమాచారం వంటి దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, ఆర్డీఓ పద్మావతి, తహశీల్దార్లు వెబ్ ఎక్స్ మీటింగ్ లో పాల్గొన్నారు.

# ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి



కరీంనగర్, తిమ్మాపూర్ జూలై 04 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో దొడ్డి కొమురయ్య 78 వర్ధంతి సందర్భంగా నుస్తులాపూర్ ప్రాథమిక గొర్రెల పెంపకదారుల సహకార సంఘం అధ్యక్షుడు తమ్మణవేణి అయిలయ్య యాదవ్ అధ్యక్షతన దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి ఘనంగా నివాళులు అర్పించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం(జీఎంపిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి కాల్వ సురేష్ మాట్లాడుతూ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని ఆయన 19 సంవత్సరాల వయస్సు లో భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం జరిగిన రైతాంగ పోరాటం లో అమరుడు అయ్యాడని గొర్ల కాపరుల ముద్దు బిడ్డ ప్రాణ త్యాగం తో ఉమ్మడి వరంగల్ జిల్లాలో రైతాంగ భూ పోరాటం ఉవ్వెత్తున ఎగిసి వేల ఎకరాల భూ పంపిణీ జరిగిందని తెలిపారు.కొమురయ్య పోరాట స్ఫూర్తితో గొర్ల కాపరులైన గొల్ల కురుమల హక్కుల సాధన కోసం మా సంఘం ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రాథమిక గొర్రెల పెంపకదారుల సహకార సంఘాలను బలోపేతం చేసి హక్కులు సాదించుకుంటాం అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షుడు పొనగాని మహేష్ యాదవ్ , జిల్లా ఉపాధ్యక్షుడు కాల్వ నర్సయ్య యాదవ్, నుస్తులాపూర్ సొసైటీ కార్యదర్శి తమ్మనబోయిన మల్లేశం యాదవ్, నాయకులు కాల్వ సంపత్ యాదవ్, తమ్మనవేణి మోహన్ యాదవ్, బొడ్డు అశోక్ యాదవ్, తమ్మనవేణి రాజు యాదవ్, తమ్మనవేణి రాజమల్లు యాదవ్, లక్ష్మయ్య యాదవ్, మనోజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ మండల కేంద్రంలో ఘనంగా దొడ్డి కొమురయ్య 78 వ వర్ధంతి వేడుకలు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -05(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండల కేంద్రము లో తెలంగాణ సాయుధ పోరాట తొలి అమర వీరుడు దొడ్డి కొమురయ్య 78 వ వర్ధంతి వేడుకలను స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ ప్రధాన కూడలి వద్ద మండల గొల్ల కుర్మా యాదవ సంఘం అధ్యక్షులు రాగం నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం లో దొడ్డి కొమురయ్య చేసిన సేవలు త్యాగాలను గుర్తు చేసుకున్నారు.19 ఏళ్ళ వయసులోనే 4నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన విప్లవ వీరుడు దొడ్డి కొమరయ్య అనిఅన్నారు. మండల కేంద్రం లో దొడ్డి కొమరయ్య విగ్రహం ను త్వరలో ఏర్పటు చేస్తామని తెలిపారు ఉమ్మడి వరంగల్ జిల్లా కడివెల్లి గ్రామంలో ఒక సాధారణ కురుమ కులానికి చెందిన గొర్రెల కపరుల కుటుంబంలో జన్మించిన కొమరయ్య నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, విస్నూర్ దేశ్‌ముఖ్‌పై పోరాడిన విప్లవవీరుడు దొడ్డి కొమురయ్యతెలంగాణ వారు అవడం తెలంగాణ ప్రజలకు గర్వకారణమని అన్నారు తెలంగాణ సాయుధ పోరాటం లో తొలి అమరుడు అయిన దొడ్డి కొమరయ్య ఆశయ సాధన కోసం కృషి చేయాలని వారిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళ్లాలని సూచించారు.. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు రాగం నాగరాజు, తడెపు రవి, చెవుల మల్లేశం,చెవుల మైలారం తడెపు ఎల్లం కోడె శ్రీనివాస్, దొరగోళ్ళ బాలయ్య, మల్లేశం, కావిటి ఎల్లం, జిగురు మల్లయ్య, కూడుకల మల్లేశం,, బాలేళ్ళు యాదగిరి శ్యాగ మహేష్ భాస్కర్ ,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు బీ ఆర్ ఎస్ నాయకులు మెంగని మనోహర్, శీలం స్వామి, తదితరులు పాల్గొన్నారు

## ట్రిపుల్ ఐటి లో సీటు సాధించిన ఉదయ శ్రీ




సూర్యపేట/నేరేడుచర్ల/జూలై 04 (అక్షరం న్యూస్):-

నేరేడుచర్ల మండలం,పెంచికల్ దిన్నె గ్రామానికి చెందిన పత్తిపాటి ఉదయశ్రీ మార్చ్ - 2024 లో జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 9.7 శాతం జి పి ఏ సాధించి,రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ట్రిపుల్ ఐటీ) బాసర నందు ఐదు సంవత్సరాల ఇంజనీరింగ్ ఇంటిగ్రేటెడ్ కోర్స్ నందు సీటు సాధించింది. ఈ సందర్భంగా ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించిన విద్యార్థినిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెంచికల్ దిన్నె ప్రధానోపాధ్యాయులు యల్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు టి.రాఘవరెడ్డి, ఎల్.గోపయ్య, కె.ఆర్ శ్యాంసుందర్రావు, కె.యాదయ్య, ఎస్.అనిల్ కుమార్, కె.సైదులు, పాఠశాల సిబ్బంది వి.నవీన్ కుమార్, ఎస్.కె.బాబా, నాగమణి, కోటమ్మ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మరియు సభ్యులు, తల్లిదండ్రులు, పలువురు గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం ఉంచి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపవలసిందిగా కోరారు.

## దొడ్డి కొమురయ్య ఆశయాలకు అనుగుణంగా నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,ఇంచార్జి శ్రీమతి ఝాన్సీరెడ్డి ముందుకు సాగుతున్నారు...

- కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సత్యనారాయణ
- కొడకండ్ల మండల అధ్యక్షులు సురేష్ నాయక్



కొడకండ్ల,జులై04(అక్షరం న్యూస్):

నాటి నిజాం నిరంకుశ పరిపాలనకు చరమగీతం దొడ్డి కొమురయ్య అమరత్వమేనని కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్య నారాయణ అన్నారు.జులై 04 గురువారం రోజున దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సందర్భంగా కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యం లో బస్టాండ్ ప్రాంగణం పరిధిలోని అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య ఫోటోకు పూలదండలు వేసి సత్యనారాయణ నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1940 నుండి 1951 సంవత్సరాల మధ్యలో4000 మంది కమ్యూనిస్టు రైతు విప్లవ కారులు,నిజాం పరిపాలన వ్యతి రేకులు చనిపోగా వీరిలో మొదటి అమరత్వం పొందిన అమరుడు దొడ్డి కొమరయ్యేనని ఆయన మరణంతో తెలంగాణ ప్రాంత ప్రజల్లో నిజాం చక్రవర్తిని తొలగించా లనె స్ఫూర్తి బలపడిందని అన్నారు. ఆస్ఫూర్తితోనే వందల ఏళ్లుగా పేరుకుపోయిన నిజాం రాజు నిరం కుశ పరిపాలనను అంతమొందించి స్వతంత్ర సమరానికి ఊపందించిన నేటి రాజ్యాంగంతో తెలంగాణ రాష్ట్రాన్ని సైతం సాధించుకున్నా మని ఆయన అభిప్రాయపడ్డారు. దొడ్డి కొమురయ్య ఆశయాలకు అనుగుణంగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి ఝాన్సీ రెడ్డి ముందుకు సాగుతున్నారని ఆయన అన్నారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్,మండల యూత్ అధ్యక్షులు దూదిమెట్ల యాకేష్ యాదవ్,పట్టణ శాఖ అధ్యక్షులు రవీందర్ నేత,పార్టీ నాయకులు కుందూరు అమరేందర్ రెడ్డి, నాయకులు సుధీర్ నాయక్,వీర్యా నాయక్,డాక్టర్ ఐతరాజు రాజు, జగన్మోహన్ రెడ్డి,సోమారపు ఐలయ్య,క్రాంతి కుమార్,మహ మూద్ తదితరులు పాల్గొని దొడ్డి కొమురయ్యకు నివాళులు అర్పించారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం వినియోగదారులు సహకరించాలి

పెద్దపల్లి టౌన్ జూలై 04 అక్షరం న్యూస్

తేదీ: 05-07-2024, శుక్రవారం రోజున పెద్దపల్లి టౌన్ -2 శాంతి నగర్ సెక్షన్ పరిదిలో గల పెద్దపల్లి పట్టణ ప్రదేశాలలో ఉదయం 8.00 గంటల నుండి 10.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును విద్యుత్ లైన్ లకు తాకే చెట్ల కొమ్మలు తొలగించుట కొరకు మరియు విద్యుత్ లైన్లో మరమ్మతుల కారణంగా పెద్దపల్లి లోని ఈద్గా కాలనీ అంబేద్కర్ నగర్ కొంతం వాడ గర్ల్స్ హై స్కూల్ ఏరియా బస్ స్టాండ్ ఏరియా శాంతి నగర్ ఎఫ్ సిఐ జి కాలనీ హనుమాన్ నగర్ లలో విద్యుత్ సరఫరా ఉండదని తెలియజేస్తూ అందుకు విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని మనవి కోరారు ఎం సత్యనారాయణసహాయక డివిజనల్ ఇంజనీర్ అధికారి

## రేషన్ కార్డుల కోసం పేదప్రజల పక్షాన పోరాటం



ఇండియా పార్టీ ఆద్వర్యంలో ఉద్యమం.

పెద్దపల్లి టౌన్ జూలై 04 అక్షరం న్యూస్

రాష్ట్రంలో 35 లక్షల పేద ప్రజలకు ఇప్పటికీ రేషన్ కార్డులు లేకుండా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్నో పథకాలకు నోచుకోకుండా పోతున్నారని న్యూ ఇండియా పార్టీ నాయకులు డాక్టర్ జేవి రాజు వేముల అశోక్ అన్నారు పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రేషన్ కార్డులు లేని వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని రాబోవు అసెంబ్లీ సమావేశాల్లో రేషన్ కార్డుల గురించి చర్చ చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం మీద ఎమ్మెల్యేలు ఒత్తిడి తెచ్చి అర్హులకి రేషన్ కార్డులు అందజేయాలని కోరారు రాష్ట్రంలో గత 10 సంవత్సరాలుగా గత ప్రభుత్వ పాలనలో రేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శించారు నాటి బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలను తూర్పార పట్టిన కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కొంత సమయం కావాలని అడగడం విడ్డూరంగా ఉందని విమర్శించారు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రేషన్ కార్డులు జారీ చేయాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా న్యూ ఇండియా పార్టీ ఆద్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతా మని హెచ్చరించారు. ఎండి ఫిరోజ్ మైసయ్య తదితరులు పాల్గొన్నారు

## 5న విలోచవరంలో స్యాండ్ ట్యాక్సీ ప్రారంభం



జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి ప్రతినిధి జులై 4 అక్షరం న్యూస్

మంథని అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో జూలై 5న ఉదయం 7 గంటల నుంచి ఆన్లైన్ స్యాండ్ ట్యాక్సీ ఇసుక విధానాన్ని ప్రారంభిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మంథని మండలం విలోచవరం గ్రామంలోని ఇసుక రీచ్ నుంచి స్యాండ్ టాక్సీ విధానాన్ని మంథని అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ప్రారంభిస్తున్నామని, మంథని పరిధిలో ఇసుక అవసరమున్న వినియోగదారులు ఆన్ లైన్ మన ఇసుక వాహనం పోర్టల్ ద్వారా బుక్ చేసుకోవాలని, ఒకరోజు లోపల ఇసుక అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మంథనిలో ప్రైవేట్ వాహనాల ద్వారా ఇసుక సరఫరా చేయడానికి వీలులేదని స్యాండ్ ట్యాక్సి ద్వారా మాత్రమే ఇసుక పొందాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రెండవ విడత ఐటిఐ ప్రవేశాల దరఖాస్తుకు జూలై 15 వరకు గడువు

**ఐటిఐ ప్రిన్సిపాల్ ఏ. నరసింహాచారి**

పెద్దపల్లి, ప్రతినిధి జులై- 04 అక్షరం న్యూస్

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐలలో మిగిలి ఉన్న సీట్ల కోసం రెండవ విడత ప్రవేశాలకు జూలై 15 వరకు దరఖాస్తు చేసుకోవాలని ఐటిఐ ప్రిన్సిపాల్ ఏ. నరసింహాచారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పారిశ్రామిక శిక్షణా సంస్థలలో 2024-25వ విద్యా సంవత్సరం ప్రవేశాలకు మిగిలి వున్న సీట్ల కోసం రెండవ విడత 10వ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు తమ ఒరిజినల్ పదవ తరగతి మెమో, బోనఫైడ్, క్యాస్ట్, ఆధార్, టిసి, ఇతర ధ్రువపత్రాలను స్కాన్ చేసి %ఓట్.వశ్రీఖఅస్త్రుఖఋ.స్త్రశీజ.ఱఅ% వెబ్ సైట్ నందు 100 రూపాయల వెరిఫికేషన్ ఫీజు చెల్లించి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమ సొంత సెల్ ఫోన్ నెంబర్ ఈ-మెయిల్ ఐడి ఉపయోగించాలని , దరఖాస్తు చేసినపుడు ఉపయోగించి నటువంటి ఫోన్ నెంబర్, ఈ-మెయిల్ ఐడిలను ఐ.టి.ఐ పూర్తయ్యే వరకు మార్చకూడదని, మార్చినచో అడ్మిషన్ క్యాన్సిల్ అయ్యే అవకాశంఉంటుందన్నారు. రిజిస్ట్రేషన్ చేసిన ప్రతి అభ్యర్థి తమకు నచ్చిన ట్రేడ్లలో ఎక్కువ ఐ.టి.ఐ లలో ఆప్షన్లను ఎంచుకోవాలని , ఇట్టి అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని నరసింహాచారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## లీకేజ్ చేసిన వారిని తక్షణమే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

**మండల కార్యదర్శి పొదల లవ కుమార్**




జనగామ జిల్లా /రఘునాధపల్లి/( అక్షర%శీ% న్యూస్ )జూలై 4 :మండల కేంద్రంలో విద్యాసంస్థల బంధు విజయవంతమైందని విద్యార్థి సంఘం మండల కార్యదర్శి పొదల లవ కుమార్ అన్నారు పరీక్షల నిర్వహణలో ఎన్టిఏ విద్యాశాఖ మంత్రి పూర్తిగా విఫలం అయ్యారని నెట్ నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలు పేపర్ లీకేజ్ కు కేంద్ర బిందువైన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలని అందుకు బాధ్యత వహించి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి ఎన్ టి ఏ పనితీరు నీట్ నెట్ పరీక్షలు అక్రమాలు పేపర్ లీకేజ్ ని వ్యతిరేకిస్తూ గురువారం విద్యాసంస్థలు బందు నిర్వహించి మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు న్యాయమైన సమర్థమైన పరీక్ష విధానాన్ని నిర్వహించడంలో ఎన్డీఏ ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు నిరంతర ప్రశ్నాపత్రాల లీకేజీ పరీక్షల వాయిద్యాల్లో ఇది స్పష్టంగా కనిపించిందన్నారు తమ డిమాండ్లను నెరవేరేవరకు పోరాటం చేస్తామన్నారు,ఇండియన్ రద్దు చేయాలని డిమాండ్ తో విద్యాసంస్థల బంధు నిర్వహించిందన్నారు ఇది సంఘ పరిహార ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశంలో విద్యార్థులు చేస్తున్న పోరాటమని స్పష్టం చేశారు యుజిసి కేంద్ర ప్రభుత్వంతోపాటు ఎన్టిఏ దేశంలోని లక్షణాలది మంది విద్యార్థుల జీవితాలతో పదేపదే ఆడుకుంటుందన్నారు 2017లో ఎన్టీఆర్ ప్రవేశపెట్టడంతో విద్య కేంద్రీకరణ ఎజంటను ముందుకు తీసుకురావడానికి ప్రయత్నించిందని గుర్తుకు చేశారు ఇది పూర్తిగా విఫలమైందని స్పష్టమైన తర్వాతే దాన్ని కూడా తొలగించడానికి వారు ఎందుకు వెనకడుగుతున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు జాతీయ పరీక్షల సమగ్రహణం క్రిష్ చేయాలని విద్యాసంస్థల స్వయం ప్రతిపత్తిని కాపాడాలని వారన్నారు ప్రభుత్వ హక్కులు లాగేసుకొని విద్యపై పూర్తిగా నియంత్రణ కోసం కేంద్రం ప్రయత్నిస్తుందన్నారు నీట్ కౌన్సిలింగ్ వెంటనే ఆపేయాలని ఇటీవల అడ్మిషన్లు భర్తీకై నెట్ స్కోర్ కంపల్సరి నిబంధన వ్యక్తి చేయాలని వారు అన్నారు కేంద్ర రాష్ట్ర విద్యా సంస్థల్లో సమస్యలు తక్షణమే పరిష్కరించాలని వారు అన్నారు, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజులు దోపిడీకి నియంత్రణ చట్టం చేసి అధిక ఫీజుల నియంత్రణ చేయాలన్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు అనిల్,రమేష్, మహేష్,రాజు,సాంబరాజు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థి యువజన సంఘాల ఐక్యకార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో పాఠశాల ల బంద్ విజయవంతం



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -04(అక్షరం న్యూస్ )

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశంలోని విద్యారంగాన్ని అబాసుపాలు చేస్తున్న తీరుకు నిరసనగా నిర్వహించిన పాఠశాల ల బంద్ విద్యార్థి యువజన సంఘాల ఐక్యకార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో విజయవంతం అయింది మండలం లోని ప్రభుత్వ ప్రవేట్ పాఠశాల లు బంధు పాటించాయి. ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర రాకేష్ మాట్లాడుతూ దేశంలో మోదీ విద్యారంగాన్ని భ్రష్టు పట్టించారని, పేపర్ లీకులు, స్కామ్ లు , పరీక్షలు రద్దు ద్వారా దేశ ప్రతిష్టను అంతర్జాతీయంగా పరువు తీశారని, నీట్ పేపర్ లీకైందనే నిజాలను బీహార్ ఎర్పాటు చేసిన సిట్ తెల్చిందని అన్నారు.లీకైనట్లు నిందితులు అంగీకరించిన తర్వాత కూడా కేంద్రం విచారణ చేయకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. కేవలం గ్రేస్ స్కోర్ కార్డు రద్దు చేసి వారికి పరీక్ష నిర్వహించి దీని నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. నీట్ పరీక్ష తో పాటు నెట్, నెట్ సిఐఎస్సిఆర్ పరీక్షలు రద్దుచేశారంటేనే విద్యా విధానం పట్ల చిత్తశుద్ధి అర్థం అవుతోంది అని అన్నారు. దేశంలో నూతన విద్యావిధానం పేరుతో విద్యారంగాన్ని కార్పోరేట్ శక్తులకు అప్పజెప్పే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు..తెలంగాణ రాష్ట్రంలో కూడా నీట్ లీకేజీ వల్ల విద్యార్థులు ర్యాంకులు మారి గందరగోళం ఏర్పడిందని, అత్యున్నత వైద్య విద్య అమ్మకానికి పెట్టారని విమర్శించారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, దేశ ప్రధాని విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కూడా ప్రైవేట్, కార్పోరేట్ ఫీజులు దందా నియంత్రణ చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో కొప్పు అభిలాష్, దినకర్, ఎన్ ఎస్ యు ఐ అజయ్ రెడ్డి బాను,రాకేష్, మధు నవీన్ బన్నీ వేణు మండల నాయకులు . పాల్గొన్నారు.

## ముస్తాబాద్ మండల ప్రత్యేక అధికారిగా జిల్లా ఉద్యానవన అధికారిని జ్యోతి బాధ్యతల స్వీకరణ



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -04(అక్షరం న్యూస్ )

రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యానవన శాఖ అధికారిని జ్యోతి ముస్తాబాద్ మండల ప్రత్యేక అధికారిగా గురువారం మండల పరిషత్ కార్యాలయంలో భాద్యతలను స్వికరించారు. ఆమెకు మండల అభివృద్ధి కార్యాలయ సిబ్బంది, అధికారులు పుష్పగుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికారు అనంతరం పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బందితో సమావేశమయ్యారు. బుదవారంతో మండల ప్రజా పరిషత్ నకు అధ్యక్ష, ఉపాధ్యక్ష ప్రాదేశిక నియోజకవర్గం, జిల్లా ప్రాదేశిక నియోజకవర్గ కాలపరిమితి ముగిసినందున రాష్ట్ర పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం మండలానికి జిల్లాస్థాయి అధికారులను ఇంచార్జి లుగా నియమించి ఉత్తర్వులు జారీ చేసింది అని దీనిలో భాగంగా ఇక్కడ పధవి బాధ్యత లు చేపట్టినట్లు తెలిపారు మండలంలో పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## సాధారణ కాన్పులు అయ్యేలా చర్యలు తీసుకోవాలి

**రేగళ్ల ,గట్టుమల్ల ఆరోగ్య కేంద్రం రికార్డులను తనిఖీ చేసిన వైద్య శాఖ అధికారులు**



భద్రాద్రి జిల్లా /లక్ష్మీదేవిపల్లి/ జులై.04/ అక్షరం న్యూస్బీ పిసి.పిఎన్.డిటి యాక్ట్ 1994 ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పిఓ ఎం.సి.హెచ్ డాక్టర్ చైతన్య, డిప్యూటీ డెమో ఎం.డి .ఫైజ్ మొహిద్దిన్ హెచ్చరించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎల్ .భాస్కర్ ఆదేశానుసారం వైద్య శాఖ అధికారులు రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు ఇండిజినియస్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ గట్టుమళ్ళను సందర్శించి, రికార్డులను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసూతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతినెల కాన్పులను నిర్వహించి సాధారణ కాన్పులు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గట్టు మల్లలో ఎఫ్ ఫార్మ్ పై ఆడిట్ నిర్వహించారు, ప్రతినెల ఎఫ్ఫార్మ్ ఆన్లైన్ చేసి ఐదో తారీకు లోపు దానిని డీఎం ఎండ్ హెచ్.ఓ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఓ.ఎంసి.హెచ్ డాక్టర్ చైతన్య, డిప్యూటీ డెమో ఎం.డి. ఫైజ్ మొహిద్దిన్ హెల్త్ ఎడ్యుకేటర్ టి. విజయ్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## బొగ్గు గనుల వేలంనీ నిలిపివేయాలి



రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూలై 04 అక్షరం న్యూస్:

బొగ్గు గనుల ప్రైవేటీకరణ వేళమ్మి వెంటనే నిలిపివేయాలని ఐఎన్టీయూసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి గురువారం మహా ధర్నా నిర్వహించారు. సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమం నిర్వహించి, ఆర్జీ-3 జిఎం ఎన్.సుధాకర్ రావుకి మెమోరండం అందజేశారు. బొగ్గు గనుల ప్రైవేటు కరణ వేలం పాటను వెంటనే నిలిపివేసి, తెలంగాణ కొంగు బంగారమైన సింగరేణి కి సంబంధించిన బొగ్గు బ్లాక్లను సింగరేణి సంస్థ కె కేటాయించాలనీ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనులను ప్రైవేటు పరం చేసే ఆలోచనను వెంటనే మానుకోవాలనీ, సింగరేణి నిధులు ఖర్చు చేసి శ్రావణ్ పల్లి గనినీ గుర్తిస్తే, ఆ గనినీ వేలం లేకుండా నామినేషన్ పద్ధతి ద్వారా సింగరేణి కేటాయించాలనీ కోరారు. సింగరేణి వందల కోట్ల లాభాల్లో, కేంద్రానికి రాష్ట్రానికి రాయల్టీ ద్వారా వందల కోట్ల రూపాయలు కట్టినట్లు గుర్తు చేశారు. రాబోయే కాలంలో 100 మిలియన్ టన్నుల బొగ్గు రావాలి అంటే ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ జి త్రి ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, సెంట్రల్ కమిటీ నాయకులు గడ్డం తిరుపతి యాదవ్, ఎల్లంకి రామారావు, భిక్ష నాయక్, మడ్డి రాజకుమార్, బ్రాంచ్ కార్యదర్శులు బెల్లం శ్రీను, సాయి కృష్ణ, కార్యదర్శులు మద్రి ఓదెలు, డి మంగయ్య, పిట్ కార్యదర్శులు జి వెంకటస్వామి, ఈ సదానందం, ఆర్ మనోహర్, కె ఎన్ చారి, మందల కొమురయ్య, కిషన్ నాయక్, భూపతి రమేష్ మరియు బ్రాంచ్ కమిటీ స్విట్ కమిటీ సేఫ్టీ కమిటీ మైన్ కమిటీ ఆర్.జి త్రీ కి సంబంధించిన నాయకులు కిషన్ రెడ్డి, బి రమేష్, టి మొగిలి పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూలై 04 అక్షరం న్యూస్

భవన నిర్మాణ కార్మికులకు గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఇప్పుడున్న ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి అన్నారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ.....గత ప్రభుత్వ కార్మిక శాఖ మంత్రి మరియు ఆర్థిక శాఖ మంత్రి అసెంబ్లీ సమావేశాలలో భవన నిర్మాణ కార్మికులకు బైకులు పంపిణీ చేస్తామని అలాగే హెల్త్ కార్డులు జారీ చేస్తామని జిల్లాకు ఒక కార్మిక సంక్షేమ భవనం కటిస్తామని హామీ ఇచ్చి విఫలమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చొరవ తీసుకొని వెంటనే వాటిని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే 50 సంవత్సరాలు నిండిన కార్మికులకు 5000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని పనిముట్లు కొనుక్కునేందుకు బ్యాంకు ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# జెడ్పీటీసీ ఎంపిపి ఎంపిటిసి ఆత్మీయ పదవీ విరమణ వీడ్కోలు







మహబూబాబాద్ జిల్లా గంగారం జూలై 4(అక్షరం న్యూస్) గంగారం మండలంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క గారి ఆదేశాలతో మండల పరిషత్, జిల్లా పరిషత్ ప్రజా ప్రతినిధులు పదవికాలం విజయవంతంగా ముగిసినందున గంగారం మండల ప్రజా ప్రతినిధులు గంగారం మండల ప్రజా పరిషత్ ప్రెసిడెంట్ సువర్ణపాక సరోజన జగ్గారావు, జడ్పీటీసీ ఈసం రమ సురేష్ ,వైస్ ఎంపీపీ ముడిగా వీరభద్ర పోతయ్య, ఎంపీటీసీ భద్రక్క ప్రభాకరన్న కోప్షన్ సభ్యులు ఎస్ కే సయ్యద్ గార్లను గురువారం జులై 04న గంగారం మండలం లో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ తరుపున జాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన ఎంపీపీ, జడ్పీటీసీ, వైస్ ఎంపీపీ ఎంపీటీసీ కోఆప్షన్, ప్రజా ప్రతినిధులు మండల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని జాడి వెంకటేశ్వర్లు కొనియాడారు. భవిష్యత్తులో తమవంతు బాధ్యతగా ప్రజా సమస్యల పరిష్కారం లో కృషిచేయాలన్నారు. విజయవంతంగా పదవీ కాలాన్ని పూర్తి చేసినందుకు గంగారం మండల ప్రజా ప్రతి నిధులు అందరికీ పూలమాలలతో మెమంటో,శాలువాతో సత్కారించి వీడ్కోలు శు భాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రజా జీవితంలోకి వచ్చిన తర్వాత.. అధికారం ఉన్నా లేకపోయినా ప్రజల కోసం పనిచేసేవాళ్లే నిజమైన రాజకీయ నాయకులని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు అన్నారు

రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క గారికి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించి ఘనంగా సన్మానం చేసిన మీ అందరకి పేరు పేరున ధన్యవాదములు తెలుపుచున్నాను . తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వమే 15ఏళ్ళు అధికారంలో ఉంటామని పదవి విరమణ ఆత్మీయ వీడ్కోలు సమావేశం లో గంగారం మండల ప్రజా పరిషత్ ప్రెసిడెంట్ సువర్ణపాక సరోజన జగ్గారావు ధీమావ్యక్తంచేశారు. పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో దరిద్రమైనా ఇబ్బందులతో పిచ్చి పిచ్చి పనులన్నీ చేసి ప్రజల చేత ఛీ కొట్టించుకున్నారని ఎంపీపీ అన్నారు. గతంలో కెసిఆర్ ప్రభుత్వం చేయని అభివృద్ధిని ఆరు నెలలలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించిందని, రాష్ట్ర మంత్రి వర్యులు అనసూయ సీతక్క గారి నాయకత్వం లో ములుగు నియోజకవర్గం తో పాటు గంగారం మండలని ఎంతో అభివృద్ధి చేస్తామని పదవి విరమణ ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు ఈ సందర్బంగా అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ, వైస్ ఎంపీపీ, కోఆప్షన్ సమావేశంని ఉద్దేచించి మాట్లాడినారు. మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముడిగా పోతయ్య, ప్రధాన కార్యదర్శులు రాదారపు కొమరయ్య, ధనసరి కమలహాసన్, కిసాన్ సెల్ అధ్యక్షులు ధనసరి సారయ్య, మహిళ అధ్యక్షురాలు ఈసం నర్సక్క కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ లు ఈసం సమ్మయ్య మద్దెల సాంబయ్య యూత్ ప్రెసిడెంట్ ముడిగా విజయ్, ఎస్ టీ సెల్ ప్రెసిడెంట్ భానోత్ సేవాలాల్ జనగాం రామస్వామి, భూర్కా శ్రీరాములు, పులసం సురేష్, ఈక సతీష్, భూక్యా బాలు,బోడ భోజ్యా, ఈసాల సారయ్య, సీతక్క అభిమానులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## రైతు అభిప్రాయం మేరకే ప్రభుత్వ రైతు భరోసా పథకం



జిల్లా సహకార వ్యవసాయ సంఘము జిల్లా అధికారి బుద్ధ నాయుడు

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్ -04(అక్షరం న్యూస్ )

రైతుల అభిప్రాయం మేరకే ప్రభుత్వ రైతు భరోసా పథకం అమలుపై సరికొత్త విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్నట్లు సహకార సంఘము జిల్లా అధికారి బుద్ధా నాయుడు నాయుడు తెలిపారుగురువారం రైతు భరోసా(రైతుబంధు) ఎన్ని ఎకరాల వారికి అమలు చేయాలనే దానిపై వ్యవసాయ శాఖ ఆదేశాల మేరకు గురువారం ముస్తాబాద్ మండల పరిధిలోని పోతుగల్ వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ తన్నీరు బాపు రావు ,ఆధ్వర్యంలో ప్రత్యేక సర్వసభ్య సమావేశంను పోతుగల్ రైతు వేదికలో నిర్వహించిన నేపథ్యంలో ఈ సమావేశం కు ముఖ్య అతిధిగా బుద్ధ నాయుడు హాజరయ్యారు ఈ సందర్భంగా రైతుల నుంచి రైతు భరోసా కు సంబంధించి సూచనలను అభిప్రాయ సేకరణను లిఖితపూర్వకంగా చేపట్టారు ఈ కార్యక్రమంలో రైతు భరోసాకు ఎన్ని ఎకరాలకు పరిమితి విధించాలి..? ఎంత చెల్లించాలి..? కౌలు రైతుల గుర్తింపు.., బోనస్ ఎవరికి చెల్లించాలి..? రైతు బీమా.. తదితర అంశాలపై పలువురు రైతుల అభిప్రాయాలు తీసుకున్నారు పడావు, గుట్ట భూములను ఇవ్వకుండా, ఐదెకరాల వరకు పంట సాగు చేసే వారికి పెట్టుబడి సాయం ఇవ్వాలని రైతులు అభిప్రాయం వ్యక్తం చేశారు. మరికొందరు రైతులు పదెకరాల వరకు రైతు భరోసా ఇవ్వాలని కోరగా..కౌలు రైతులకు రైతు భరోసా సాయం అందేలా చూడాలని, మరికొందరు సాగు చేసేవారందరికీ అందజేయాలని తీర్మానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా సహకార సంఘం అధికారి మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా( రైతుబంధు) లో ప్రతి సహకార సంఘంలోని సభ్యులు,రైతులు,ఆదర్శ రైతుల, అభిప్రాయం మేరకే ఎన్ని ఎకరాల వాళ్లకు,భరోసా ఇవ్వాలనే దానిపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టి పూర్తి నివేదిక ప్రభుత్వానికి పంపిస్తామన్నారు.

ఈ కార్యక్రమం లో జిల్లా సహకార సంఘం ఆడిటర్ రమాదేవి మండల వ్యవసాయ అధికారి వెంకటేష్, పోతుగల్ సహకార సంఘం సి ఈ ఓ కృష్ణ, సహకార సంఘం డైరెక్టర్లు సతీష్ చందర్ రావు, లక్ష్మణ్ రావు కుర్ర కీర్తన్,గన్నే నర్సింలు, మాధవ రావు సహకార సంఘ పరిధిలో ఉన్న వివిధ గ్రామాలకు చెందిన రైతులు, సహకార సంఘము సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా మైసమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన



కరీంనగర్, తిమ్మాపూర్ జులై 04 (అక్షరం న్యూస్)

మానకొండూర్ మండలం గంగిపల్లి గ్రామ శివారులో గంగిపల్లి,చెంజర్ల గ్రామాలకు చెందిన ఆటోడ్రైవర్లు దారిమైసమ్మ విగ్రహ ప్రతిష్టపన కార్యక్రమాన్ని నిర్వహించారు. గంగిపల్లి గ్రామానికి చెందిన పలువురు దాతలు మైసమ్మ ఆలయ నిర్మాణం కోసం విరాళాలు ఇవ్వగా ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేశారు. ఈ సందర్భంగా గురువారం దాతల సమక్షంలో ఆటో డ్రైవర్లు నూతనంగా నిర్మించిన ఆలయంలో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజల అనంతరం అమ్మవారికి బలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి సంపత్ గౌడ్, గంగిపల్లి మాజీ ఎంపీటీసీలు రంగు భాస్కరాచారి,చలిగంటి సంపత్, నాయకులు వాల అంజుత్ రావు, వాల ప్రదీప్ రావు, ఆటో యూనియన్ నాయకులు ములకల అశోక్, పంజాల సదయ్య గౌడ్, ములుకల వెంకటేష్, బుర్ర సంపత్ గౌడ్, గంగిపల్లి రమేష్, గంగిపల్లి కొమురెల్లి, దుడ్డెల రమేష్, ముక్కెర కుమార్, పిట్టల శ్రీనివాస్ ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## కీ.శే వంగవీటి మోహన్ రంగా 77వ జయంతి వేడుకలు...

ఖమ్మం/ తల్లాడ జూలై 4 (అక్షరంన్యూస్)

ఖమ్మం పట్టణంలోని మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహంలో ఖమ్మం జిల్లా మున్నూరుకాపు యువత అధ్యక్షులు డా. పారా ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో వంగవీటి రంగా అభిమానులు , కాపు యువత అధిక సంఖ్యలో పాల్గొని వంగవీటి రంగా 77వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి వంగవీటి రంగా చేసిన ఎన్నో మంచి పనులను గుర్తు చేసుకున్నారు . ఈ కార్యక్రమంలో కార్పొరేట్ రాపర్తి శరత్ , గౌరీశెట్టి వినోద్ , ఆర్ కె , సుంకర చిరంజీవి , తోట రమేష్ , కొట్టే రాజేష్ , రావూరి సురేష్ , షిర్డీ సాయి , పోతగాని రమన కుమార్ , క్రాంతి , అశ్విన్ , పారా ఉదయ్ కిరణ్ , ప్రసాద్ కళ్యాణ్ కాపు యువత మరియు అభిమానులు పాల్గొన్నారు .

## టిఆర్.వీకే.ఎస్ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడిగా కోడూరి ప్రకాష్



తెలంగాణ విద్యుత్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శిగా చారుగుండ్ల రమేష్ నియామకం

భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ జులై.04 /అక్షరం న్యూస్బీ హైదరాబాద్ లోని రాష్ట్ర కేంద్ర కార్యాలయం విద్యుత్ కార్మిక భవన్ మింట్ కాంపౌండ్ నందు టిఆర్.వీకే.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కెవి జాన్సన్ అధ్యక్షతన జరిగిన సీఈసీ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నాలుగు కంపెనీల అధ్యక్ష, కార్యదర్శులు ,కార్యవర్గ సభ్యులు ,రీజినల్ మరియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు ఇందులో భాగంగా టిఆర్.వీకే.ఎస్ సంఘం బీఆర్ఎస్ పార్టీకి అనుబంధ సంఘంగా కొనసాగుతూ ఉన్నదని, అట్టి అనుబంధాన్ని ఈరోజు నుంచి రద్దు చేసుకోవడం జరిగినదని అలాగే టిఆర్.వీకే.ఎస్ సంఘానికి గౌరవ అధ్యక్షురాలుగా ఈ రోజు వరకు కొనసాగిన కల్వకుంట్ల కవిత కు బదులుగా మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడూరి ప్రకాష్ ను నియమించడం జరిగినదని , ప్రస్తుతం టిఆర్.వీకే.ఎస్ సంఘం సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు జెన్కో కార్యదర్శిగా ఉన్న చారుగుండ్ల రమేష్ ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగిందని, అలాగే రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ గ ఎస్పి.డిసి.ఎల్ కంపెనీ కార్యదర్శి కరెంట్ రావు ను ,రాష్ట్ర సీనియర్ అదనపు ప్రధాన కార్యదర్శిగా గోపాల్ రావు ను ,రాష్ట్ర కోశాధికారిగా మోహన్ రెడ్డి నియమిస్తూ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేయటం జరిగినదని సమాచారం. దానితో పాటుగా గతంలో ఉన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొత్తం కూడా యధావిధిగా కొనసాగుతారని పేర్కొన్నారు. ఈ సమావేశం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నాలుగు కంపెనీల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, రీజినల్ మరియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మరియు సంఘ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కీ.శే వంగవీటి మోహన్ రంగా 77వ జయంతి



ఖమ్మం/ తల్లాడ జూలై 4 (అక్షరంన్యూస్)

ఖమ్మం పట్టణంలోని మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహంలో ఖమ్మం జిల్లా మున్నూరుకాపు యువత అధ్యక్షులు డా. పారా ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో వంగవీటి రంగా అభిమానులు , కాపు యువత అధిక సంఖ్యలో పాల్గొని వంగవీటి రంగా 77వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి వంగవీటి రంగా చేసిన ఎన్నో మంచి పనులను గుర్తు చేసుకున్నారు . వారి జయంతి సందర్భంగా మున్నూరుకాపు యువత జిల్లా అధ్యక్షులు డా. పారా ఉదయ్ మాట్లాడుతూ.... వంగవీటి రంగా 77వ జయంతి శుభాకాంక్షలు తెలియజేసి . వంగవీటి రంగా లాంటి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మా మున్నూరుకాపు కులంలో మేము ఉన్నందుకు గర్వంగా ఉన్నది అన్నారు . వంగవీటి రంగా లాగే మేము కూడా అయిన లో ఎదో కొంచెం మాకు తోచింత పేదలకు సహాయం సేవ కార్యక్రమాలు చేస్తాం అని అన్నారు . ఈ కార్యక్రమంలో కార్పొరేట్ రాపర్తి శరత్ , గౌరీశెట్టి వినోద్ , ఆర్ కె , సుంకర చిరంజీవి , తోట రమేష్ , కొట్టే రాజేష్ , రావూరి సురేష్ , షిర్డీ సాయి , పోతగాని రమన కుమార్ , క్రాంతి , అశ్విన్ , పారా ఉదయ్ కిరణ్ , ప్రసాద్ కళ్యాణ్ కాపు యువత మరియు అభిమానులు పాల్గొన్నారు .

## రూ.450కోట్ల రూపాయలతో ఔటర్ రింగ్ రోడ్డు మంజూరు చారిత్రాత్మకం

**రాష్ట్ర ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ : కొత్వాల**




భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ జులై.04/ అక్షరం న్యూస్‌బీ రూ.450 కోట్ల రూపాయలతో ఔటర్ రింగ్ రోడ్ మంజూరు చేయడం చారిత్రాత్మకమని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు కొనియాడారు. పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురంలో మండల అధ్యక్షులు కొండం వెంకన్న అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆరు గ్యారంటీల వాగ్ధానాలలో ఇప్పటికే ఐదు గ్యారంటీలు నెరవేర్చారన్నారు. ఇటీవల కొత్తగూడెం నియోజకవర్గంలోని పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి, భద్రాచలం నియోజకవర్గంలోని దుమ్ముగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి డయాలసిస్ కేంద్రాలను మంజూరు చేశారన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు కృషితో ఔటర్ రింగ్ రోడ్ మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ సహకార శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు కి కాంగ్రెస్ పార్టీ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల అధ్యక్షులు కొండం వెంకన్న, సొసైటీ డైరెక్టర్ చౌగాని పాపారావు, కాంగ్రెస్ నాయకులు కోండం పుల్లయ్య, బాదార్ల జోషి, గంధం నర్సింహారావు, కందుకూరి రాము, పైడిపల్లి మహేష్, పెండ్లి రామిరెడ్డి, కామచారి, చింతకాయల శ్రీను, బ్రహ్మచారి, బానోత్ బాలాజీ, అనిత, కవిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ రష్యా పర్యటన ఖరారు

**8నుంచి పది వరకు రష్యా, ఆస్ట్రియాల్లో పర్యటన**

**ప్రధాని పర్యటనప విదేశాంగశాఖ వెల్లడి**



న్యూఢిల్లీ,జూలై4అక్షరం న్యూస్

ప్రధాని నరేంద్ర మోదీ రష్యా పర్యటన ఖరారైంది. ఈ నెల 8-10వ తేదీల్లో ఆయన రష్యాతో పాటు ఆస్ట్రియాలో అధికారిక పర్యటన చేపట్టనున్నట్లు భారత విదేశాంగశాఖ ప్రకటించింది. గత అయిదేళ్లలో ప్రధాని మోదీకి రష్యా పర్యటన ఇది తొలిసారి కావడం గమనార్హం. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర తర్వాత మాస్కోను సందర్శించనుండటం ఇదే మొదటిసారి. అదేవిధంగా.. భారత ప్రధాని ఆస్ట్రియాకు వెళ్లడం 41 ఏళ్లలో ఇదే ప్రథమం. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ ఈ నెల 8, 9వ తేదీల్లో ఆ దేశంలో పర్యటించనున్నారు. 22వ భారత్- రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొంటారు. ఇరుదేశాల మధ్య సంబంధాలను నేతలిద్దరూ సమీక్షిస్తారు. ప్రాంతీయ, ప్రపంచ అంశాలపై చర్చలు జరుపుతారు. అనంతరం ఆస్ట్రియాను సందర్శించనున్నారు. స్థానిక నేతలతో సమావేశమవుతారు. అక్కడి వ్యాపార ప్రముఖులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. మాస్కో, వియన్నాల్లోని ప్రవాస భారతీయులతోనూ సంభాషిస్తారు‘ అని విదేశాంగశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రధాని మోదీ ఇంతకు మునుపు 2019లో రష్యాలో జరిగిన ఆర్థిక సదస్సుకు హాజరయ్యారు. వ్యూహాత్మక భాగస్వామ్యంలో భాగంగా ఇప్పటివరకు రష్యా, భారత్‌ల నడుమ 21 సార్లు వార్షిక భేటీలు జరిగాయి. చివరిసారిగా 2021 డిసెంబరులో దిల్లీ వేదికగా పుతిన్ ఈ చర్చల్లో పాల్గొన్నారు. మూడేళ్ల విరామం అనంతరం 22వ వార్షిక సమావేశం జరగనుంది. ఈ క్రమంలోనే ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని ముగించే విషయాన్ని కూడా పుతిన్‌తో మోదీ చర్చించే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు.

# సెమ్స్ ఒలంపియాడ్ లో నేషనల్ రాష్ట్రస్థాయి బహుమతులు అందుకున్న విశ్వభారతి విద్యార్థులు










జ్యోతి నగర్ జులై 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

హైదరాబాద్ రవీంద్రభారతిలో సెమ్స్ ఆర్గనైజేషన్ బుధవారం రాత్రి నిర్వహించిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఎన్టిపిసి రామగుండం విశ్వ భారతి విద్యాసంస్థల విద్యార్థులు జాతీయస్థాయి రాష్ట్రస్థాయి బహుమతులు అందుకున్నారు. సెమ్స్ కన్వీనర్ అరకాల రామచంద్రారెడ్డి, కో కన్వీనర్ ఎస్ ఎన్ రెడ్డి, నటులు కే.వి ప్రదీప్ చేతులమీదుగా జే వెంకట నారాయణ 8వ, నేషనల్ ఫస్ట్ ఎం అక్షయ 8వ సెకండ్, వివేష్ 5వ స్టేట్ ఫస్ట్, అమ్రిన్ 7వ స్టేట్ సెకండ్, పులి నిక్షిప్త 8వ స్టేట్ థర్డ్ , నూరుద్దీన్ 3వ స్టేట్ సెకండ్, అలీజా 3వ స్టేట్ థర్డ్, సారా ఫాతిమా 4వ స్టేట్ థర్డ్ , సహిస్తా మహావీన్ 9వ స్టేట్ 8వ ర్యాంకులు సాధించి ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. లక్షల మంది జాతీయ స్థాయిలో రాష్ట్రస్థాయిలో పరీక్షలు రాసిన విద్యార్థులలో మన రామగుండం విద్యార్థులు ర్యాంకులు సాధించి బహుమతులు పొందడం పట్ల విశ్వ భారతి విద్యాసంస్థల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్, హెడ్మాస్టర్ తిరుపతి గౌడ్ నోయల్ జోసెఫ్, ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ విద్యార్థులను, ఉపాధ్యాయులను తల్లిదండ్రులను అభినందించారు.సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధిస్తూ విశ్వభారతి, నవోదయ, సెయింట్ జోసెఫ్ విద్యాసంస్థలు ముందంజలో ఉంటున్నాయని తెలిపారు.

## నీట్ పరీక్షను రద్దు చేయొద్దు

**సుప్రీంలో పిటిషన్ వేసిన 56మంది ర్యాంకర్లు**

**8న విచారణ జరుపనున్న సుప్రీం కోర్టు**

న్యూఢిల్లీ,జూలై4 అక్షరం న్యూస్

నీట్-యూజీ 2024 పరీక్షలో అవకతవకలు, పేపర్ లీకేజీల వ్యవహారంపై దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టు త్వరలోనే విచారణ చేపట్టనుంది. ఈ నేపథ్యంలో తాజాగా 56 మంది నీట్ ర్యాంకర్లు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. నీట్ పరీక్షను రద్దు చేయకుండా కేంద్రంతోపాటు ఎన్‌టీఏను ఆదేశించాలని కోరారు. నీట్ వ్యవహారంపై ఇప్పటివరకు 26 పిటిషన్లు దాఖలు కాగా.. వీటన్నింటినీ జులై 8న సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరపనుంది. పరీక్ష రద్దు చేయడం అనేది నిజాయతీగా, కష్టపడి చదివే విద్యార్థులకు ఎంతో నష్టం చేస్తుంది. విద్యాహక్కు ఉల్లంఘనకూ దారితీస్తుంది. అందుకే నీట్-యూజీని రద్దు చేయకుండా కేంద్రంతోపాటు ఎన్‌టీఏకు ఆదేశాలివ్వాలని గుజరాత్‌కు చెందిన సిద్దార్థ్ కోమల్ సింగ్లాతోపాటు మరో 55 మంది విద్యార్థులు సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. దీంతోపాటు మే 5న నిర్వహించిన పరీక్షలో అవకతవకలకు పాల్పడిన వారిని గుర్తించి, కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర విద్యాశాఖను ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు.నీట్-యూజీ 2024 పరీక్షలో అవకతవకలు, లీకేజీ ఆరోపణల నేపథ్యంలో ఆ పరీక్షను రద్దు చేసి మళ్లీ కొత్తగా నిర్వహించాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. అభ్యర్థుల్లో 1563 మందికి గ్రేస్ మార్కులు కలపడం, నీట్‌ను రద్దు చేయడం, ఓఎంఆర్ షీట్లు అందకపోవడం, న్యాయస్థానం పర్యవేక్షణలో దర్యాప్తు వంటి అంశాలపై సుప్రీం కోర్టులో దాదాపు 26 పిటిషన్లు దాఖలయ్యాయి. వీటన్నింటిని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలో జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం జులై 8న విచారించనుంది.

## వైసీపీ నేతల సమావేశంలో పరస్పర విమర్శలు

**పార్టీ ఓటమికి మీరంటే మీరు అంటూ ఆరోపణలు**

విశాఖపట్టణం,జూలై4(అక్షరం న్యూస్

: విశాఖలో జరిగిన వైసీపీ నేతల సమావేశం ఆరోపణలు, ప్రత్యారోపణల తో రసాభాసగా మారింది. ఎన్నికల్లో పార్టీ ఘోర ఓటమికి కారణం మీరంటే మీరంటూ... ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకున్నారు. 40 శాతం ఓట్లు పార్టీకి పడినా నేతల నిర్వాకం వల్ల ఓడిపోయామని కేడర్ ఆవేదన వ్యక్తం చేసింది. నేతల తీరు మారకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని బహిరంగానే హెచ్చరికలు చేసింది. మరోవైపు వైసీపీ నేతలంతా గ్రూపులుగా విడిపోయి మరీ ఒకరిపై మరొకరు పరస్పర విమర్శలు చేసుకున్నారు. గుడివాడ అమర్ నాథ్ అనుకూల, వ్యతిరేక వర్గాలుగా విశాఖ వైసీపీ చీలిపోయింది. విశాఖ జిల్లా పార్టీ పగ్గాలను గుడివాడ అమర్‌నాథ్‌కి అప్పగించాలని ఓ వర్గం డిమాండ్ చేసింది. ఎండాడ వైసీపీ కార్యాలయంలో ఎన్నికల్లో ఓటమి తర్వాత నేతలు తొలిసారిగా సమావేశ మయ్యారు. మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఇక మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్, మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ తదితరులు డుమ్మా కొట్టారు.

## రాజ్యాంగ ఉల్లంఘనలో మోడీ ఫస్ట్

- **ఉల్టా కాంగ్రెస్‌పై ఆరోపణలు దారుణం**
- **సభను తప్పదోవ పట్టించేలా మోడీ వ్యాఖ్యలు**
- **స్పీకర్‌కు లేఖ రాసిన కాంగ్రెస్ నేత మాణిగం ఠాకూర్**



న్యూఢిల్లీ,జూలై4(అక్షరం న్యూస్

రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతున్న మోడీ ప్రభుత్వం ..రాజ్యాంగానికి అతిపెద్ద వ్యతిరేకి కాంగ్రెస్ పార్టీయేనని మోడీ చేస్తున్న ఆరోపణలపై కాంగ్రెస్ మండిపడింది. ప్రజల్ని తప్పుదోవ పట్టించేందుకు కల్లబొల్లిమాటలు చెబుతోందని ప్రధాని మోదీ విమర్శించిన నేపథ్యంలో.. కాంగ్రెస్ పార్టీ లేఖాస్త్రం సంధించింది. మోదీ, భాజపా ఎంపీ అనురాగ్ ఠాకూర్ సత్యదూరమైన ప్రకటనలు చేస్తూ సభను తప్పుదోవ పట్టించారని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు కాంగ్రెస్ సీనియర్ నేత మాణికం ఠాగూర్ లేఖ రాశారు. రాజ్యాంగంలోని 115(1) నిబంధన ప్రకారం వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిబంధనల ప్రకారం ఎవరైనా ఎంపీ సభలో అసత్య ప్రకటనలు చేస్తే.. సభాముఖంగా వాటిని తూర్పారబెట్టాలని ఎవరైనా సభ్యులు భావించినప్పుడు ఈ అంశాన్ని లేవనెత్తక ముందే సభాపతికి లేఖ రాయాల్సి ఉంటుంది. చర్చ జరిపిన తర్వాత ఆ ప్రకటనలు తప్పని నిరూపిస్తే.. రికార్డుల నుంచి ఆ వ్యాఖ్యలను తొలగిస్తారు. మంగళవారం ప్రధాని మోదీ లోక్‌సభలో మాట్లాడుతూ.. మహిళలకు నెలకు రూ.8,500 ఇస్తామని కాంగ్రెస్ తప్పుడు వాగ్దానం చేసిందని అన్నారు. ఈ అంశాన్ని ఠాకూర్ లేఖలో ప్రస్తావించారు.

విజయం సాధించి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఇస్తామని చెప్పామని, అది తప్పుడు వాగ్దానం ఎలా అవుతుందని ప్రశ్నించారు?ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఒంటరిగా పోటీ చేసిన రాష్ట్రాల్లో 16 చోట్ల ఓట్ షేర్ పడిపోయిందని మోదీ అన్నారని, అయితే, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ తదితర రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఓట్ షేర్ అనూహ్యంగా పెరిగిందని, మోదీవి తప్పుడు ప్రకటనలు కాదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో ఆర్మీ జవాన్లకు బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లను కేంద్రం సమకూర్చలేదని ప్రధాని మోదీ అనడం ఏమాత్రం సరికాదని, అప్పట్లో బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ల కొరత ఉన్న మాట వాస్తవమే అయినప్పటికీ, అసలు జాకెట్లే లేవని చెప్పడం సమంజసం కాదన్నారు. ముంబయి దాడుల సమయంలో స్థానిక పోలీసులకు కూడా బు÷-లలెట్ ప్రూఫ్ జాకెట్లు సమకూర్చామని చెప్పారు. ఇండియన్ ఆర్మీకి ÷టైర్ జెట్‌లను అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వలేదని మోదీ చెప్పడంలో ఎలాంటి వాస్తవం లేదని, యూపీఏ అధికారంలో ఉన్నప్పుడు జాగ్వార్, మిగ్ 29, ఎస్‌యూ-30, మిరాజ్-2000 లాంటి ÷టైర్ జెట్‌లతో న్యూక్లియర్ బాంబులు, అగ్ని, పృథ్వీ, అకాశ్, నాగ్, త్రిశూల్ ఆ తర్వాత బ్రహ్మోస్ లాంటి అద్భుత క్షిపణులు అందుబాటులో ఉన్నాయన్నారు. భాజపా అధికారంలోకి వచ్చిన తర్వాత దారిద్య్రరేఖకు దిగువన ఉన్న 25 కోట్ల మందిని అభివృద్ధి పథంవైపు నడిపంచామన్న ఠాకూర్ వ్యాఖ్యల్లోనూ నిజం లేదన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా మోదీ పని చేస్తున్నారని పాలక పక్షం గొప్పలు చెప్పుకుంటోందని, వివిధ రాష్ట్రాల ఎన్నికల ప్రచారాలకు వెళ్లిన మోదీ.. ఏ రకమైన సెలవులు తీసుకొని వెళ్లారో సభకు చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ఇలా అధికార భాజపా అసత్య ప్రకటనలు రికార్డులో ఉంచుతూ.. నిజం మాట్లాడిన ప్రతిపక్ష నేత రాహుల్ వ్యాఖ్యలను ఎలాంటి చర్చ లేకుండానే రికార్డుల నుంచి తొలగించడం సరికాదని ఠాకూర్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చకు బుధవారం రాజ్యసభలో మోదీ సమాధానమిస్తూ.. రాజ్యాంగాన్ని కాపాడడమనే అంశంపై ఎన్నికల్లో పోరాడినట్లు విపక్షం చెప్పడాన్ని తప్పుబట్టిన సంగతి తెలిసిందే.

# పటాన్ చెరు మండల ప్రత్యేక అధికారి గా దేవుజా...



హైదరాబాద్, జూలై 04అక్షరం న్యూస్

మండల ప్రత్యేక అధికారి గా బాధ్యతలు స్వీకరించిన జిల్లా అధికారి దేవుజా పటాన్ చెరు మండల ప్రత్యేక అధికారిగా సంగారెడ్డి జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి గురువారం పటాన్ చెరు మండల స్పెషల్ ఆఫీసర్ బాధ్యతలు స్వీకరించారు. పటాన్ చెరు మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో యాదగిరి,ఎంపీఓ హరిశంకర్ గౌడ్ కార్యాలయ సిబ్బంది, బాధ్యతలు స్వీకరించిన దేవుజా కు పూల బొకే ఇచ్చి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా పటాన్ చెరు మండల స్పెషల్ ఆఫీసర్ దేవుజా మాట్లాడుతూ.. మండల అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములై పనిచేయలన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నానో మెటీరియల్స్ కు పెరుగుతున్న ప్రాధాన్యత...

**గీతం అతిథ్య ఉపన్యాసంలో సదరన్ డెన్మార్క్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ వై.కె.మిశ్రా**



హైదరాబాద్, జూలై 04అక్షరం న్యూస్

నానో మెటీరియల్స్ కు ప్రాధాన్యత పెరుగుతోందని, వాటిపై విశేష రీతిలో పరిశోధనలు జరుగుతున్నట్టు దక్షిణ డెన్మార్క్ విశ్వవిద్యాలయంలోని స్మార్ట్ మెటీరియల్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ యోగేంద్ర కుమార్ మిశ్రా చెప్పారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ 'అధునాతన సాంకేతికతల కోసం టెట్రా పోడ్స్-ఆధారిత స్మార్ట్ మెటీరియల్స్' అనే అంశంపై గురువారం ఆయన ఆతిథ్య ఉసన్యాసం చేశారు.స్మార్ట్ 3డీ నానో మెటీరియల్స్ అభివృద్ధిలో సంక్లిష్ట ఆకారపు నానోస్ట్రక్చర్ల ప్రాముఖ్యత గురించి ప్రొఫెసర్ మిశ్రా వివరించారు. జింక్ ఆక్సైడ్ టెట్రాపోడ్ లను సంశ్లేషణ చేయడం కోసం జ్వార-ఆధారిత ఒక అడుగు (సింగిల్-స్టెప్) విధానాన్ని ఆయన ప్రముఖంగా ప్రస్తావించడంతో పాటు వివిధ సాంకేతిక అనువర్తనాలలో వాటి బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శించారు. ఈ టెట్రా పొడ్ లు అనువైన సిరామిక్స్ రూపంలో సూక్ష్మ రంధ్రం గల పరస్పరం అనుసంధానించిన త్రీడీ నానో నెట్ వర్క్ లను రూపొందించడానికి అనుకరణాలుగా ఇవి ఉపకరించడంతో పాటు ఆవిష్కరణలకు కొత్త అవకాశాలను తెరుస్తాయన్నారు.అంతేకాకుండా, కార్బన్లు, నైట్రెయిడ్ లు, ఆక్సైడ్ లు, పాలిమర్లు, హైడ్రోజెల్స్ వంటి విస్తృత శ్రేణి పదార్థాలను ఉపయోగించి బోలు టెట్రాపోడల్ 3డీ నెట్ వర్క్ ల తయారీకి ఈ 3డీ నెట్ వర్క్ ల త్యాగపూరిత టెంప్లేట్లుగా ఎలా ఉపయోగపడతామో ప్రొఫెసర్ మిశ్రా ప్రదర్శించారు.ఈ ప్రత్యేకమైన వ్యూహం 3డీ నానో మెటీరియల్స్ ఇంజనీరింగ్, అధునాతన సాంకేతిక అనువర్తనాల కోసం అద్భుతమైన అవకాశాలను అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు లేవనెత్తిన సందేహాలకు ఆయన సుదీర్ఘ వివరణ ఇచ్చి, వారిని సమాధానపరిచారు.తొలుత, భౌతికశాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సయన్ చౌధరి అతిథిని పరిచయం చేసి, కార్యక్రమాన్ని నిర్వహించారు. భౌతిక-రసాయన శాస్త్రాల విభాగాధిపతులు ప్రొఫెసర్ టి. విశ్వం, డాక్టర్ గౌసియా బేగంలు స్మార్ట్ మెటీరియల్స్ రంగంలో చేసిన విలువైన కృషిని గుర్తిస్తూ ప్రొఫెసర్ మిశ్రాను సత్కరించారు.

## ప్రాథమిక పశు వైద్యశాల నందు ఆపీస్ సబర్డినేట్ పి మోషయ్య ఉరివేసుకుని చనిపోయాడు



హైదరాబాద్, జూలై 04అక్షరం న్యూస్

చింతలపాలెం మండల కేంద్రంలో దొండపాడు గ్రామం లోని ప్రాథమిక పశువైద్య కేంద్రంలో ఆపీస్ సబర్డినేట్ గా పని చేస్తున్నటువంటి పెరుమాళ్ల మోషయ్య,తండ్రి వీరయ్య, వయస్సు 51 సంవత్సరాలు. ఈరోజు ఉదయం 6 గంటల సమయంలో ప్రాథమిక పశు వైద్య కేంద్రం యొక్క వరండాలో గల కొక్కానికి చీరతో ఉరివేసుకొని ఉండగా ఊరిలో ఉన్న రైతులు అతని తండ్రి వీరయ్యకు చెప్పగా అతను వెళ్లి చూసేసరికి చనిపోయి ఉన్నాడు. అతనికి మ్యారేజ్ అయి ఇద్దరు పిల్లలు కలరు. ఇతనికి మందు బాగా తాగే అలవాటు ఉంది అంతేగాక ఫ్యామిలీ నుంచి గత పది సంవత్సరాలుగా దూరంగా ఉంటున్నాడు.ఇతను డ్యూటీకి కూడా సరిగా రావడం లేదు. అతని తండ్రి పెరుమాళ్ళ వీరయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది.

# సత్తుపల్లి ప్రెస్ క్లభ్ అధ్యక్ష,కార్యదర్శులను సన్మానించిన ఎం.ఎల్.ఏ మట్టా దంపతులు





- **నూతన కార్యవర్గానికి అండగా ఉంటాం**
- **ఎం.ఎల్.ఏ మట్టా దంపతులు**
- **టి.యూ.డబ్ల్యూ.జే(ఐ.జేయూ) అనుబంద సత్తుపల్లి ప్రెస్ క్లబ్ ఏకగ్రీవం**
- **అధ్యక్షుడిగా బి.వి రామారావు(టి.వి-9),ప్రదాన కార్యదర్శిగా చక్రపు త్రిమూర్తులు(వార్త)**

హైదరాబాద్, జూలై 04అక్షరం న్యూస్

సత్తుపల్లి ప్రెస్ క్లబ్ 2024-2026 నూతన కమిటీ టి.యూ.డబ్ల్యూ.జే(ఐ.జే.యూ) అనుబందంతో గురువారం ఏకగ్రీవంగా ఎన్నికైంది.నూతనంగా ఎన్నికైన సత్తుపల్లి ప్రెస్ క్లబ్ అద్యక్ష,కార్యదర్శులను సత్తుపల్లి శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయి,జిల్లా కాంగ్రెస్ నాయకుడు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్ దంపతులు శాలువాతో ఘనంగా సత్కరించి,మిఠాయిలు తినిపించారు.నూతన ప్రెస్ క్లబ్ కమిటీకి అండగా ఉంటామని,ఏ సమయంలోనైనా పాత్రికేయులకు తమ పూర్తి మద్దతు ఉంటుందన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస రెడ్డి ఆశీస్సులతో, టి.యూ.డబ్ల్యూ.జే(ఐ.జే.యూ) రాష్ట్ర అద్యక్షుడు విరాహత్ అలి,ప్రదాన కార్యదర్శి కట్టెకోల రాంనారాయణ,జిల్లా అద్యక్షుడు వనం వెంకటేశ్వరరావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు,జిల్లా ఉపాద్యక్షుడు షేక్ ఖాదర్ బాబాల సలహా,సూచనల మేరకు సత్తుపల్లి ప్రెస్ క్లబ్ 2024-2026 నూతన కమిటీ నియామకం గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా బి.వి.రామారావు టీవీ9.ప్రదాన కార్యదర్శిగా చక్రపు .త్రిమూర్తులు(వార్త)

ఉపాద్యక్షులుగా బట్రా శ్రీనివాసరావు(బెస్ట్ న్యూస్), క్రాంతి ( 6.టీవీ),ఎస్.కె మునీర్ (సి.కె న్యూస్),సహాయక కార్యదర్శిగా ఐ శ్రీనివాసరావు (జ్యోతి న్యూస్) , తడికమళ్ల అప్పారావు (న్యూస్ పాయింట్ 9) , ప్రచార కార్యదర్శిగా కోటా అశోక్ రాజా (తెలంగాణ), కోశాధికారిగా కందుల గురవయ్య (10టివి),

సహాయ కోశాధికారిగా - ఎస్.కె పాషా, జెమిని సతీష్ (జర్నలిస్ట్ టివి),(డివిజన్ అధ్యక్షుడు ఎలక్ట్రానిక్ మీడియ) బి.రామకృష్ణ (ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి)లు, ప్రెస్ క్లబ్ ఈ.సి మెంబర్ లిగా టి.రాంబాబు(సి.వి.ఆర్),

పూరేటి శ్రీనివాసరావు (ప్రజా జ్యోతి) తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మగడ్డ శ్రీకాంత్,రాంప్రసాద్,సూర్య గుంట్రు,రమణ,జంగం కిరణ్ కుమార్,కృష్ణ' చారీ,శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రాయల కుటుంబానికి సండ్ర పరామర్శ



హైదరాబాద్, జూలై 04అక్షరం న్యూస్

ఖమ్మం జిల్లా,సత్తుపల్లి నియోజకవర్గంలోని వేంసూరు మండలం, లచ్చన్న గూడెం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు, స్వాతంత్ర సమరయోధులు, మాజీ సర్పంచ్ రాయల సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం సత్తుపల్లి పట్టణంలో గల రాయల నివాసానికి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య చెరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి, రాయల చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. సండ్ర వెంట వేంసూర్ ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, డి.సి.సి.బి డైరెక్టర్ లు గొర్ల సంజీవరెడ్డి, చల్లగుండ్ల కృష్ణయ్య, మాధురి మధు, గుత్తా శ్రీనివాస్, పవన్ తదితరులున్నారు.

## నేడు కలెక్టర్ కార్యాలయం ముట్టడి

**బొగ్గు బ్లాకుల వేలాన్ని ఆపాలంటూ సి.పి.ఐ అద్వర్యంలో ఆందోళన**




హైదరాబాద్, జూలై 04అక్షరం న్యూస్

కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీకి గత ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా,తమ విధానాలను కొనసాగిస్తూ బొగ్గు బ్లాకులను వేలం వేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని, దేశంలోని వివిధ రాష్ట్రాల్లో 60 బొగ్గుబ్లాకులను వేలానికి పెట్టారని ,తక్షణమే వేలాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సత్తుపల్లి నియోజకవర్గ సి.పి.ఐ పార్టీ ఆద్వర్యంలో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించి, ధర్నా నిర్వహించనున్నట్లు సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు దండు ఆదినారాయణ తెలిపారు.గురువారం సత్తుపల్లి పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద బొగ్గు బ్లాకుల వేలాన్ని ఆపాలంటూ ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా అంబానీ ,అదానీ ల కార్పొరేట్ కంపెనీలకు అప్పగించేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. దీన్ని భారత కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని, 1,50,000 మంది ఉద్యోగులు ఉన్న సింగరేణిని 40 వేలకు తీసుకొచ్చి , ఉన్న బ్లాక్ లను కూడా ప్రైవేట్ పరం చేసేందుకు కుట్ర చేస్తుందని, సింగరేణి రక్షణలో బాగంగా వేలాన్ని వ్యతిరేకిస్తూ నేడు ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించనునట్లు దండు తెలిపారు .ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి టి యోబు, పట్టణ కార్యదర్శి నిమ్మటూరి రామకృష్ణ, కోలేటి వెంకటేశ్వరరావు, ప్రభాకర్, వెంకటేశ్వరరావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సంస్థల బంద్ విజయవంతం

**- ఎన్.ఎస్.యూ.ఐ నియోజకవర్గ అద్యక్షుడు సందీప్ గౌడ్**





హైదరాబాద్, జూలై 04అక్షరం న్యూస్

నీట్ పరీక్ష రద్దు చేసి,మళ్ళీ నిర్వహించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఎన్.ఎస్.యూ.ఐ ఆద్వర్యంలో గురువారం నిర్వహించిన విద్యా సంస్థల బంద్ విజయవంతమైంది.ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర అధ్యక్షుడు ,ఎం.ఎల్.సి బలమూరి వెంకట్ పిలుపు మేరకు,సత్తుపల్లి నియోజకవర్గ అద్యక్షుడు సందీప్ గౌడ్ పట్టణంలోని విద్యా సంస్థల బంద్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్ధి సంఘాల నాయకులు మాట్లాడుతూ నీట్ పరీక్ష రద్దు చేసి మళ్ళీ నిర్వహించాలని కోరుతూ విద్య సంస్థల బంద్ చేయడం జరిగిందని, నీట్ పరీక్ష రద్దు చేసి మళ్ళీ నిర్వహించే వరకు ఎన్.ఎస్.యూ.ఐ పోరాటం ఆగదన్నారు..అదే విధంగా నీట్ పరీక్ష రద్దు విషయంలో కేంద్ర ప్రభుతం స్పందించక పోతే పెద్ద ఎత్తున నిరసనలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సాయి గోవర్ధన్, వలి, దినేష్, తేజ, వర్దెబోయిన యశ్వంత్ కుమార్, వెంకటేశ్వర రెడ్డి, కొల్లి అక్షయ్, సతీష్ రెడ్డి ,హేమంత్, పవన్ కుమార్ ,భాను తదితరులు పాల్గొన్నారు.


## ప్రమాదవశాత్తు నీట మునిగి వ్యక్తి మృతి...



హైదరాబాద్, జూలై 04అక్షరం న్యూస్

ప్రమాదవశాత్తు నీట మునిగి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన ఏడుపాయల ఆలయ సమీపంలోని వనదుర్గా ప్రాజెక్టులో గురువారం చోటు చేసుకుంది.ఎస్సై నరేష్ తెలిపిన కథనం ప్రకారం...కౌడిపల్లి గ్రామానికి చెందిన బర్ల రాజు (28) ఓ ఛానల్ రిపోర్టర్ గా పని చేస్తున్నాడు.గురువారం మిత్రులతో కలిసి ఏడుపాయలకు వచ్చాడు.దర్శనం అనంతరం ఆలయ సమీపంలోని ఘనపురం ఆనకట్ట వద్దకు వెళ్లి స్నేహితులు ప్రాజెక్టుపై ఉండగా రాజు స్నానం చేసేందుకు నీటిలోకి దిగాడు.స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు నీట మునిగిపోయాడు.అక్కడే ఉన్న స్నేహితులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గజ ఈతగాళ్లతో గాలించగా నీటిలో మృతదేహం లభ్యమైంది.మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.మృతుడి తల్లి బూదెమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

# నివేదా..35 చిన్నకథ కాదు




హైదరాబాద్, జూలై 04 (అక్షరం న్యూస్

నిన్నుకోరి, జై లవకుశ, వకీల్ సాబ్, శాకినీ డాకినీ సినిమాలతో తెలుగు ప్రేక్షకులను మెప్పించిన నివేదా థామస్ ఈ మధ్య కాలంలో కాస్త సినిమాలను తగ్గించింది. తాజాగా '35 చిన్న కథ కాదు' సినిమాలో నటించింది. ఆ సినిమాకి సంబంధించిన పోస్టర్ ను విడుదల చేసిన సమయంలో సోషల్ మీడియాలో రకరకాలుగా పుకార్లు షికార్లు చేశాయి. సినిమాలో నివేదా భార్యగా, తల్లిగా కనిపించబోతుంది. అందుకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియా ద్వారా చిత్ర యూనిట్ సభ్యులు షేర్ చేయడంతో చాలా మంది కూడా నివేదా పెళ్లి అయ్యిందని, ఇతడే భర్త అన్నట్లుగా ప్రచారం చేశారట. ఆ విషయాన్ని నివేధా తాజా కార్యక్రమంలో చెప్పుకొచ్చింది. ఒబెనీ ఖీ|జీట – అంబానీల సంగీత్‌ని ఊపేయడానికి దిగాడు! ఈ సినిమా టీజర్ రిలీజ్ ఈవెంట్ లో నివేదా మాట్లాడుతూ... ఈ సినిమా ప్రమోషన్ లో భాగంగా సోషల్ మీడియాలో షేర్ చేసిన ఒక ఫోటోను చూసి చాలా మంది నాకు పెళ్లి అయ్యిందని ప్రచారం చేశారు. ఆ విషయాలను మా అమ్మ నా వద్దకు తీసుకు వచ్చింది. అమ్మ ఆ ఫోటోలను నాకు పంపించింది. నాకు మీరు ఎప్పుడు సంబంధం చూశారు అన్నాను. ఈ సినిమాలో విశ్వదేవ్ కి భార్యగా నివేదా థామస్ నటించింది. అతడిని చూపిస్తూ నాకు పెళ్లి అయ్యింది, ఇతడే నా భర్త, వీళ్లు ఇద్దరు నా పిల్లలు అంటూ సరదాగా వ్యాఖ్యలు చేసింది. తిరుపతి నేపథ్యంలో సాగే ఈ సినిమాను రానా సమర్పిస్తున్నాడు. నంద కిషోర్ ఇమాని దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా లో నివేదా నటన సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని చిత్ర యూనిట్ సభ్యులు అంటున్నారు.

# జీబ్రా సినిమాలో సత్య డిఫరెంట్ రోల్




హైదరాబాద్, జూలై 04 ( అక్షరం న్యూస్

టాలీవుడ్ నటుడు సత్యదేవ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'జీబ్రా' సినిమాకు ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన మోషన్ పోస్టర్ అందరిని ఆకట్టుకుంది. ఇదిలావుంటే సత్యదేవ్ పుట్టినరోజు సందర్భంగా మూవీ నుంచి బర్త్ డే విషెస్ తెలుపుతూ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ మూవీలో సత్య సూర్య అనే పాత్రలో కనిపించబోతున్నాడు.యాక్షన్ క్రైమ్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రోడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. త్వరలోనే ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించనున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ చిత్రంలో సత్యదేవ్‌కు జోడీగా ప్రియా భవానీ శంకర్, నటిస్తుంది. పుష్ప సినిమాతో ఫేమస్ అయిన ధనంజయ (జాలిరెడ్డి) ఈ సినిమాలో కీలకపాత్ర పోషిస్తున్నాడు. కాగా ఈ చిత్రాన్ని ఓల్డ్ టౌన్ పిక్చర్స్, పద్మ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఎస్‌ఎన్ రెడ్డి, బాలసుందరం, దినేష్ సుందరం సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

# అందగన్ పేరుతో అంధధూన్ రీ మేక్

హైదరాబాద్, జూలై 04 ( అక్షరం న్యూస్




ఆరేండ్ల క్రితం బాలీవుడ్‌లో వచ్చి సంచలన విజయం సాధించిన చిత్రం 'అంధధూన్' దానిని ఇప్పటికే తెలుగు, మలయాళ, కన్నడ సినిమాల్లో రిమేక్ చేసి విడుదల కూడా చేశారు. అయితే అదే సమయంలో తమిళంలోనూ ప్రశాంత్ హీరోగా 'అందగన్' పేరుతో మొదలు పెట్టారు. ప్రశాంత్ తండ్రి ప్రముఖ డైరెక్టర్ త్యాగరాజన్ తన సొంత నిర్మాణ సంస్థ స్టార్ మూవీస్ పతాకంపై నిర్మిస్తూ, దర్శకత్వం వహించారు. అయితే చాలాకాలం తర్వాత ఈ సినిమా నుంచి అప్డేట్ వచ్చింది. తాజాగా ఈ చిత్రాన్ని ఆగస్టులో విడుదల చేయనున్నట్టు అధికారికంగా ప్రకటించారు. అయితే, విడుదల తేదీపై మాత్రం స్పష్టత ఇవ్వలేదు.

ఈ 'అందగన్' చిత్రంలో హిందీలో ఆయుష్మాన్ ఖురానా పోషించిన పాత్రను ప్రశాంత్ చేస్తుండగా రాధికా ఆప్టే పాత్రలో ప్రియా ఆనంద్ టబు పాత్రను సిమ్రాన్ చేస్తుండగా ఇతర ముఖ్య పాత్రల్లో కార్తీక్, యోగిబాబు, ఊర్వశి, కేఎస్ రవికుమార్, మనోబాలా, వనిత విజయకుమాన్, సెమ్మలర్, పూవైయార్ తదితరులు నటించారు. రవియాదవ్ ఛాయాగ్రహణం అందించిన ఈ చిత్రానికి సంతోష్ నారాయణన్ సంగీతం సమకూర్చారు. ఇదిలాఉండగా ఈ సినిమా షూటింగ్ 2021 జూన్‌లోనే పూర్తయింది. కానీ, పలు కారణాలతో ఈ సినిమా విడుదలలో తీవ్ర జాప్యం నెలకొంది. సంక్రాంతికి ఈ చిత్రం పోస్టర్‌ను విడుదల చేయగా, ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. ఈ నేపథ్యంలో ఈ సినిమాను ఆగస్టులో విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. కాగా, అగ్ర హీరో విజయ్ నటించిన 'ది గోట్' చిత్రంలో ప్రశాంత్ ఓ ముఖ్య పాత్రను పోషించగా ఈ చిత్రం సెప్టెంబరులో విడుదల కానుంది.

# చిత్రోదయం

# శరవేగంగా విశ్వంభర షూటింగ్

## మ్యూజిక్ సిట్టింగిలో కూర్చున్న చిరు



హైదరాబాద్, జూలై 04 ( (అక్షరం న్యూస్

మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం వశిష్ఠ దర్శకత్వంలో విశ్వంభర సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే. వచ్చే ఏడాది సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమాకు సంబంధించిన మ్యూజిక్ సిట్టింగ్స్ జరుగుతున్నాయి. అందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఒకప్పుడు మ్యూజిక్ సిట్టింగ్స్ ను చిత్ర యూనిట్ సభ్యులు అంతా కలిసి కూర్చుని నిర్వహించే వారు. కానీ ఇప్పుడు మాత్రం విదేశాల్లో, ఎక్కడో హాలీడే స్పాట్స్ లో దర్శకుడు మరియు సంగీత దర్శకులు మాత్రమే పాల్గొంటున్నారు. ఆ పద్దతికి స్వస్థి చెప్పి మెగాస్టార్ ఇలా ఎ÷–లాన్ చేశారు. ఒబెనీ ఖీ|జీట – అంబానీల సంగీత్‌ని ఊపేయడానికి దిగాడు! దర్శకుడు, సంగీత దర్శకుడితో పాటు హీరో చిరంజీవి మరియు ఇతర సాంకేతిక వర్గం కూడా ఈ మ్యూజిక్ సిట్టింగ్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిరంజీవి పాత సినిమాలకు చెందిన కొన్ని పాటలను కీరవాణి తన టీం తో పాడటంతో పాటు సంగీత కచేరి నిర్వహించారు. సంగీత దర్శకుడు కీరవాణి సంగీత కచేరికి సంబంధించిన వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఆ రోజులను గుర్తు చేస్తూ చిరంజీవి ఈ వీడియోను షేర్ చేయడంతో పాటు కీరవాణికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశాడు. అందరు హీరోలు దర్శకులు ఇలాగే ఎ÷–లాన్ చేస్తే బాగుంటుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.మరోవైపు సోషియో ఫాంటసీ మూవీ 'విశ్వంభర' సినిమా పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సినిమా డబ్బింగ్ వర్క్ మొదలైనట్లు నిర్మాణసంస్థ ఓ అప్‌డేట్ షేర్ చేసింది. దీనికి సంబంధించిన పనులు ఈరోజు ప్రారంభమయ్యాయని పేర్కొంది. షూటింగ్‌తో పాటు పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయని తెలిపింది. ప్రేక్షకులంతా జనవరి 10న అద్భుతమైన అనుభూతిని పొందడానికి సిద్ధంగా ఉండాలని కోరింది. యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై దాదాపు రూ.200 కోట్ల భారీ బ్జడెట్‌తో 'విశ్వంభర' తీర్చిదిద్దుతున్నట్లు టాక్. చిరంజీవి కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో రూపొందుతున్న సినిమాగా ఇది నిలిచిపోనుంది. అంతేకాదు, సోషియో ఫాంటసీ మూవీ కావడంతో వీఎఫ్ఎక్స్‌పై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నట్లు సమాచారం. ఇక ఈ చిత్రంలో ఐదుగురు హీరోయిన్స్ ఉండనున్నట్లు ఎప్పటినుంచో టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌లో స్టార్ హీరోయిన్ త్రిష , ఆషికా అధికారికంగా జాయిన్ అయ్యారు. సురభి, ఇషా చావ్లా, మీనాక్షి చౌదరి పేర్లను త్వరలోనే ప్రకటించే అవకాశం ఉంది. సంగీత దర్శకుడు కీరవాణికి చిరంజీవి శుభాకాంక్షలు తెలిపారు. 'విశ్వంభర' మ్యూజిక్ సిట్టింగ్స్‌కు సంబంధించిన వీడియోను ఆయన పంచుకున్నారు. 'గతంలో పాటలు కంపోజ్ చేయాలంటే డైరెక్టర్ ఆధ్వర్యంలో మూవీ టీమ్ అంతా కూర్చొని పాటల గురించి చర్చించేది. ఆ తర్వాత పాటన్ను ÷నైల్ చేసేవారు. కానీ, ఇప్పుడు ఆ రోజులు మారిపోయాయి. 'విశ్వంభర'తో మళ్లీ ఆ ఆనవాయితీని కీరవాణి గుర్తుచేశారని ఆ వీడియోకు చిరు బ్యాక్‌గ్రౌండ్ వాయిస్ ఇచ్చారు. ఈరోజే జన్మించిన మా 'ఆస్కారుడు' కీరవాణికి పుట్టినరోజు శుభాకాంక్షలు అని పేర్కొన్నారు. ఈ చిత్రంలో చిరంజీవి హనుమంతుడి భక్తుడిగా కనిపించనున్నాడు. యాక్షన్ సీక్వెన్స్‌లు కూడా అదిరిపోయేలా ఉండబోతున్నాయి. ఈ సినిమాలో ప్రతినాయకుడిగా బాలీవుడ్ నటుడు కునాల్ కపూర్ నటించబోతున్నాడు.

# క్రీడోదయం

# టీమిండియా విక్టరీ పరేడ్‌లో భారీ తొక్కిసలాట..!



హైదరాబాద్, జూలై 04 అక్షరం న్యూస్

టీ20 వరల్డ్ ఛాంపియన్స్ స్వదేశానికి చేరుకున్నారు. బెరిల్ తుఫాను కారణంగా వెస్టిండీస్ లో చిక్కుకుపోయిన భారత జట్టు ప్రత్యేక విమానంలో గురువారం 6 గంటలకు భారత్ గడ్డకు చేరుకుంది. టీ20 ట్రోఫీతో వస్తున్న రోహిత్ సేనకు ఢిల్లీ విమానాశ్రయంలో అభిమానులు ఘనస్వాగతం పలికారు. డప్పు చప్పుళ్లతో తమ భారత క్రికెటర్లకు అభిమానులు గ్రాండ్ వెల్‌కమ్ చెప్పారు. అభిమానులు ఆనందం చూసిన ఆటగాళ్లు సైతం వారితో కలిసి చిందులు వేశారు. కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు, సూర్య కుమార్ యాదవ్, యశస్వీ జైస్వాల్ డప్పు చప్పుళ్లకు డ్యాన్స్ వేశారు. అనంతరం హెూటల్‌లో కాసేపు సేద తీరిన అనంతరం టీమిండియా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిశారు. ఉదయం 11 గంటలకు మోదీని కలుసుకున్నారు. ప్రధానితో కలిసి అల్పాహారం తిన్నారు. విశ్వవేదికపై భారత్‌ను విజేతగా నిలిపిన రోహిత్ సేనను మోదీ అభినందించారు. భారత ఆటగాళ్లతో కలిసి సరదాగా ముచ్చటించారు. ఆ తర్వాత.. ఆటగాళ్లు ఢిల్లీ నుంచి ముంబైకి చేరుకున్నారు.ముంబైలో టీమిండియా ఓపెన్ టాప్ బస్‌లో విక్టరీ పరేడ్‌లో పాల్గొననున్నారు. ఎయిర్ పోర్టు నుంచి వాంఖడే స్టేడియం వరకు విక్టరీ పరేడ్ ఏర్పాట్లు చేసిన సంగతి తెలిసిందే. మరికాసేపట్లో ఓపెన్ బస్సులో టీమిండియా ఆటగాళ్లు రోడ్ షో మొదలు కానుంది. ప్రపంచ కప్ గెలిచిన టీమిండియాకు గౌరవంగా నిర్వహిస్తున్న విక్టరీ పరేడ్‌లో పాల్గొనాలని అభిమానులకు బీసీసీఐ కార్యదర్శి జై షా పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో విక్టరీ పరేడ్‌లో క్రికెట్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ పరేడ్ కోసం ముంబై వాసులు ఇప్పటికే భారీగా రోడ్లపైకి వచ్చేశారు. ఈ ఈవెంట్‌కు ఫ్రీ ఎంట్రీ ఉండటంతో.. భారీగా అభిమానులు తరలివచ్చారు. భారీగా అభిమానులు రావడంతో వారిని కంట్రోల్ చేయడంలో పోలీసులు, సెక్యూరిటీ సిబ్బంది విఫలం కావడంతో ఈ తొక్కిసలాట జరిగింది. ముంబైలో ప్రస్తుతం భారీ వర్షం కురుస్తోంది. అయినా కూడా క్రికెట్ అభిమానులు వర్షాన్ని లెక్క చేయకుండా టీమిండియా క్రికెటర్ల రాక కోసం ఎదురుచూస్తున్నారు. అలాగే ముంబైలోని వాంఖడే స్టేడియంలో టీమిండియా కోసం స్పెషల్ ఈవెంట్‌ను ప్లాన్ చేశారు. ఈ ఈవెంట్‌ను లైవ్‌లో చూసేందుకు వేల సంఖ్యలో క్రికెట్ అభిమానులు వాంఖడే స్టేడియానికి చేరుకున్నారు. వాంఖడేలో సన్మానం అనంతరం బీసీసీఐ ప్రకటించిన రూ.125 కోట్ల నగదు బహుమతిని జట్టు సభ్యులకు అందించనున్నారు. విక్టరీ పరేడ్ తర్వాత బీసీసీఐ కార్యాలయంలో టీ20 వరల్డ్ కప్–2024 ట్రోఫీని ఉంచనున్నారు. ప్రముఖుల అభినందనల తర్వాత రాత్రి వరకు ఈ కార్యక్రమాలు ముగియనున్నాయి.

# చట్టమంటే భయం లేదు..శిక్ష పడుతుందన్న భీతి లేదు

హైదరాబాద్, జూలై 04అక్షరం న్యూస్

మనదేశంలో చట్టాలంటే భయం లేదు. శిక్షలు పడతాయన్న భీతి కూడా లేదు. తప్పులు చేసినా.. తప్పించు కోవచ్చన్న ధీమా ఉండడమే ఇందుకు కారణం. సామాన్యుల నుంచి రాజకీయ నేతల వరకు అందరిదీ ఇదే భావన. కోర్టుల్లో కేసులు వేయడం..ఏళ్లతరబడి వాయిదాలు వేయడం చూస్తున్నారు. ఏ కేసులో కూడా గట్టిగా శిక్షలు పడ్డ దాఖలాలు లేవు. గడ్డి కుంభకోణంలో శిక్షపడ్డ లాలూ ప్రసాద్ యాదవ్ కూడా దర్జాగా ఇప్పుడు ఇంట్లోనే ఉన్నారు. జగన్ అక్రమాస్తుల కేసులో బెయిల్‌పై ఉంటూ ఐదేళ్లు సిఎంగా అధికారం వెలగబెట్టారు. ఎపిని అప్పుల ఊబిలోకి నెట్టి ఆర్థిక విధ్వంసం సృష్టించినా జంకూబొంకు లేకుండా రాజకీయ ఆలోచనల్లో జగన్ ఉన్నారు. తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టిన కెసిఆర్, ఆయన పరివారం కూడా ఎదురుదాడి విమర్శలతో కాలం గడిపేస్తోంది. బ్యాంకులకు అప్పులు ఎగవేసి విదేశాలకు ఉడాయించిన విజయ్ మాల్యా, నీరవ్ మోడీ తదితరులంతా హాయిగా జివించేస్తున్నారు. చిన్నాచితక కేసుల్లో ఉన్నవారు మాత్రమే జైలుకు వెళ్లడం, సచ్చీలతతో బయటకు రావడం జరుగుతోంది. ఇకపోతే ఇటీవల బీహార్‌లో వరుసగా వంతెనలు కూలుతున్నాయి. ఇప్పటి వరకు ఏడు వంతెనలు కూలాయని తెలుస్తోంది. ఈ ఘటనల తరవాత కూడా కాంట్రాక్టర్ల లో ఎక్కడా భయం కానరావడం లేదు. కనీసం వారెవరో గుర్తించి అరెస్ట్ చేసినట్లుగా కూడా తెలియడం లేదు. వంతెనలు కూలిన ఘటనల్లో అదృష్టం కొద్దీ ఎవరు కూడా గాయపడడం లేదా చావడం జరగలేదు. ఇకపోతే ఇటీవల ప్రధాని మోదీ ప్రారంభించిన అటల్ వంతెనకు పగుళ్లు రావడం, ఢిల్లీ ఎయిర్ పోర్ట్‌లో టర్మినల్ 1 విరిగిపడటం, అయోధ్యలో నీరు లీక్ కావడం, బిహార్‌లో నిర్మాణంలో ఉన్న వంతెనలు కుప్పకూలడం.. వంటి పరిణామాలు వరుసగా చోటు చేసుకుంటున్నాయి. వీటికి తోడు తాజాగా మరో ఘటన బయటపడింది. దేశంలో రైళ్ల ప్రయాణ వేగాన్ని పెంచాలనే ఉద్దేశంతో తెచ్చిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లలో నీటి లీకేజీలు అవుతున్నాయి. ఓ రైలు కోచ్‌లోని రూఫ్ నుంచి నీరు కారగా ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొన్నారు. కొందరు వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఢిల్లీ, ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి మధ్య నడిస్తున్న వందే భారత్ రైలు నంబర్ 22416లోని ఒక కోచ్ పైకప్పు నుంచి నీరు కారింది. దీంతో సీట్లు తడిచిపోయి, ఫ్లోర్ అంతా నీరు నిండటంతో ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొన్నారు. వందే భారత్ రైళ్ల తయారీలో నాణ్యత పాటించలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే ఉత్తరప్రదేశ్ హత్రాస్‌లో ఘోర ఘటన జరిగింది. ఓదొంగ బాబా కారణంగా 121 మంది మృత్యువాత పడ్డారు. ఇప్పుడా బాబా ఎక్కడున్నారో కూడా తెలియదు. హత్రాస్ జిల్లాలో నిర్వహించిన ఒక మతపరమైన కార్యక్రమం 121 మందికి పైగా అమాయకుల ప్రాణాలను బలిగొనడం దారుణం. సత్సంగ్ పేరిట జరిగిన ఈ కార్యక్రమం ముగింపు సందర్భంలో 'స్వయం ప్రకటిత దేవుడి'



పాదధూళి సేకరించడానికి భక్తులు పోటీ పడటంతో అనూహ్యంగా తొక్కిసలాట చోటుచేసుకుని ఈ దారుణానికి కారణం అయ్యింది. ఇంతమంది చనిపోయినా బాబాను పట్టుకోలేక పోయారు. ఈ ఘటన జరిగిన 24 గంటల తరువాత కూడా సంఘటన స్థలంలోనూ, ఆసుపత్రుల వద్ద హృదయవిదారక దృశ్యాలు కనపడుతున్నాయి. తొక్కిసలాట తరువాత అనేక మంది కనపడకుండా పోయారన్న ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. మృతదేహాల్లో తమ ఆత్మీయుల కోసం వెతుకుతున్న దృశ్యాలు కంటతడి పెట్టిస్తున్నాయి. గాయ పడిన వారిలోనూ కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మరణాల సంఖ్య మరింత పెరగ వచ్చన్న వార్తలు కలవరాన్ని సృష్టిస్తున్నాయి. మరణించిన వారిలో దాదాపు అందరూ పేద, మధ్య తరగతి ప్రజలే కావడం గమనార్హం. నిత్య జీవితంలో ఎదురయ్యే కష్టాలు, కన్నీళ్ల నుండి విముక్తి లభిస్తుందన్న ఆశతో ఇలాంటి సత్సంగ్

కార్యక్రమానికి హాజరైన వీరు ప్రాణాలను కోల్పోవాల్సిరావడం బాధాకరం. ఇదంతా దొంగబాబాల కారణంగా జరుగుతున్నదే. ఇలాంటి బాబాలు మనదేశం నిండా వున్నారు. అమాయకత్వం పెట్టుబడిగా వీరంతా వ్యాపారాం చేస్తున్నా పసిగట్టడం లేదు. ఇంతటి విషాదానికి కారణమైన స్వయం ప్రకటిత దేవుడు సూరజ్ పాల్ అకా నారాయణ్ సాకర్ హరి అలియాస్ భోలే బాబా పేరును ఎఫ్‌ఐఆర్‌లో నిందితునిగా పేర్కొనలేదు. భోలే బాబాపై కనీస నిఘా పెట్టే ప్రయత్నం కూడా చేయలేదు. దీనిని అవకాశంగా తీసుకున్న ఆ 'స్వయం ప్రకటిత దేవుడు' బుధవారం మధ్యాహ్నం నుండి అదృశ్యమైనట్లు వార్తలు వస్తున్నాయి. కార్యక్రమానికి అనుమతి ఇవ్వడం నుండి, బందోబస్తు ఏర్పాటు వరకు ప్రతిదీ అనుమానాస్పదంగానే కనిపిస్తోంది. గతంలో పోలీస్ శాఖలో కొంతకాలం పనిచేసిన ఈ స్వయం ప్రకటిత దేవునికి లైంగిక వేధింపుల కేసులో జైలుకెళ్లిన చరిత్ర కూడా ఉందని అంటున్నారు. కరోనా సమయంలో 50 మందితో సత్సంగ్ నిర్వహిస్తానని అనుమతి తీసుకుని 50 వేల మందితో ఆ కార్యక్రమాన్ని నిర్వహించి వైరస్ వ్యాప్తికి కారణమైన ఘనత కూడా బాధ్యుడి అంటున్నారు. అయినా, రాష్ట్ర ప్రభుత్వానికి, అధికార యంత్రాంగానికి చీమ కుట్టినట్టు కూడా లేకపోవడం ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం. సామాన్య ప్రజానీకం పట్ల అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ...సత్సంగ్‌ల పేరుతో వంచన చేస్తున్న బాబాలను కట్టడి చేయాలి. గతంలో ఆశారామ్ బాబా, డేరాబాబాల పాపాలను చూశాం. అయినా ఇంకా ఇలాంటి దొంగబాబాలను నమ్మడం సరికాదు. ప్రభుత్వాల తీరు ఇకనైనా మారాలి. దేవుడి పేరుతోనో, దెయ్యం పేరుతోనో సామాన్యులను భయభ్రాంతులకు గురిచేసి వ్యాపార సామ్రాజ్యాలు నిర్మిం చుకునే ఘరానా వ్యక్తులకు అంటకాగడం మానాలి. తక్షణం భోలే బాబాను అరెస్ట్ చేయాలి. బాధిత కుటుంబాల సభ్యులకు ప్రభుత్వం అండగా నిలవాలి. మూఢత్వానికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరచ డానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలి. తనకు తాను భగవంతుడి ప్రతిరూపంగా ప్రచారం చేసుకుంటూ అమాయక జనం ప్రాణాలను పొట్టన పెట్టుకున్న 'భోలే బాబా' బాగోతానికి సంబంధించి అసలు నిజాలు వెలుగులోకి వస్తున్నందున అతడిని వెదికి పట్టుకుని జైల్లోకి తోయాలి. తనను నమ్మే వారిని భోలే బాబా అనేక మూఢ నమ్మకాలతో ముంచేశాడని తెలుస్తున్నది. ముఖ్యంగా తాను నిర్వహించే సత్సంగ్‌లలో ఇచ్చే పవిత్ర జలం తాగితే భక్తుల సమస్యలు తీరిపోతాయనే ప్రచారం చేయించాడు. తన పాదధూళి కూడా పవిత్రమైనదని, బాబా నడిచిన నేలపై మట్టిని తాకినా అదృష్టం వరిస్తుందనే నమ్మకాన్ని సృష్టించాడు. ఇవి నమ్మి ఉత్తరప్రదేశ్‌తో పాటు ఉత్తరాఖండ్, హరియాణా, రాజస్థాన్‌తో పాటు ఢిల్లీ నుంచి పెద్ద ఎత్తున జనం భోలే బాబా దర్శనం కోసం వచ్చే వారు. ఇలా వచ్చిన వారంతా మృత్యువాత పడడం మానవతప్పిదంగానే చూడాలి. ఇలా దేశంలో చట్టాలంటే భయం లేకుండా పోవడానికి శిక్షలు పడకపోవడమే కారణం. తప్పులు చేసిన వారికి కఠిన శిక్షలు వేసేలా మన చట్టాలు ఉండాలి. నిర్ణీత కాలంలో విచారణ సాగాలి. అప్పుడే వంతెనలు కట్టేవారు నాణ్యత పాటిస్తారు. తప్పు చేయాలంటే జంకుతారు.

# కేంద్రం ఉదార సాయంతోనే ఎపికి వెలుగు

- **పొదుపును పాటిస్తూ ఉచిత పథకాలపై కోత**
- **ఆర్థిక క్రమశిక్షణతో సాగితేనే ఎపికి మనుగడ**

అమరావతి,జూలై4(అక్షరం న్యూస్



ఎపిలో ప్రభుత్వం మారినా..ఐదేళ్ల నాటి పాపాలు వెన్నాడుతూనే ఉన్నాయి. ప్రధానంగా అప్పులకుప్పలను తీర్చేదెలా అన్నదే చంద్రబాబు ప్రభుత్వం ముందున్న సవాల్. ఇటీవలి ఎన్నికల ఫలితాలతో ఆంధ్రప్రదేశ్‌లో నవశకం ప్రారంభమైందని మనమంతా సంబరాలు చేసుకుంటున్నా.. కానరని భయం ఒకటి వెన్నాడుతూనే ఉంది. అయితే ఇప్పటికే ప్రభుత్వం సుమారు 12 లక్షల కోట్ల రూపాయల అప్పుల ఊబిలో ఉంది. దీనికితోడు ఎన్నికల ముందు గత ప్రభుత్వం సంక్షేమం పేరిట అమలు చేసిన పథకాలు, వాటికి అదనంగా చంద్రబాబు నాయుడు ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలు చేయాలంటే ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం మరింత భారీ స్థాయిలో అప్పులు చేయాలి. లేదా ఆదాయ మార్గాలను వెతికి పట్టుకోవాలి. ఈ క్రమంలో ఢిల్లీకి వెళ్లిన చంద్రబాబుకు ప్రధాని మోడీ ఏ మేరకు హామీ ఇస్తారన్నది కూడా ముఖ్యమే. అలాగే పోలవరం పూర్తిచేయించడం, అమరావతిని నిర్మించడం అంత సులువైన పనికూడా కాదు. కాకుంటే చంద్రబాబు సమర్థతపైనే ప్రజల్లో నమ్మకం ఉంది. ప్రస్తుత అప్పుల కారణంగా రాబోయే ఐదేళ్లలో ఋణాల భారం తగ్గకపోగా, మరింత పెరిగి 20 లక్షల కోట్లు దాటవచ్చని ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు. ఇంత భారీ ఋణాల భారాన్ని మోసే ప్రభుత్వం ప్రజలు, పరిశ్రమలు, వ్యాపారవేత్తలపై పన్నులు పెంచక తప్పని పరిస్థితి ఏర్పడిందనే చెప్పాలి. లేకపోతే పారిశ్రామికంగా రాష్ట్రం పురోగమించే అవకాశాలు ఉండవు. ప్రస్తుత ఆర్థిక దుస్థితిని అధిగమించాలంటే ఆదాయాలు పెంచే మార్గాలను అన్వేషించ డంతో పాటు నిధుల దుర్వినియోగాన్ని అరికట్టాలి. వీలైన మేరకు వివిధ స్థాయిల్లో పొదుపు పాటించడం అవసరం. ఇది ముఖ్యమంత్రి, మంత్రులు, శాసనసభ్యులు, ఉన్నతాధికారుల నుంచి ప్రారంభం కావాలి. గత ప్రభుత్వ నేతలు, అధికారులు జరిపిన ఘోర అవినీతి, అక్రమాలను తేటతెల్లం చేస్తూ, ఆ పాలన నుంచి తమ కొత్త ప్రభుత్వానికి అందిన కష్టనష్టాలను శాఖల వారీగా వివరిస్తూ శ్వేతప్రతాలను విడుదల చేస్తూనే.. ఎక్కడెక్కడ ఖర్చులు తగగ్గించుకోవచ్చో చెప్పాలి. డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్‌లా జీతభత్యాలు లేకుండ ఆపనిచేయాలి. కేంద్రంలో పలుకుబడి ఉన్నందున పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు రాబట్టాలి. ఆర్థికంగా చేదోడువాదోడుగా ఉండేల ఆచేసుకోవాలి. అధికారులు, మంత్రులు, శాసనసభ్యులు స్వచ్ఛందంగా తమ సౌకర్యాలను తగ్గించుకోవాలి. మంత్రులు కాన్వాయ్‌లోని వాహనాల సంఖ్యను వీలైనంత తగ్గించుకోవాలి. కేంద్రీకృత వాహన వ్యవస్థను జాయింట్ కలెక్టర్ స్థాయి, డివిజన్ స్థాయిలో ఆర్డీవో వంటి అధికారుల నేతృత్వంలోకి తేవాలి. ఉపాధిహామీ కింద పనులు విరివిగా చేపట్టాలి. కిలో రూపాయి బియ్యం వృధాను అరికట్టాలి. బియ్యం ధరలను పెంచాలి. సబ్సిడీ బియ్యం వల్ల స్మగ్లర్లు, అవినీతి అధికారులు మాత్రమే కుబేరులయ్యారు. చాలామంది లబ్దిదారులు ఈ బియ్యాన్ని వినియోగించడంలేదు. అలాగే అన్న క్యాంటీన్లలో పదార్థాలు, భోజనం ధరలను ఖర్చులకు అనుగుణంగా హేతుబద్ధీకరించాలి. వీటితో చాలావరకు ఆర్థిక భారం తగ్గుతుంది.అవినీతి నిరోధక శాఖ, రెవెన్యూ, పోలీసు యంత్రాంగాలను బలోపేతం చేసి, ఇప్పటివరకు అవినీతి నేతలు, అధికారులు, భూకబ్జాదారులు, పన్ను ఎగవేతదారులు దిగమింగిన ప్రజాధనాన్ని, దాచిన ఆస్తులను త్వరగా స్వాధీనం చేసుకునేందుకు పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలి.అద్దె భవనాలకు చెల్లిస్తున్న కోట్లాది రూపాయలు ఆదా చేసుకోవాలి. ప్రస్తుత నిర్మాణాలన్నీ పూర్తయ్యే వరకు కొత్త ప్రాజెక్టులను చేపట్టకూడదు. పోలవరం ప్రాజెక్టును, దాని అనుబంధ కాల్వల వ్యవస్థను వేగంగా పూర్తి చేయగలిగితే, రైతుల ఆదాయాలు, వారి ద్రవ్య వినియోగశక్తి పెరిగి వివిధ పన్నుల ద్వారా ప్రభుత్వ ఆదాయాలు గణనీయంగా పెరుగుతాయి. పోలవరానికి అదనపు నిధులు, ప్రత్యేక హోదా వంటివి పొందడానికి అవకాశం ఉపయోగించుకోవాలి. ఇలా కేంద్రంలో నిధులు పొందుతూ పొదుపు పాటిస్తూ, ఉచిత పథకాలపై ఆంక్షల విధించుకుంటే తప్ప ముందుకు సాగడం కష్టం.

# కౌలు రైతుల్లో చిగురిస్తున్న ఆశలు

**బ్యాంకు రుణాలపై ఆదేశాలు ఇవ్వాలని వినతి**



ఏలూరు,జూలై4 (అక్షరం న్యూస్

కూటమి ప్రభుత్వం రాకతో కౌలురైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. అధికారంలోకి వస్తే కౌలు రైతులకు న్యాయం చేస్తామంటూ టిడిపి కూటమి హామీ ఇచ్చింది. దీంతో కౌలు రైతులంతా కూటమి అభ్యర్థులకు ఓట్లేసి జిల్లాలో అన్ని సీట్లు కట్టబెట్టారు. అంతేకాకుండా డిప్యూటీ సిఎం, జనసేన అధినాయకుడు పవన్‌కల్యాణ్ తన ప్రసంగంలో ఎక్కువగా కౌలురైతుల గురించి మాట్లాడు తున్నారు. గత ప్రభుత్వ హయాంలో పంటలు పండక అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకున్న కౌలు రైతులకు పవన్‌కళ్యాణ్ తన సొంత సొమ్ములు వెచ్చించి ఆర్థిక సాయం అందించడం అందరికీ తెలిసిందే. ఇప్పుడు ఆయనే ప్రభుత్వంలో కీలక స్థానంలో ఉండడంతో కౌలు రైతులు మరిన్ని ఆశలు పెట్టుకున్న పరిస్థితి ఉంది. కౌలు రైతులకు పంట రుణాల మంజూరులో బ్యాంకర్లకు మార్గదర్శకాలు జారీచేయాలని అన్నదాతలు కోరుతున్నారు. గత ప్రభుత్వంలో కౌలు రైతుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం కొనసాగిందని అంటున్నారు. పశ్చిమ, ఏలూరు జిల్లాల వ్యాప్తంగా ఖరీఫ్‌లో 4.30 లక్షల ఎకరాల్లో కౌలు రైతులు వరిసాగు చేస్తున్నారు. రెండు జిల్లాల్లో దాదాపు మూడు లక్షల మంది కౌలు రైతులు ఉండగా, వ్యవసాయ సాగులో 70 శాతానికిపైగా వీరే చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అత్యధికంగా కౌలు రైతులు ఉన్న జిల్లాలు ఇవే. తాము ఏటా బ్యాంకర్ల కమిటీ సమావేశం పెట్టి ఈ ఆర్థిక సంవత్సరంలో పంట రుణాలు ఎంత మేర మంజూరు చేయాలి. కౌలు రైతులకు ఎన్ని రూ. కోట్ల రుణాలు ఇవ్వాలనే దానిపై ప్రభుత్వం టార్గెట్లు పెడుతుండడం జరుగుతోంది. ఇప్పటివరకూ రెండు జిల్లాల్లోనూ కౌలు రైతులకు ఈ ఏడాది ఇచ్చే పంట రుణాలపై టా÷-గ్గ÷ట్లు విధించిన పరిస్థితి లేకుండా పోయింది. గతంలో టిడిపి ప్రభుత్వం కౌలు రైతులకు రుణాల మంజూరులో ప్రత్యేక చర్యలు తీసుకుంది. దీంతో కొంతమేర రైతులకు మేలు జరిగింది. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత కౌలు చట్టంలో భూ యజమాని అంగీకారంతోనే కౌలు కార్డులు జారీ చేయాలని నిబంధనలు విధించింది. దీంతో కౌలు కార్డులు జారీతోపాటు, పంట రుణాల మంజూరు సైతం అంతంతమాత్రం అన్నట్లుగా పరిస్థితి మారిపోయింది. దీంతో కౌలు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కౌలు కార్డులు ఇవ్వకపోవడంతో పంట రుణంగానీ, ప్రభుత్వం అందించిన రైతు భరోసా, దెబ్బతిన్న పంటలకు సాయం, బీమా వంటివి ఏ ఒక్కటీ కౌలు రైతులకు అందలేదు. చివరికి పండించిన పంటను సైతం భూ యజమాని పేరున అమ్మాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో కౌలురైతుల పరిస్థితి అధ్వానంగా మారింది. ఈ దుస్థితి నుంచి గట్టెక్కించాలని వారు కోరుతున్నారు.

# అల్లూరి సీతారామరాజు జయంతి

**ఆయన స్ఫూర్తితో గిరిజనులకు న్యాయం చేయాలి**



ఏలూరు,జూలై4 (అక్షరం న్యూస్)

భారత స్వాతంత్య్ర చరిత్రలోసీతారామరాజు 1897 జూలై 4. అనగా హేవళంబి నామ సంవత్సరం, ఆషాఢ మాసం, శుద్ధ పంచమి మఖా నక్షత్రయుక్త వృశ్చిక లగ్నం. వారి స్వగ్రామం ఇప్పటి పశ్చిమ గోదావరి జిల్లాలోని మోగల్లు,అయినా విజయనగరం దగ్గరి పాండ్రంగిలో తాతగారైన మాతామహుడు మందలపాటి శ్రీరామరాజు ఇంట సీతారామరాజు జన్మించాడు... జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్య్ర ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మిన వ్యక్తి. స్వతంత్రం కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు. కేవలం 27 ఏళ్ళ వయసులోనే నిరుపేదలు, నిరక్షరాస్యులు, అమాయకులు అయిన అనుచరులతో, చాలా తక్కువ యుద్ధ పరికరాలతో బ్రిటీషు సామ్రాజ్యమన్నీ ఢీ కొట్టి ముచ్చెమటలు పట్టించి వీర మరణం పొందిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు..ఏటా, జూలై 4 న, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అతని పుట్టినరోజును రాష్ట్ర పండుగగా జరుపుకుంటుంది.విశాఖపట్నంలో ఉన్న సమయంలో, అల్లూరి సీతారామ రాజు ప్రఖ్యాత భారతీయ స్వాతంత్య్ర సమరయోధుడు, విప్లవకారుడు పృథ్వీ సింగ్‌ను ఆ ప్రాంతంలోని అడవిలో కలిశారు. నివేదిక ప్రకారం, వారు వలస పాలనకు వ్యతిరేకంగా పోరాడారు మరియు వారి మిషన్‌ను కొనసాగించడానికి బంగ్లాదేశ్‌లోని చిట్టగాంగ్‌ను సందర్శించారు. ఆకస్మిక దాడులు మరియు కుట్ర కేసులకు చిట్టగాంగ్ అప్పట్లో బాగా ప్రాచుర్యం పొందింది. స్వాతంత్య్ర సమరయోధుడు అల్లూరి సీతారామ రాజు గౌరవార్థం 1986లో భారత ప్రభుత్వం అల్లూరి చిత్రంతో కూడిన పోస్టల్ స్టాంపును విడుదల చేసింది.ఒకసారి, సుభాష్ చంద్రబోస్ తన రచనలలో అల్లూరి సీతారామ రాజును ఉదహరించారు మరియు భారతీయులందరూ ఆయనను స్ఫూర్తిగా చూడాలని పేర్కొన్నారు. అతను రాశాడు,జాతీయోద్యమానికి అల్లూరి సీతారామరాజు చేసిన సేవలను కొనియాడడం నా అదృష్టంగా భావిస్తున్నాను, భారతదేశ యువత ఆయనను స్ఫూర్తిగా చూడాలి.

## అప్పన్నపేట సింగిల్ విండోకు రాష్ట్ర స్థాయి అవార్డు

**- వ్యవసాయ శాఖ మంత్రి చేతుల మీదుగా అవార్డు**




**పెద్దపల్లి రూరల్ జూలై 4 అక్షరం న్యూస్ :** పెద్దపల్లి మండలంలోని అప్పన్నపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అందించిన సేవలకు రాష్ట్రస్థాయి అవార్డు లభించింది. జాతీయ కోఆపరేటివ్ అభివృద్ధి కార్పొరేషన్ సంస్థ ద్వారా 2023లో రైతులకు ఉత్తమ సేవలు అందించినందుకు బెస్ట్ ప్రైమరీ కోఆపరేటివ్ అవార్డుకు ఎంపిక చేశారు. హైదరాబాద్ లోని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా కోఆపరేటివ్ కార్యాలయంలో చైర్మన్ చింతపండు సంపత్, సి ఓ తిరుపతి డైరెక్టర్లు సోమ చంద్రయ్య, స్వామి శంకర్ అవార్డు అందజేశారు. రాష్ట్రస్థాయి గుర్తింపు రావడంపై సింగిలి వ్ండో చైర్మన్ చింతపండు సంపత్, డైరెక్టర్లు హర్షం వ్యక్తంచేశారు

## దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన యాదవ్ సంఘ కమిటీ



**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/జూలై 4 (అక్షరం న్యూస్) :** తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి వేడుకలను గంభీరావుపేట మండల కేంద్రంలో తెలంగాణ స్తూపం వద్ద గురువారం రోజున మండల యాదవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.నిజాం నిరంకుశ పాలన దొరల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేసి అమరుడయ్యాడని ఆయన స్ఫూర్తితోనే తెలంగాణ సాయుధ పోరాటం రువ్వే ఎత్తిన ఎగిసిందనీ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమ్మిరయ్య అని వరన్నారు.ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు,ప్రజాబంధు పార్టీ జిల్లా అధ్యక్షులు దోసల చంద్ర%శీ%, నాయకులు గోగు లింగం యాదవ్,పెద్దవేని వెంకట్ యాదవ్,దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్, గొడుగు దేవయ్య యాదవ్,అగ్గతి రాజు యాదవ్,బొంగు మల్లేశం యాదవ్,గుడి కాడి శ్రీకాంత్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సంస్థల బంద్ ప్రశాంతం



**హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 04(అక్షరం న్యూస్):** ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన విద్యా సంస్థల బంద్ మండలంలో ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడుగుల చింటూ, యువజన కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను, కళాశాలలను బంద్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ ఆదేశాల మేరకు విద్యాసంస్థల బంద్ ప్రశాంతంగా ముగిసిందని అన్నారు. నీట్ ను తక్షణమే రద్దు చేయాలని, వరుస పరీక్షల అవకతవకలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదరి మహేందర్, అరవింద్, చిట్కూరి నితిన్, రవితేజ, తాళ్ల అక్షయ్, అరుణ్, ఓంకార్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగి మున్సిపాలిటీ ఆరోవ వార్డులో పర్యటించిన మున్సిపల్ చైర్మన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూలై 04/ అక్షరం న్యూస్ :** నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య పనులకు ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్మన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 6 వార్డులో మున్సిపల్ కమిషనర్ టి.ప్రవీణ్ కుమార్ రెడ్డితో కలిసి ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా బీజేఆర్ కమ్యూనిటీ హాల్, స్మశానవాటిక, పారిశుద్ధ్య పనుల తనిఖీ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ స్థానికంగా ఎవరికి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వివరించారు. అందరి సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి వార్డ్ కౌన్సిలర్ పత్తి శ్రీకాంత్ రావు, టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ మణిహారిక డీఈఈ నరసింహ రాజు, మేనేజర్ యోగేష్, ఆర్ఐ అఖిల్ కుమార్, వార్డ్ ఆఫీసర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్యకు నివాళులు




**హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 04(అక్షరం న్యూస్):** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్యకు మండల నాయకులు నివాళులు అర్పించారు. దొడ్డి కొమురయ్య 78 వ వర్ధంతిని పురస్కరించుకొని మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తాలో గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత దొడ్డి కొమురయ్య చైతన్య స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బొజ్జపురి అశోక్ ముఖర్జీ, సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, కాంగ్రెస్ నాయకులు ఆదరి రవి, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారంలో లేకున్నా గ్రామ ప్రజలకు సేవ చేస్తా





**- ఎంపిటిసి పుష్పాల కనకయ్య**

**కరీంనగర్, తిమ్మాపూర్ జూలై 04 (అక్షరం న్యూస్):** తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ ప్రత్యేక అధికారి కే.సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపిటిసి పుష్పాల కనకయ్య కు గ్రామస్తులు ఆధ్వర్యంలో వీడుకోలు సమావేశం నిర్వహించారు. గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, గ్రామపంచాయతీ సిబ్బంది పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి కే.సురేందర్ రెడ్డి మాట్లాడుతూ పదవికే విరమణ అని.. ప్రజల సేవకు కాదని పదవీ కాలం ముగిసినా గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనపై అధికారులకు సూచనలు, సలహాలు ఇవ్వాలని సూచించారు.గ్రామ కార్యదర్శి పద్మ మాట్లాడుతూ పదవికి విరమణ కానీ ప్రజాసేవకు కాదని పదవి ఉన్నా లేకపోయినా సమాన గౌరవం ఉంటుందని అన్నారు.అనంతరం మాజీ సర్పంచ్ మామిడి సతీష్, మాజీ ఉప సర్పంచ్ బుడిగే పర్శరాములు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల కాలంలో ఎంపీటీసీ తో కలిసి చేసిన సేవలను కొనియాడారు.

అనంతరం ఎంపీటీసీ పుష్పాల కనకయ్య మాట్లాడుతూ నాకు 5 సంవత్సరాలు సేవ చేసే అవకాశం ఇచ్చిన నా మల్లాపూర్ గ్రామస్తులకు అధికారులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రజాసేవలో నాకు తోడ్పాటు అందించిన గ్రామ ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమానికి వచ్చేసి ఇంతలా విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు గ్రామపంచాయతీ కార్యదర్శి, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, మహిళ సిఏలు, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు అధికారులు యువత పాల్గొన్నారు.

# "రైతు భరోసా" పై అభిప్రాయాల సేకరణ





**హనుమకొండ/భీమదేవరపల్లి/ జూలై 04(అక్షరం న్యూస్):**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ములుకనూరు సహకార గ్రామీణ పరపతి, మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ సంఘ ప్రధాన కార్యాలయంలో సంఘ అధ్యక్షులు అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి అధ్యక్షతన గురువారం రైతులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రైతు భరోసా పథకంపై రైతుల అభిప్రాయాలను సేకరించారు. పలువురు రైతులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. భూమి కలిగిన రైతులందరికీ ఈ పథకాన్ని వర్తింపజేయాలని, రైతుబంధు పథకం పెట్టుబడి ఆధారితమైనందునా,దీని ద్వారా రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. తెల్ల రేషన్ కార్డు, అసైన్డ్ భూములు కలిగిన సంఘ సభ్యులకు కూడా ఈ పథకం వర్తింపజేయాలని పలువురు రైతులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి జి. నాగేశ్వరరావు, జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకులు కె.దామోదర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి ఎండి.అఫ్జల్ పాషా, నోడల్ ఆఫీసర్ మనోహర్, సంఘ జనరల్ మేనేజర్ రాం రెడ్డి, ఉపాధ్యక్షులు కడారి ఆదాం,సంఘ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి**

**హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 04(అక్షరం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫారసులను వెంటనే అమలు చేసి రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా రైతులు పెట్టుబడులు పెట్టి, అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో, రాష్ట్రంలో విద్య, వైద్యం పెట్టుబడిదారీ వ్యవస్థల చేతుల్లోకి పోయి కోట్లాది రూపాయల వ్యాపారం చేస్తున్న, పాలకుల నిర్లక్ష్యం మూలాన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ఈనెల 7వ తేదీన మండలంలోని ముల్కనూరులో సిపిఐ జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కలపల్లి శ్రీనివాసరావు హాజరవుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో భారత కమ్యూనిస్టు పార్టీని మండలంలోని అన్ని గ్రామాల్లో బలోపేతం చేసి, రానున్న పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే విధంగా ప్రణాళికలు రూపొందించనున్నట్లు తెలిపారు. నిరంతరం ప్రజల మధ్య ప్రజల సమస్యల కోసం వాటి పరిష్కారం దిశగా కృషి చేయనున్నట్లు స్పష్టం చేశారు. నిర్మాణ కౌన్సిల్ సమావేశం అనంతరం



భవిష్యత్ నిర్ణయాలను ప్రకటిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొంగల రామచంద్రారెడ్డి, మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంచాల రమాదేవి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కొట్టేపాక రవి, మంచాల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# అనాదలు కాదు.. అండగా ఉన్నాం...

**- తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు లక్ష రూపాయల సాయం..**

**- మానవత్వం చాటుకున్న "జాంబవవారసులం" గ్రూపు సభ్యులు..**

**- ప్రముఖ వైద్యులు డాక్టర్ ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు ద్వారా చిన్నారులకు అందజేత..**

**ఖమ్మం/ తల్లాడ జూలై 4 (అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లా, బోనకల్ మండలం గోవిందాపురం గ్రామానికి చెందిన నల్లమల కృష్ణంరాజు, స్వర్ణకుమారి దంపతులతో పాటు వారి కుటుంబ సభ్యులు అందరూ ఇటీవల కోదాడలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించటంతో వారి ఇద్దరు కుమారులు కౌశిక్ (7), కార్తీక్ (4)లు అనాథలుగా మిగిలిపోయారు, దీంతో జాంబవవారసులం గ్రూపు సభ్యులు అందరూ సహకరించి సేకరించిన 1,00,000/- లక్ష రూపాయలను గురువారం ప్రముఖ వైద్యులు డాక్టర్ ఇసంపల్లి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా చిన్నారులకు అందజేయడం జరిగింది. కని పెంచిన కన్న తల్లిదండ్రులకే అన్నం పెట్టలేక వదిలేస్తున్న ఈరోజుల్లో రోడ్డు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు మంచి మనసుతో లక్ష రూపాయలు ఆర్థికసాయం చేసి మానవత్వం చాటుకున్న "జాంబవవారసులం" గ్రూపు సభ్యులకు గోవిందాపురం గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల అమ్మమ్మ, తాతయ్యలతో పాటు 'జాంబవవారసులం' గ్రూపు సభ్యులు



పేరెల్లి శ్రీను, మరికంటి కన్నారావు, పెనుగూరి కోటేశ్వరరావు, ఆరెంపుల అంబేద్కర్, సరిగంజి నాగేశ్వరరావు, నారపోగు సుదర్శన్, దేవరకొండ అంబేద్కర్, యడెల్లి వెంకట్, నరేష్, కిషోర్, రాములు, కర్ణాకర్, సైదులు, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శం..

**- సమాజంలో బలహీనవర్గాల కోసం పోరాట చేయడమే ఆయనకి నిజమైన నివాళి..**

**- ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు**

**ఖమ్మం/తల్లాడ జూలై 4 (అక్షరంన్యూస్)** ఖమ్మం : భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నేలకొరిగిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శం కావాలని బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ పేర్కొన్నారు. దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా అమరుల త్యాగాలను మాజీ ఎంపీ నామ స్మరించుకున్నారు. కొమరయ్య పోరాటతత్వం, ఎందరో త్యాగాల స్ఫూర్తితోనే మనమంతా తెలంగాణను సాధించుకున్నామని చెప్పారు. తెలంగాణ అమరుల మహోన్నత త్యాగాలను సమున్నతంగా గౌరవించుకునేందుకు, భవిష్యత్తు తరాలు, అమరుల త్యాగాల చరిత్రను నిత్యం స్మరించుకునేలా హైదరాబాద్ నడి గడ్డపై దశాబ్ది ఉత్సవాల చారిత్రక సందర్భంగా " తెలంగాణ అమర జ్యోతి"ని నాడు కేసీఆర్ ప్రజ్వలనం చేశారని... అందులో తాను పాల్గొని స్ఫూర్తి పొందినట్టు నామ నెమరు వేసుకున్నారు. అంతే కాకుండా ఆ మహనీయుడు జీవిత చరిత్రను విద్యార్థులకు తెలుసుకొని వారి ఆశలు, ఆశయాలకు కృషి చేసేలా నాటి ప్రభుత్వం పాఠ్యాంశం పెట్టిందని ఈ సందర్భంగా నామ పేర్కొన్నారు. సమాజంలో ఉన్న



బలహీనవర్గాల తరపున పోరాడటమే ఆయనకి ఇచ్చే నిజమైన నివాళి అని నామ అభిప్రాయపడ్డారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య

**ఖమ్మం /తల్లాడ జూలై 4 (అక్షరంన్యూస్):** తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట యోధుడు, భూమి కోసం, భుక్తి కోసం, జాతి విముక్తి కోసం ప్రాణాలు ఒడ్డిన తెలంగాణ ముద్దుబిడ్డ దొడ్డి కొమరయ్య అని ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్య అన్నారు. దిడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సందర్భంగా గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో ఖమ్మం ట్యాంకు బండ్ వద్ద గల దొడ్డి కొమరయ్య విగ్రహానికి అధికారులు, బిసి సంఘాల నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భాగంగా కొందరి చేతిలో కేంద్రీకృతమైన వేలాది ఎకరాల భూమిని వారి కబంధ హస్తాల నుంచి విముక్తి చేసి పేదలకు పంచిన తెలంగాణ సాయుధ పోరాట అమరుడిగా దొడ్డి కొమురయ్యను పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిబిసిడిఓ జ్యోతి, ఏబిసిడిఓ మందుల ఈదయ్య, జిల్లాలోని అన్ని బీసీ సంఘాల నాయకులు కురాకుల నాగభూషణం, పి. రామ్మూర్తి, బమ్మిడి శ్రీనివాస్, అమరగాని వెంకన్న, సిహెచ్. మల్లేశం, ఆర్. ఉపేందర్, ఎస్కె. షకీనా, బి. జోత్స్నా నాయక్, పగడాల నాగరాజు, కె. ప్రసన్న కృష్ణ, ఆర్. ఉపేందర్, జె. విజయరామకృష్ణ, ఎం. పాపారావు, పి. రమణ కుమార్, డి. శ్రీరాములు, పి. లక్ష్మణరావు, బి. చింతయ్య, బంధం నాగేశ్వరరావు, పి. మధు, బి. తిరుమల రావు, జి. వెంకట్రామయ్య, బి. పద్మాచారి, పెళ్లూరు విజయ్ కుమార్, వై. ధనలక్ష్మి, ఎన్. స్వరూప రాణి, జి. వెంకట్రాణి, కె. నాగయ్య, డి. జయ, సిహెచ్. నాగేశ్వరరావు, ఎస్కె. అబ్దుల్ రెహమాన్, ఎం. గంగయ్య, వి. నిరోష, బి. శివ సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# లాభాలు గడిస్తున్న సింగరేణిని అధోగతి పాలు చేయవద్దు

**- తెలంగాణ రాష్ట్ర సాధన తరహా.. సింగరేణి కోసం పోరాటాలు చేస్తాం**
**- ఐఎన్టియుసి ఆధ్వర్యంలో సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట**

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జూన్.04 /అక్షరం న్యూస్:** సింగరేణి బొగ్గ బ్లాక్ వేలం వేసే ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, దానిని ఆపాలని ఐఎన్టియుసి కార్మిక సంఘం ఆధ్వర్యంలో కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న ఐఎన్టియూసి నాయకుడు త్యాగరాజన్, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పీతాంబర రావు, ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ మాట్లాడుతూ బొగ్గు బ్లాక్ వేలం ప్రక్రియను ఆపాలని డిమాండ్ చేశారు. అవసరమైతే అన్ని కార్మిక సంఘాలను, రాజకీయ పార్టీలను కలుపుకొని కార్యాచరణ రూపొందిస్తామని, కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. 120 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణిని బొగ్గు తవ్వకాల్లో ప్రావీణ్యత ఉన్నదని, లాభాలు గడిస్తున్న సింగరేణిని అధోగతి పాలు చేయవద్దని కేంద్రాన్ని హెచ్చరిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఏస్థాయిలో అయితే ఉద్యమం చేసామో అంతకంటే ఎక్కువ స్థాయిలో పోరాటం చేసి సింగరేణిని కాపాడుకుంటామని, బొగ్గు బావులను కాపాడుకునేందుకు కార్యచరణ చేపడతామని, తెలంగానలో ఉన్న బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలని, 2015 ఎంఎండీఆర్ యాక్ట్ ను ఉల్లంఘించి కేంద్రం బొగ్గు బ్లాక్ లను ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పటాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. సింగరేణి గనులను ఒకే కుటుంబం ఒకే లక్ష్యంతో కేటాయింపులు చేస్తున్నారని,100 బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించేందుకు కృషి చేస్తామని, సింగరేణి కాపాడుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జలీల్ ఖాన్ ,ఫిట్ కార్యదర్శిలు చిలక రాజయ్య, గోపు కుమార స్వామి, ఎం.డి.సత్తార్ పాష, మోహన్ రెడ్డి, బ్రాంచి కార్యదర్శులు బట్టి విక్రమార్క, క్రాంతి కుమార్, నాగిరెడ్డి మధుసూదన్ రావు, అశోక్, విప్లవ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఐమాన్, జల్లికిరణ్, వివిధ డిపార్ట్మెంట్ల ఐఎన్టీయూసీ బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.




# అమరవీరుల త్యాగాలు వృధా కావు

**- సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు**

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జులై 4 :** :భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో తొలి అమరుడైన కామ్రేడ్ దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను ఉధృతం చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు పిలుపునిచ్చారు తెలంగాణ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతిని పురస్కరించుకొని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన వర్ధంతి సభకు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పొదల నాగరాజు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు పాల్గొని మాట్లాడుతూ దొరలు భూస్వాముల అణచివేత ఆగడాలకు వ్యతిరేకంగా వెట్టిచాకిరి రద్దు చేయాలని కౌలు లేవి రద్దు చేయాలని కూలిరేట్లు పెంచాలని పేదలకు భూములు పంచాలని దోపిడీ ని నిర్మూలించాలని నాడు సాగిన విరోచిత వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో విశ్నూర్ దేశముక్ రాపాక రామచంద్రారెడ్డి ఆగడాలను ఎదిరిస్తూ సాగిన పోరాటంలో విశ్నూర్ దేశముక్ గుండాలు జరిపిన కాల్పులలో ముందు వరుసలో ఉన్న దొడ్డి కొమరయ్య తుపాకీ గుళ్ళకు బలయ్యాడు అన్నారు. కొమరయ్య మరణం తెలంగాణ వ్యాప్తంగా కొలిమేలే మండి ఊరూరా ప్రతిఘటన పోరాటాలు ఉవ్వెత్తున లేచేయన్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట రూపం తీసుకుందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4000 మంది రక్త తర్పణం గావించి పది లక్షల ఎకరాల భూములు పంచి పెట్టిన చరిత్ర ఎర్రజెండాది అన్నారు. కానీ నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ అప్పనంగా ప్రజల ఆస్తులను దోచిపెడుతుందన్నారు. భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి దాని స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని పెద్ద కుట్ర జరుగుతుందన్నారు. దేశంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరుగుతుందని ఆకలి దారిద్రం మహిళలపై అత్యాచారాలు కార్మికుల శ్రమ దోపిడీ రోజురోజుకు తీవ్రతరం అవుతున్నాయి అన్నారు. ఈ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండబెట్టడం కోసం ప్రజలకు రక్షణ నిలవడం కోసం ప్రజలు మేధావులు ప్రజాసంఘాలవాదులు దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు భీమగొని చంద్రయ్య పార్టీ మండల కమిటీ సభ్యులు కడారి ఐలయ్య, కాసాని పుల్లయ్య, శాగ సాంబరాజు, కడారి యాదగిరి, రాజు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# సీతారామప్రాజెక్ట్ లింక్ కెనాల్ కాలవను సందర్శించిన నాయకులు, రైతులు

**ఖమ్మం/తల్లాడ జూలై 4 (అక్షరంన్యూస్):** ఉమ్మడి ఖమ్మంజిల్లాకు ప్రాణవాయువైన సీతారామ ప్రాజెక్ట్ లింక్ కెనాల్ కాలవను తల్లాడ మండల నాయకులు, రైతులు గురువారం సందర్శించారు. ఏన్కూర్ తో పాటు రేపల్లెవాడ, హిమాంనగర్ గ్రామంలో సీతారాం ప్రాజెక్ట్ లింకు కాలువ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు తల్లాడ మండల నాయకులు, రైతులతో కలిసి కాలవను పరిశీలించారు. ఈ కాలువ పూర్తయితే సీతారామ ప్రాజెక్టు పరిధిలోని 1,20లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. ఆగస్టు లోపు పూర్తి అవుతుందని నమ్మకం ఉండటంతో రైతులందరూ ఈ కాలవపై పంటలను సాగు చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా కాలవను పరిశీలించిన నాయకులు, రైతులు సీతారామ ప్రాజెక్టు నీరు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారెళ్ళ లక్ష్మణరావు, దుండేటి వీరారెడ్డి, అనుమోలు బుద్ధిసాగర్, వేమీ రెడ్డి కృష్ణారెడ్డి, కొమ్మినేని ప్రభాకర్, రాయల రాము, తుమ్మలపల్లి రమేష్, గోపాలపేట మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు, మారెళ్ళ మల్లికార్జునరావు, తాళ్ల జోసెఫ్, వేమి శెట్టి నాగన్న, రామ అప్పారావు, పగడాల లచ్చిరెడ్డి, మూకర ప్రసాదు, రావుల గోపి గౌడ్, బిరెడ్డి ముత్తారెడ్డి, గొడ్ల ప్రసాద్, బొంతు వేణు, తదితరులు ఉన్నారు.







## ది సిటిజన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో డ్రైనేజీ పనుల సమస్యపై అధికారులకు వినతి



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 04/ అక్షరం న్యూస్ :** మణికొండ హుడా కాలనీ లోనీ అంబియన్సు కోర్టు అపార్ట్మెంట్ వారు కొనసాగిస్తున్న డ్రైనేజ్ పనుల విషయాన్ని మున్సిపల్ ఉన్నతాధికారుల దృష్టికి ది సిటిజన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో తీసుకెళ్లామని, త్వరలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ముఖ్య కార్యదర్శి షేక్ ఆరీఫ్ మహ్మద్ తెలిపారు. గురువారం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో ది సిటిజన్స్ కౌన్సిల్ ముఖ్య కార్యదర్శి షేక్ ఆరీఫ్ మహ్మద్ ఆధ్వర్యంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ దాసరి జాన్ సాంసన్ ను కలిసినట్లు తెలిపారు. ఈ మేరకు సమస్యను ఆయనకు వివరించినట్లు ఆరీఫ్ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యను పూర్తిగా అధికారులకు వివరించామన్నారు. ఈ మేరకు ఆయన సానుకూలంగా స్పందించారని, విషయాన్ని రీజనల్ డైరెక్టర్, మున్సిపల్ కమిషనర్లతో మాట్లాడి పరిష్కరించడం జరుగుతుందని హామీ ఇచ్చినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు, కార్యదర్శి ఉపేంద్రాణాధ్ రెడ్డి, ఏడవ వార్డ్ కౌన్సిలర్ పద్మారావు తదితరులు పాల్గొన్నారు.?

## బీజేఎంసీలో ఆహార పదార్థాల్లో నాణ్యత పాటించాలి

**- కమిషనర్ శరత్ చంద్ర**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 04/ అక్షరం న్యూస్ :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో నిర్వహించే హెూటళ్లు, బేకరిలు వినియోగదారులకు అందించేఆహార పదార్థాల్లో నాణ్యతను పాటించాలని మున్సిపల్ కమిషనర్ శరత్‌చంద్ర తెలిపారు. కమీషనర్ ఆదేశాల మేరకు గురువారం కార్పోరేషన్ పరిధిలోని బేకరీలను శానిటేషన్ అధికారులు తనిఖీ నిర్వహించారు. కాళికా నగర్ బెంగళూరు అయ్యాంగార్ బేకరీను పరిశీలించగా, వారు ఎలాంటి నాణ్యతా ప్రమాణలు పాటించకుండా, పరిశుభ్రత లేకుండా తయారు చేస్తున్న బేకరీ పదార్థాలను గుర్తించారు. ఈ మేరకు నిర్వాహాకులకు రూ.9 వేల జరిమానా విధించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని తనిఖీలు నిర్వహించామన్నారు. కార్పోరేషన్‌లో నాణ్యత ప్రమాణాలను గాలికి వదిలేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నరేష్, జూనియర్ అసిస్టెంట్ శ్రీశైలం, పెనాల్టీ టీం శ్రీనివాస్, ముదాస్సిర్ పాల్గొన్నారు.

## మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయాలి

**- గత ప్రభుత్వం లోనే మైనార్టీ మహిళలకు కుట్టుమిషన్లు మంజూరు మైనారిటీ జిల్లా అధ్యక్షులు: ఎండీ.యాకూబ్ పాషా**



**భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ జులై.04/ అక్షరం న్యూస్:** గత ప్రభుత్వ హయాంలో పేద మైనార్టీ వర్గాలకు చెందిన మహిళలకు మంజూరు చేయబడిన కుట్టు మిషన్లను వెంటనే పంపిణీ చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా గురువారం నాడు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. జిల్లాలో గల 5 నియోజక వర్గాల్లో ప్రతీ నియోజకవర్గానికి 100 మందికి చొప్పున 500 మంది మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు కేటాయించి అర్హులైన వారి జాబితాను కూడా రూపొందించడం జరిగిందని, అందులో భాగంగా పినపాక నియోజకవర్గంలో మాత్రమే కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరిగిందని, మిగిలిన కొత్తగూడెం, ఇల్లందు, భద్రాచలం, అశ్వరావుపేట, నియోజక వర్గాల్లో ఎన్నికల కోడ్ రావడంతో మిషన్లను పంపిణీ చేయలేదని అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ముగిసి, ఫలితాలు కూడా వెలువడి కోడ్ ముగిసిన నేపధ్యంలో ఉచిత కుట్టు మిషన్లను వెంటనే విడుదలయ్యే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తగు చొరవ చూపాలని కోరారు.

## ఉపాధ్యాయ పక్షపాతి రేవంత్ రెడ్డి

**- పిఆర్టియు తెలంగాణ జిల్లా శాఖ అధ్యక్షుడు మట్టా శ్రీనివాసరావు..**
**- సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి పుష్పాభిషేకం..**



**ఖమ్మం/ తల్లాడ జూలై 4 (అక్షరంన్యూస్) ఖమ్మం :** నగరంలో ఇల్లందు క్రాస్ రోడ్ ఎన్టీఆర్ కూడలి ప్రాంతంలో పిఆర్టియు తెలంగాణ ఖమ్మం జిల్లా శాఖ నుంచి సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి పుష్పాభిషేకం చేశారు . గత దశబ్ద కాలంగా చకోర పక్షుల్లా ఎదురు చూస్తున్న భాష పండితుల , పి ఈ టి ల , ఉపాధ్యాయుల అప్ గ్రేడిషన్ చేసి రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 15000 వేల పై చిలుకు పదోన్నతులు , వేలమంది ఎస్ జిటి లకు బదిలీలు జరిపిన ఉపాధ్యాయ పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి అని కొనియాడారు . ఈ సంధర్భంగా పలువురు పండితులు , పి ఈ టి లు హర్ష వర్ధన్ రెడ్డి కృషి మరువలేనిది అని పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమము లో జిల్లా అద్యక్ష , ప్రధాన కార్యదర్శులు మట్టా శ్రీనివాసరావు , కొమ్మినేని అనిల్ కుమార్ , భద్రాద్రి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుధాకర్ రెడ్డి , జావేద్ , రాష్ట్ర బాధ్యులు చావా శ్రీదేవి , మూత్తినేని సురేష్ , ఉపాధ్యాయులు సామినేని వెంకట రావు , తురిగంటి దశరథ , జైపాల్ , శ్రీదర్ , రామగిరి రవి , శ్రీనివాసా చారి , కుద్ధస్ తదితరులు పాల్గొన్నారు .

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609